ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, సెప్టెంబర్ 27, 2025 | సంపుటి - 22 | సంచిక 8 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## వర్షాల పట్ల అప్రమత్తం

- మూసీ పరివాహక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- దసరా పండుగ దృష్ట్యా ప్రజల రవాణాకు ఆటంకం కలగకుండా చర్యలు
- భారీ వర్షాలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి టెలీ కాన్ఫరెన్స్

2

# ఆహ్లాదం.. ఆరోగ్యం.. పెట్టుబడులు ఉద్యోగాలు..





## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో హోటళ్లు

- సంప్రదాయ వంటకాలకు ప్రపంచవ్యాప్త ప్రచారం
- హెలీ టూరిజం.. టూరిజం పోలీస్ వ్యవస్థ ప్రారంభం
- ఫిల్మ్, మెడికల్ టూరిజం పోర్టళ్ల ప్రారంభం
- బహుముఖ అవకాశాలకు మార్గంగా పర్యాటక రంగం
- రేపు శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్..
- హాజరుకానున్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

2

**హైదరాబాద్, సెప్టెంబర్26(నినాదం):** నచ్చిన అడవి... మెచ్చిన వంట... దుమికే జలపాతం.. హెలీకాప్టర్ విహారం... డబుల్ డెక్కర్ పడవ ప్రయాణం... అడవి జంతువుల సందర్శన... పర్యాటకం అంటే అంతేనా అంటే ఇప్పటి వరకు దాదాపు అంతే... కానీ ఇప్పుడు ఆ అర్థం మరింత విస్తృతమవుతోంది. నచ్చిన అడవి దగ్గరే రాత్రి వేళ బస చేసే అవకాశం.. నిశి రాత్రి వేళ అడవి జంతువులను చూడడం... మన సంప్రదాయ వంటలను ప్రతి ఒక్కరికి పరిచయం చేయడం.. మనం అందించే వైద్య సేవలను ప్రపంచానికి తెలియజేయడం.. వాటి కోసం వచ్చే వారికి అన్ని వసతులు కల్పించడం.. వారి సందేహాలు నివృత్తి చేయడం.. సందర్శన కోసం మన దగ్గరకు వచ్చే పర్యాటకులకు సకల వసతులు కల్పించి వారికి మరిచిపోలేని మధురానుభూతి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక శాఖ వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అనేక నూతన ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతోంది...ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ శిల్పారామం వేదికగా శనివారం నిర్వహించే తెలంగాణ టూరిజం కాంక్లేవ్–2025లో వాటిని రాష్ట్ర ప్రజలకు ఆవిష్కరించనుంది.



## తెలంగాణ డిజిపిగా శివధర్ రెడ్డి
### ప్రతిభకు పట్టం

2

**హైదరాబాద్, సెప్టెంబర్26(నినాదం):** 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి, ప్రస్తుత స్టేట్ ఇంటెలిజెన్స్ చీఫ్ గా కొనసాగుతున్న శివధర్ రెడ్డిని రాష్ట్ర డిజిపిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది . హైదరాబాద్ లో జన్మించిన శివధర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామానికి చెందినవాడు. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్ లో చదువుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్బీ పూర్తి చేసి కొంతకాలం అడ్వకేట్ గా ప్రాక్టీస్ చేసి తర్వాత సివిల్ సర్వీసెస్ క్లియర్ చేసి 1994 లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశించారు. ఏ ఎస్ పి గా విశాఖపట్నంలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో శివధర్ రెడ్డి పనిచేశారు. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్ గా, బెల్లంపల్లి,

## దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తెలంగాణ



- రాష్ట్రంలో ఏరోస్పేస్ ఎకోసిస్టమ్ బలోపేతంపై మేధోమథనం
- పారిశ్రామికవేత్తలు, నిపుణుల సలహాలు, సూచనల స్వీకరణ
- ఏరోస్పేస్ ఎంఎస్ఎంఈ పార్క్, పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2

## బీహార్‌లో ఎన్నికల తాయిలం
### ఒక్కో మహిళ ఖాతాలో పదవేలు
### మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం



2

**న్యూఢిల్లీ/పాట్నా, నినాదం:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

- తడిసి ముద్దయిన నగరం
- ఇబ్బందులు పడ్డ నగర వాసులు
- పటాన్‌చెరు వద్ద హైవేపై నిలిచిన ట్రాఫిక్
- కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్
- హైదరాబాద్ వర్షానికి మూసీకి వరద
- మూసారాంబాగ్ వద్ద రాకపోకలు నిషేధం
- మంచిరేవుల వద్ద నిలిచిపోయిన రాకపోకలు
- భారీ వర్షాలపై సిఎం రేవంత్ సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం

2



**హైదరాబాద్, నినాదం:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. శుక్రవారం కూడా భారీ వర్షం కురుస్తుండటంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం అప్రమత్తమైంది. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రతా దృష్ట్యా వివిధ కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని సూచించింది. పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరింది. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. మరోవైపు హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. ఛత్రినాక, తార్నాక, హబ్సిగూడ, నాచారం, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్, ప్రగతినగర్, ఆల్విన్ కాలనీ, చార్మినార్, యూకత్‌పురా, ఓయూ క్యాంపస్, హైదర్‌నగర్, బాచుపల్లి, వివేకానంద నగర్, చార్మినార్, చాంద్రయణగుట్ట, బహదూర్‌పురా, లాలాపేట్, మల్లాపూర్, ఉప్పుగూడ, బార్కస్, బషీర్‌బాగ్, అబిడ్స్, కోఠి సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది.

## ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ

- ఎగవేత దారుల్లో కనిపించని భయం
- సామాన్య ఖాతాదారులే బలిపశువులు

6 విహారాలు

**ముంబయి, నినాదం:** పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యాంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు.

## విమర్శలతో పాపాలను కడుక్కోలేరు
### ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్

**హైదరాబాద్, నినాదం:** బిఆర్‌ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు.

### కార్గో రవాణాలో
## గుజరాత్ తర్వాత మనమే

- నాలుగు కొత్త పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుంది
- నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు
- లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పని
- వైకాపా హయాంలో దెబ్బతిన్న రాష్ట్రం ఇమేజ్
- త్వరలోనే ఐటీ హబ్‌గా విశాఖపట్టణం
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు

5



## వర్షాల పట్ల అప్రమత్తం

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నినాదం):**
రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలపై రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయం సమీపంలోని లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి గారు సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జలవనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీమ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

## బీహార్‌లో ఎన్నికల తాయిలం

దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడిరచింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం

మియాపూర్ మంజీరా పైపులైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మైహోం మంగళ మార్గంలో రైల్వే అండర్ పాస్‌లోకి వరదనీరు చేరింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హోం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వరద నీటిలో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. దీంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

**ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్**

**భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు**

**వాషింగ్టన్, నినాదం:**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు వర్తించవని పేర్కొన్నారు. అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడిరచారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

# ఆహ్లాదం.. ఆరోగ్యం.. పెట్టుబడులు.. ఉద్యోగాలు..

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి ఇందులో పాల్గొననున్నారు... కాంక్లేవ్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు...



**15 వేల కోట్ల పెట్టుబడులు..**
**50 వేల ఉద్యోగాలు....**

పర్యాటక రంగాన్ని కేవలం ఆహ్లాదానికే పరిమితం చేయకుండా దాని నుంచి పెట్టుబడులు ఆకర్షించడం... పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టకుంది. అందులో భాగంగా ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ), పూర్తిగా ప్రైవేటు పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం టూరిజం పాలసీని అధ్యయనం చేసిన పలువురు పెట్టుబడిదారులు రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, హాస్పిటాలిటీ ప్రాజెక్టుల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. ఇందులో అనంతగిరి కొండల్లో జెసోమ్ అండ్ జెన్ మేఘా సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అత్యాధునిక వెల్‌నెస్ సెంటర్, ద్రాక్ష పంట నుంచి వైన్ తయారీ యూనిట్, అటవీ ప్రాంతంలో తాజ్ సఫారీ, మహేంద్ర కంపెనీ ఆధ్వర్యంలో వాటర్‌ఫ్రంట్ రిసార్ట్స్, ఫైవ్ స్టార్ హోటల్స్, తెలంగాణలో టైర్ 2 నగరాల్లో జింజర్ హోటళ్లు, నాగార్జున సాగర్‌లో వెల్‌నెస్ రిట్రీట్.. వెడ్డింగ్ డెస్టినేషన్ సెంట బుద్ధవనాన్ని మరింత ఆకర్షనీయంగా తీర్చిదిద్దేందుకు తైవాన్‌కు చెందిన Fo guang shan సిద్ధంగా ఉంది. ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో నేడు ఈ సంస్థలు ఆయా పనులకు సంబంధించి ఒప్పందాలు చేసుకోనున్నాయి. ఫలితంగా రూ.15 వేల కోట్లు పెట్టుబడులు తెలంగాణకు రావడంతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 50 వేల మందికి ఉపాధి లభించనుంది...

**అంతర్జాతీయ చిత్ర నగరిగా....**
ప్రపంచ స్థాయి చిత్రాల నిర్మాణ కేంద్రంగా ఇప్పటికే హైదరాబాద్‌కు మంచి పేరు ఉంది.. దానిని మరింగా అభివృద్ధి ప్రపంచ చిత్ర పరిశ్రమకు మరింత స్నేహపూరిత వాతావరణం కల్పించి అత్యధిక చిత్రాలు హైదరాబాద్‌లోనే నిర్మించేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా శనివారం రోజు ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను ప్రారంభించనుంది. ఈ పోర్టల్ ద్వారా సినిమా నిర్మాణాలకు సంబంధించి సింగిల్ విండో అనుమతులు ఇవ్వడంతో పాటు ఏఐ ద్వారా వివిధ లోకేషన్లలో షూటింగ్‌లకు తక్షణ అనుమతి లభించనుంది. ఈ సులువైన విధానాలతో జాతీయ, అంతర్జాతీయ చిత్ర నిర్మాణాలకు హైదరాబాద్ నిలయంగా మారనుంది..

**ఆరోగ్య నగరం....**

చౌక ధరల్లోనే మెరుగైన వైద్య సదుపాయం అందుబాటులో ఉండడంతో ప్రపంచం నలుమూలల నుంచి ఇప్పటికే పెద్ద సంఖ్యలో హైదరాబాద్ ఆసుపత్రులకు వస్తున్నారు.. వారిని మరింత పెద్ద సంఖ్యలో ఆకర్షించేందుకు తెలంగాణ మెడికల్ వాల్యూ టూరిజం (ఎంవీటీ) పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రారంభించనుంది. ఈ పోర్టల్‌లో హైదరాబాద్‌లో ఏ ఏ ఆసుపత్రులు ఉన్నాయి... ప్రముఖ వైద్యులెవరు.. వారు ఏరకమైన సేవలు అందిస్తారు... ఏ బీమా సౌకర్యం అందుబాటులో ఉంది.. వీసాల జారీ.. పొడిగింపు తదితర వివరాలుంటాయి. విమానాశ్రయం నుంచి ఆ ఆసుపత్రికి ఎలా చేరుకోవాలనే వివరాలుంటాయి. అలాగే ఆయా దేశాల నుంచి వచ్చే వారి సౌలభ్యం కోసం వారి భాషను అనువదించే ట్రాన్స్‌లేటర్ల వివరాలు ఉంటాయి. ఫలితంగా పెద్ద సంఖ్యలో హెల్త్ టూరిజం అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి....

**హెలీకాప్టర్ విహారం..**
రాష్ట్రంలో ఇప్పటి వరకు హెలీకాప్టర్ టూరిజం లేదు... పెరిగిన జీవన ప్రమాణాలు... సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు పర్యాటకులు సరికొత్త అనుభూతి చెందేందుకు హెలీకాప్టర్ టూరిజాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతోంది.. తొలుత హైదరాబాద్ నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం వరకు హెలీకాప్టర్ సేవలు ప్రారంభిస్తారు.. పర్యాటకుల ఆదరణ ఆధారంగా దానిని మరింతగా విస్తరిస్తారు... సీ ప్లేన్ అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం, శ్రీశైలం నుంచి భద్రాచలం వరకు సీప్లేన్ విహారం ఉండనుంది. నీటి మీద మాత్రమే లాంఛయ్యే సీ ప్లేన్‌లను రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలపై (ఫీజుబిలిటీ) అధ్యయనం సాగుతోంది..

**మన వంట రుచులు..**
తెలంగాణలో వంటల వైవిధ్యం ఎంతగానో ఉంది.. హైదరాబాద్ బిర్యాని ప్రపంచ ప్రసిద్ధం.. అలాగే మన సర్వపిండి.. సకినాలు... బోటి కూర... ప్రతి జిల్లాల్లో ప్రత్యేకమైన వంటకాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఏ ప్రాంతంలో ఏ వంట.. ఆ వంట ప్రత్యేకతలతో కూడిన మ్యాప్ తయారు చేసింది. ఈ వంటకాలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు నెదర్లాండ్స్ ప్రభుత్వంతో మన ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. ఈ ఒప్పందాలతో మనం వంటలకు అంతర్జాతీయంగా గిరాకీ పెరగడంతో పాటు స్థానిక ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి...

**పర్యాటకులకు భద్రత..**
తెలంగాణను సందర్శించే ప్రతి పర్యాటకునికి సరైన భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఇప్పటి వరకు తెలంగాణలో కేవలం 15 మంది టూరిస్ట్ పోలీసులే ఉండగా ఆ సంఖ్యను 90కు పెంచాలని నిర్ణయించింది. ఇటీవల కాలంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి మహిళలు ఒంటరిగానే పర్యాటక ప్రదేశాలకు వస్తున్నారు.. వారికి భద్రత, భరోసా కల్పించేలా ఈ టూరిస్ట్ పోలీసులు సేవలు అందించనున్నారు...

**ప్రయాణం... వసతి..**
తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలకు వెళ్లేవారు రైళ్లు,



బస్సులు, అవసరమైన వాహనాల్లో సాఫీగా ప్రయాణం చేసేందుకు వీలుగా ఐఆర్‌సీటీసీ, ఇతర ట్రావెలింగ్ సంస్థలతో టూరిజం శాఖ ఒప్పందం చేసుకుంటోంది. వీటితో పర్యాటకులు కోరుకునే వాహనాలను అందుబాటులో ఉంటాయి..పర్యాటకుల సంఖ్య ఆధారంగా భారీ వాహనాలు క్యారవాన్‌లు అందుబాటులో ఉంచుతారు...అలాగే డిజిటల్ టూరిజం కార్డ్‌ను అందుబాటులో ఉంచనున్నారు. ఈ కార్డును రీఛార్జ్ చేసుకుంటే వివిధ ఆలయాలు, రవాణా వాహనాలు, హోటళ్లలో రాయితీలు లభిస్తాయి. ఒకే కార్డు పలు చోట్లు ఉపయోగపడడంతో పర్యాటకులకు ఎంతో ఉపశమనంగా ఉంటుంది.

**భారీ కార్యక్రమాలు... అవార్డులు...**
తెలంగాణలో భారీ కార్యక్రమాల నిర్వహణకు వీలుగా బుక్ మై షోతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంటుంది.. ఈ ఒప్పందంతో భారీ సినిమా ఈవెంట్లు, ఎగ్జిబిషన్లు, ఇతర కార్యక్రమాలు నిర్వహించే వీలుంటుంది. పర్యాటక రంగంలోని హోటళ్లు, ఇతర సంస్థలు అందించే సేవల ఆధారంగా వాటికి రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రదానం చేయనుంది...

**ముచుకుందా ప్రారంభం...**
జల విహారాల ప్రోత్సాహంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం హుస్సేన్ సాగర్‌లో 120 సీట్ల సామర్థ్యమున్న డబుల్ డెక్కర్ బోట్‌ను శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనుంది. హైదరాబాద్‌కు ఒక నాడు జీవనాడిగా ఉన్న మూసీ అసలు పేరైన ముచుకుందా పేరును ఈ బోట్‌కు పెట్టారు.

# దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తెలంగాణ

**హైదరాబాద్, సెప్టెంబర్26(నినాదం):**

తెలంగాణను దేశ 'ఏరోస్పేస్ రాజధాని'గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఫిక్కీ తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ కమిటీ సహకారంతో శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్రంలోని ప్రముఖ ఏరోస్పేస్ పారిశ్రామికవేత్తలు, నిపుణులతో ఆయన మేధోమథనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏరోస్పేస్ ఎకో సిస్టమ్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై సలహాలు, సూచనలు స్వీకరించారు. 'రాష్ట్రంలో ఏరోస్పేస్ ఎకోసిస్టం బలోపేతానికి 60 ఏళ్ల కిందటే బలమైన అడుగులు పడ్డాయి. ఇప్పుడా ఫలితాలు మన కళ్ల ముందు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే 30కి పైగా ఏరోస్పేస్ & డిఫెన్స్ ఓఈఎంఎస్ లు, వేయికి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. డీఆర్డీవో, హాల్, జీఎంఆర్, టాటా, అదానీ ఎల్బిట్, సాఫ్రాన్, బోయింగ్- టీఏఎస్ఎల్ జేవీ వంటి దిగ్గజ సంస్థల కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ రూ. 28,000 కోట్లకు పైగా ఉంది. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుంటూనే దేశ ఏరోస్పేస్ రాజధానిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఈ ప్రక్రియలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నాం' అని వివరించారు. 'ఆదిభట్ల ఏరోస్పేస్ సెజ్ తరహాలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్రంలో ఫేజ్-2 ఏరోస్పేస్, డిఫెన్స్ క్లస్టర్ విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం ప్రత్యేక ఏరోస్పేస్ ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయబోతున్నాం. హైదరాబాద్ ను గ్రీన్ ఏవియేషన్ హబ్ గా తీర్చి దిద్దేలా డ్రోన్ టెక్నాలజీ, గ్రీన్ ఏవియేషన్ ఫ్యూయల్స్ రంగాలక ప్రభుత్వం తరపున అండగా ఉంటాం' అని చెప్పారు. 'పారిశ్రామికాభివృద్ధి, అనుమతుల్లో జాప్యం తలెత్తకుండా అధికారులు, పారిశ్రామికవేత్తలు, నిపుణులతో కూడిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను త్వరలో ఏర్పాటు చేస్తాం. ఏరోస్పేస్ రంగంలో స్కిల్డ్ వర్కర్స్ కొరత తీవ్రంగా ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు రాష్ట్రంలోని ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను దత్తత తీసుకోవాలని ఇక్కడికొచ్చిన పారిశ్రామికవేత్తలను కోరుతున్నా. మీ సహకారంతో తెలంగాణ యువతను డిజైన్, ఏవియానిక్స్, కాంపోజిట్స్, డిజిటల్ ట్విన్ టెక్నాలజీ తదితర అధునాతన రంగాల్లో అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, హెచ్ సీ రోబోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డా.రాధాకృష్ణ, ఫిక్కీ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ హెడ్ రాజీవ్ జూలకంటి, కో-ఛైర్మన్ జయదేవ్ మీలా, దిగ్గజ ఏరోస్పేస్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డిజిపి గా శివధర్ రెడ్డి

ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలందించారు.
జిల్లాల ఎస్పీగా , డిఐజి, ఎస్ ఐ బి గా మావోయిస్టుల అణిచివేతలో కీ శివధర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. 2014-2016 మధ్యన తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటలిజెన్స్ చీఫ్ గా ఆయన పని చేశారు. 2016 నయీం ఎన్కౌంటర్ ఆపరేషన్ ను విజయవంతం చేశారు. ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావో లో కూడ శివధర్ రెడ్డి పనిచేశారు. నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు ఎస్పీగా పని చేస్తున్న సమయంలో అనేక సెన్సేషనల్ కేసులను ఆయన పర్యవేక్షించారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్లు, పోలీసు కాల్పుల లో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత ఏర్పడిన క్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి గా శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది.అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో రాత్రి పగలు శ్రమించి, అన్ని వర్గాల ప్రజలలో ధైర్యం నింపి శాంతి భద్రతలను నెలకొల్పారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ గా పనిచేసిన సమయంలో రోడ్ భద్రత కోసం ఆరివ్ ఎలైవ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్ గా, సైతం శివధర్ రెడ్డి పనిచేశారు. పర్సనల్ వింగ్ లో ఐజి, అడిషనల్ డీజీ గా పని చేసిన అనుభవం కూడా ఆయనకు ఉంది. అడిషనల్ డీజీపీ రోడ్ సేఫ్టీ గాను పనిచేశారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్ గా మళ్ళీ శివధర్ రెడ్డి నియామకం. ఆగస్టు 2024 లో డీజీపీగా ప్రమోషన్ లు జరిగాయి. గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులు అందుకున్న శివధర్ రెడ్డి ని ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పోలీస్ బాస్ గా నియమించడం ప్రతిభకు పట్టం కట్టినట్లు అయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# భారత్, అమెరికా వాణిజ్య చర్చలు

**పరస్పర విశ్వాసంతో అడుగులు**
**పీయూష్ గోయల్ నేతృత్వంలో బృందం వెల్లడి**

న్యూఢిల్లీ, :
భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు- కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడిరచింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. అగ్రరాజ్యం సైతం భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను మరింత పెంచుకోవాలనే ఆలోచనను వ్యక్తం చేసినట్లు- తెలిపింది. భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఇరుదేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయన్నారు. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నా యని.. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు- పేర్కొంది. వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు- వాణిజ్య శాఖ వెల్లడిరచింది. మరోవైపు అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ, ట్రంప్ హాజరవ్వనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సుకు అనుబంధంగా జరగనున్న మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీలో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన విషయాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దానిపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ ట్రంప్ తాజాగా ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించారు. దీంతో పరిస్థితులు మరింత గందరగోళంగా మారాయి. అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15శాతం భారత్ సరఫరా చేసినవే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్, సన్‌ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థల మొత్తం ఆదాయంలో 30-50శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తున్నట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌లో ఈ ఔషధాల ధరలు రెట్టింపు కానున్నాయి.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

**భారీ వర్షా లపై సిఎం రేవంత్ సమీక్ష**
**అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం**

హైదరాబాద్ :

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు- ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ- కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

## మూసీకి వరద

నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం మరోసారి భారీ వర్షం కురియడంతో పలు ప్రాంతాల్లో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. జంటజలాశయాలు, హుస్సేన్ సాగర్ పూర్తిగా నిండిపోయాయి. దీంతో గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ఈ క్రమంలో మరోమారు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రోడ్లపై భారీ వర్షం వల్ల మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలను.. పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు వదలడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లు ఏర్పాటు- చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు దారి మళ్లించారు. ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీలోకి వదులుతున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు- 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మంచిరేవుల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాకాలం వచ్చిందంటే గండిపేట జలాశయం గేట్లు- ఎత్తడం, తద్వారా మూసీలోకి భారీ వరద ప్రవాహం కారణంగా నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోవడం మంచిరేవుల గ్రామ ప్రజలకు శాపంగా మారింది. మూసీ నదిపై నాలుగు చోట్ల కల్వర్టులు ఉన్నా.. అన్నీ కూడా లో లెవెల్‌లో ఉండడంతో గండిపేట జలాశయం నాలుగు గేట్లు- ఎత్తి నీటిని విడుదల చేసిన వెంటనే ఈ కల్వర్టులపై నుంచి వరద ప్రవాహం ఉంటుంది. ఈ క్రమంలో.. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు కల్వర్టులపై నుంచి రాకపోకలు నిలిపివేసారు. ఈ పరిణామం.. మంచిరేవుల గ్రామస్తులకు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో పెద్ద తలనొప్పిగా మారింది. ఉద్యోగాలు, ఉపాధి కోసం బయటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి చేరుకోవడానికి 4, 5 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ఇంటికి చేరుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యను అధిగమించేందుకు నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన ప్రస్తుతం ఉన్న కల్వర్టు స్థానంలో పది అడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు అధికారులు రూ. 40 కోట్లతో ప్రతిపాదనలు చేసి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మంచి రేవుల గ్రామ ప్రజల సమస్యను గుర్తించి నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT; AT :: MALKAJGIRI
O.S.No. 655 OF 2025

Between:-
Saggidi Shailaja and others ....Plaintiffs
AND
The Tahsildar Medipally and others ....Defendants

To
All Concerned

NOTICE

That the above named plaintiff filed the above suit for Declaration to declare them as legal heirs of deceased S. NARSING RAO S/o. late.S. Yadaiah, who died intestate on 18-11-2006, due to ill-health by leaving behind the plaintiffs as his legal heirs the above suit is pending before the Hon'ble Prl. Senior Civil Judge, Medchal-Malkajgiri District at Malkajgiri and the above suit is posted on 23-10-2025 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court on 23-10-2025 at 10:30 AM either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.

SUIT SCHEDULE PROPERTY

All that the open plot Nos.67 & 68 in Sy.No.127/EE, admeasuring 461Sq. Yards or 385 Sq.Meters, situated at Peerzadiguda village and G.P. Medipally Mandal (previously Ghatkesar Mandal), the then R.R. District, presently under Medchal Malkajgiri District and bounded by:-
North : Neighbours Land, South : Plot No.66, East : 25' Wide Road, West : Plot Nos.61 &62

(BY ORDER OF THE COURT)
Sd/- CH. NAVEEN REDDY
ADVOCATE
H.No. 8-320/A, Road No.5
New Vivekananda Nagar Colony
Quthbullapur Medchal-Malkajgiri District
Mobile No. 9640081342

Protium

ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) నమోదిత కార్యాలయం : నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే ఎదురుగా, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు(ల) కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టగా వాటిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనము చేసుకున్నారు. ఇక మీదట ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా రెఫర్ చేయబడును. సదరు సెక్యూర్డ్ ఆస్తులు "ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే మరియు అక్కడ ఏదైతే ఉందో అదే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును. మేము వెబ్‌సైట్: http://bankauctions.in/ ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుచున్నామని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| 1. ఖాతా నెంబర్ 2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు 3. తనఖాదారులు | 4. డిమాండ్ నోటీసు తేది 5. సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం 6. భౌతిక స్వాధీనతా తేది 7. తేదీ నాటికి మొత్తం | 8. ఆస్తి/ఆస్తుల యొక్క వివరణలు | 9. రిజర్వు ధర 10. బయానా 11. బిడ్డు పెంపుదల మొత్తం (రూ.లలో) | 12. ఇ-వేలం తేది మరియు సమయం 13. బయానా దాఖలుకు ఆఖరి తేది 14. తనిఖీ తేది |
|---|---|---|---|---|
| 1. GS005LAP2172797, 2(ఎ) 1. మొబైల్ 21 దాని ప్రొప్రైటర్ మహమ్మద్ షాహేద్ (బి) మహమ్మద్ షాహేద్ (సి) తన్వీర్ జహాన్, అందరి నివాసం : 13-2-41/1 6, మొదటి అంతస్తు, చైతన్య కాంప్లెక్స్, చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060, తెలంగాణ మరియు 18-11-39/ఎ/1, జమాల్ బండా, వాజుద్‌నగర్, బార్కస్ బండ్లగూడ, హైదరాబాద్ - 500060, తెలంగాణ | 4. తేది: 10-డిసెంబర్ -2024 5. 04-డిసెంబర్-2024 నాటికి రూ.5,32,60,521.3 (రూపాయలు ఐదు కోట్ల ముప్పై రెండు లక్షల అరవై వేల ఐదు వందల ఇరవై ఒక్కటి మరియు పైసలు మూడు మాత్రమే) తేది : 04-డిసెంబర్ -2024 నుండి చెల్లింపు తేది వరకు పూర్తి మొత్తంపై 18% వంతున తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా మా నోటీసులో డిమాండ్ చేసిన విధముగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల చట్టబద్ధమైన కాల వ్యవధిలోగా చెల్లించవలెను. 6. 27-మే- 2025 7. 26-సెప్టెంబర్-2025 నాటికి రూ. 60,953,134.18.75/- (రూపాయలు ఆరు కోట్ల తొమ్మిది లక్షల యాభై మూడు వేల ఒక వంద ముప్పై నాలుగు పాయింట్ ఒకటి ఎనిమిది మాత్రమే) | ఐటం నెం.1: ఎస్ఆర్‌వో భువనగిరి వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.32/2021, తేది : 02.01.2021 ప్రకారం ఆస్తి షెడ్యూల్. యాదాద్రి-భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, హన్మపూర్ గ్రామం, జగదేవ్‌పూర్ మెయిన్ రోడ్‌కు భువనగిరి వైపు వద్ద 444 చ.గ.ల విస్తీర్ణం సర్వే నెం.55/ఎఎల్‌లో ఖాళీ ప్లాట్ నెం.4 (నివాస జోన్) యావత్తు (L.P. NO.HMDAL011592/LRS/GTK/PLG/HMDA/2015-16), DT. 04-05-2018 సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నెం.5, పడమర : 20' వెడల్పు రోడ్, ఉత్తరం: జగదేవ్‌పూర్ నుండి భువనగిరి రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.8. ఐటం నెం.2 : ఎస్ఆర్‌వో భువనగిరి వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.359/2021, తేది : 07.01.2021 ప్రకారం ఆస్తి షెడ్యూల్. యాదాద్రి-భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, హన్మపూర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గల 227 చ.గ.ల విస్తీర్ణం ఏరియా సర్వే నెం.55/ఎఎల్‌లో ఖాళీ ప్లాట్ నెం.5 యావత్తు. సరిహద్దులు : తూర్పు : పొరుగువారి భూమి, పడమర : ప్లాట్ నెం.4, ఉత్తరం: జగదేవ్‌పూర్ నుండి భువనగిరి రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.8. ఐటం నెం.3 : ఎస్ఆర్‌వో భువనగిరి వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.4120/2021, తేది : 03.04.2021 ప్రకారం ఆస్తి షెడ్యూల్. యాదాద్రి-భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, హన్మపూర్ గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గల 3084 చ.గ.ల విస్తీర్ణం, సర్వే నెం.55/ఎఎల్‌లో 6868.75 చ.అ.ల టిన్ షెడ్ రూఫ్ ఏరియాతో 6868.75 చ.అ.ల జిఎఫ్ ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్ ఒక గది, ఒక స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, కిచెన్, టాయిలెట్లు మరియు మొదటి అంతస్తు స్టేజ్, పెళ్ళి కుమారుడి గది, పెళ్ళి కుమార్తె గది, ఫంక్షన్ హాల్ కలిగిన ఇం.నెం.6-4 (అసెస్‌మెంట్ నెం.563 ప్రకారం) (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కూడినది) యావత్తు. సరిహద్దులు : తూర్పు : స్టాండ్‌ఫోర్డ్ కాలేజ్, పడమర : 20' వెడల్పు రోడ్డు, పొరుగువారు, ఉత్తరం: భువనగిరి నుండి జగదేవ్‌పూర్ 100' వెడల్పు రోడ్ మరియు పొరుగువారు, దక్షిణం: స్టాండ్‌ఫోర్డ్ కాలేజ్‌కు చెందిన భూమి. | 9. రూ. 6,80,00,000/- (రూపాయలు ఆరు కోట్ల ఎనభై లక్షలు మాత్రమే) 10. రూ. 68,00,000/- (రూపాయలు అరవై ఎనిమిది లక్షలు మాత్రమే) 11. (బిడ్డు పెంపుదల విలువ: రూ. 5,000/-) | 12. 29-అక్టోబర్-25న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00గం॥ల వరకు (ప్రతిసారి 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో) 13. 28-అక్టోబర్-25న సా॥ 5.00గం॥ల వరకు 14. 16-అక్టోబర్-25న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 5.00గం॥ల మధ్య |

1. ఆసక్తి గల పాల్గొనువారు/ బిడ్డర్లు వెబ్‌సైట్: https://bankauctions.in & https://protium.co.in/ దర్శించవలసిందిగా కోరబడుచున్నారు. ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ మరియు విధానం, సహాయం/ వివరాల కొరకు కాబోరు బిడ్డర్లు సం్ర॥ శ్రీ నితేష్ డి., పవార్, సంప్రదించు నెం.8142000725/ 8142000066/. ఇ-మెయిల్ : nitesh@bankauctions.in/ info@bankauctions.in
2. నియమ నిబంధనలపై తదుపరి వివరాలకు దర్శించండి https://bankauctions.in & https://protium.co.in/ ఇ-వేలంలో పాల్గొనుటకు దర్శించండి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ఇది చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన కూడా అవుతుంది.

తేది: 27.09.2025, ప్రదేశము: హైదరాబాద్, తమిళనాడు
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున, (అధీకృత అధికారి)

ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
IKF Home Finance
ప్లాట్ నెం. 30/ఎ, సర్వే నెం. 83/1, 11వ అంతస్తు, మై హోమ్ ట్విట్జా, ఎపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, రాయిదుర్గ్, హైదరాబాద్-500081

స్వాధీనత ప్రకటన స్థిరాస్తి కొరకు (అనుబంధము-4) రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపైన "ఐకెఎఫ్"గా పిలువబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు నోటీసులో తెలిపిన మొత్తం మరియు దానిమీద వడ్డీ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు (దిగువ తెలిపిన పేర్లు) గా ఉన్న మిమ్మల్ని కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువ సంతకముదారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తితో వ్యవహరించరాదని, సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైన దిగువ తెలిపిన మొత్తానికి మరియు దానిమీద వడ్డీకి "ఐకెఎఫ్" హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు/రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం. LNCHA03721-220003637 1) శ్రీ దుర్గేష్ సముద్రం తండ్రి శ్రీ పోచయ్య సముద్రం, 2) శ్రీమతి స్వప్న సముద్రం భర్త శ్రీ దుర్గేష్ సముద్రం, 3) శ్రీ రమేష్ సముద్రం | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మం॥, మేడ్చల్ మున్సిపాలిటీ మరియు గ్రా॥ పరిధిలోని గ్రామకంఠం వద్ద 98.0 చ॥గ॥లు లేదా 81.92 చ॥మీ॥ల (మొత్తం 210.0 చ॥గ॥లలో) విస్తీర్ణములో 650.0 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (ఆర్‌సిసి) బ్లాక్ నెం. 7 (క్రింద కవర్‌చేయబడినది) గల ఇంటి నెం. 7-66/1 (అసెస్‌మెంట్ నెం. 1179007255) (దక్షిణం వైపు భాగము) యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 7-66/1 లోని భాగము, దక్షిణం: రోడ్డు, తూర్పు: నర్సింహ ఇల్లు, పడమర: రోడ్డు. | 18.07.2025 & రూ. 8,45,869.92 (రూపాయలు ఎనిమిది లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల అరవై తొమ్మిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 23.09.2025 |
| 2 | రుణ ఖాతా నెం. LNEC102124-250011258 1) శ్రీమతి ఇసారపు ఎన్ అనిత భర్త శ్రీ ఇసారపు జైసింహ, 2) శ్రీ ఇసారపు జైసింహ తండ్రి శ్రీ ఇసారపు రాజయ్య మాధవ రావ్, 3) శ్రీ సచిన్ ఇసారపు తండ్రి శ్రీ ఇసారపు జైసింహ | సికింద్రాబాద్, సీతాఫల్‌మండి వద్ద 100 చ॥గ॥లు లేదా 83.6 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్, మొదటి & రెండవ అస్తులు కలిగి ఉన్న ఇంటి నెం. 11-1-325, పిటిఐఎన్ నెం. 1181100927 (పాత నెం॥. 11-1-325, 11-1-325/1, 11-1-325/2 & 11-1-325/3) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 11-1-324, దక్షిణం: ఇంటి నెం. 11-1-326, తూర్పు: 15" వెడల్పు రోడ్డు, పడమర: 3'6 సిరె డ్రైనేజ్ లైన్. | 14.07.2025 & రూ. 38,75,284.42 (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల ఎనభై నాలుగు మరియు పైసలు నలభై రెండు మాత్రమే) | 24.09.2025 |
| 3 | రుణ ఖాతా నెం. LNHOF04022-230006191 1) శ్రీమతి కొండం సంధ్య కేరాఫ్ నిరోజ్ పబ్లిక్ స్కూల్, 2) శ్రీ పూజారి పుల్లప్ప తండ్రి శ్రీ చన్నప్ప పూజారి | తెలంగాణ రాష్ట్రం (ఇంతకుముందు బాలానగర్ మం॥ & రంగారెడ్డి జిల్లాగా పిలువబడేది), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్, కూకట్‌పల్లి గ్రా॥ మరియు మం॥, రాజీవ్ గాంధీ నగర్ వద్ద 100.0 చ॥గ॥లు లేదా 83.6 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 29లో నిర్మించబడిన 300.0 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల ఎసిసి గృహము 398 ఆవరణము నెం. 14-20-563/29/సి-338, పిటిఐఎన్ నెం. 123050085 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: ప్లాట్ నెం. 28, తూర్పు: పొరుగువారి ఆస్తి, పడమర: 20"-0 వెడల్పు రోడ్డు. | 14.07.2025 & రూ. 15,63,391.30 (రూపాయలు పదిహేను లక్షల అరవై మూడు వేల మూడు వందల తొంభై ఒక్కటి మరియు పైసలు ముప్పై మాత్రమే) | 24.09.2025 |
| 4 | రుణ ఖాతా నెం. LNKOM00323-240008568 1) శ్రీ ప్రసాద్ రెడ్డి కంచం రెడ్డి తండ్రి శ్రీ కంచం రెడ్డి వెంకటరామయ్య, 2) శ్రీ ప్రసాద్ రెడ్డి కంచం రెడ్డి, ఎం/ఓ.. ఎఎల్ఆర్ హాస్టల్స్, 3) శ్రీమతి మారం ఆదిలక్ష్మి భర్త శ్రీ ప్రసాద్ రెడ్డి కంచం రెడ్డి | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, శేరిలింగంపల్లి మం॥, రాయిదుర్గ్ నవ్‌ఖల్సా గ్రా॥ వద్ద సర్వే నెం. 66/2 లోని ప్లాట్ నెం॥. 144 మరియు 144 భాగములో "గౌరీ హోమ్స్" నందు 55 చ॥గ॥ల (450 చ॥గ॥లలో) భూమి అవిభాజ్యవాటాతో పాటు 1400 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని మరియు కార్ పార్కింగ్) గల మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 102 (మున్సిపల్ నెం. 7-66/2/144/జిహెచ్/ 102, పిటిఐఎన్ నెం. 1119991855) యావదాస్తి. భూమి సరిహద్దులు: ఉత్తరం: 30' అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారు, తూర్పు: ప్లాట్ నెం. 143, పడమర: ప్లాట్ నెం. 145. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, లిఫ్ట్ & స్టెయిర్‌కేస్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. | 14.07.2025 & రూ. 53,48,128.92 (రూపాయలు యాభై మూడు లక్షల నలభై ఎనిమిది వేల నూట ఇరవై ఎనిమిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 24.09.2025 |
| 5 | రుణ ఖాతా నెం. LNSRD02021-220003801 1) శ్రీ సాగర్ జుర్కి తండ్రి శ్రీ జె. సుభాష్, 2) శ్రీమతి మల్లేశ్వరి జుర్కి భర్త శ్రీ సాగర్ జుర్కి | రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సంగారెడ్డి, జెడ్‌పిపి సంగారెడ్డి, ఎంపిపి సంగారెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, మం॥ & టౌన్, పోతిరెడ్డిపల్లి వద్ద ఇక్కడ జతచేయబడిన ప్రణాళికలో చూపిన విధంగా సర్వే నెం॥. 232/ఎ2/1, 232/ఎ3/1 & 232/ఎ4/1 లలో 138.88 చ॥గ॥లు లేదా 116.10 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. బి-8/భాగములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ కొరకు 770.58 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా & మొదటి అంతస్తు కొరకు 770.58 చ॥అ॥లు, అంటే మొత్తం ఫ్లింత్ ఏరియా 1541.16 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్‌తో కవర్‌చేయబడిన నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: ప్లాట్ నెం. బి-8/భాగము, తూర్పు: 30" వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఖాళీ ప్లాట్ నెం. 1. | 18.07.2025 & రూ. 26,53,940.92 (రూపాయలు ఇరవై ఆరు లక్షల యాభై మూడు వేల తొమ్మిది వందల నలభై మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 23.09.2025 |
| 6 | రుణ ఖాతా నెం. LNKOM01922-230007134 1) శ్రీ సాయికుమార్ సూరకాసుల తండ్రి శ్రీ సూరకాసుల ధర్మా రావ్ 2) శ్రీ సాయికుమార్ సూరకాసుల, మెస్సర్స్ శ్రీ సాయి రామ్ మెన్స్ బ్యూటీ పార్లర్, 3) శ్రీమతి సాయి జ్యోత్స్న భర్త శ్రీ సాయి కుమార్ సూరకాసుల | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద, కుత్బుల్లాపూర్ మం॥, జీడిమెట్ల గ్రా॥ వద్ద సర్వే నెం. 292లోని భూమి విస్తీర్ణము 50.0 చ॥గ॥లు లేదా 41.8 చ॥మీ॥లు (మొత్తం 100.0 చ॥గ॥లలోనిది) కలిగిన ప్లాట్ నెం. 9 తూర్పు భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 80-0 వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 14, తూర్పు: ప్లాట్ నెం. 10, పడమర: ప్లాట్ నెం. 9 భాగము. | 14.07.2025 & రూ. 16,52,802.92 (రూపాయలు పదహారు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల రెండు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 24.09.2025 |
| 7 | రుణ ఖాతా నెం. LNEC100321-220003476 1) శ్రీ సంగోజు శంకర చారి తండ్రి శ్రీ సంగోజు లింగం, 2) శ్రీమతి పరంజ్యోతి సంగోజు భర్త శ్రీ సంగోజు శంకర చారి 3) శ్రీ బ్రహ్మ చారి వలబోజు తండ్రి వలబోజు కిష్టయ్య చారి | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, దమ్మాయిగూడ మున్సిపాలిటీ క్రింద, కుందన్‌పల్లి గ్రా॥ వద్ద గ్రామకంఠంలో 122 చ॥గ॥లు లేదా 101.99 చ॥మీ॥ల విస్తీర్ణము ఉన్న ఖాళీ ప్లాట్‌గా ఉన్న మున్సిపల్ నెం. 4-62/1 (పాత నెం. 3-28) గా గల అపార్ట్‌మెంట్ నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎం. పెంటయ్య ఇల్లు, దక్షిణం: కళ్యాణి ఇల్లు, తూర్పు: 12' వెడల్పు రోడ్డు మరియు ఇంటి నెం. 4-62/1, పడమర: గోపమ్మ ఇల్లు. | 14.07.2025 & రూ. 10,41,241.62 (రూపాయలు పది లక్షల నలభై ఒక్క వేల రెండు వందల నలభై ఒక్కటి మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | 24.09.2025 |

ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, తెలంగాణ
తేది: 23.09.2025 / 24.09.2025
సం/-
అధీకృత అధికారి
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ)

# హైదరాబాద్ సర్కిల్ స్వచ్ఛత హి సేవ



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నినాదం) :** (ఎస్.హెచ్.ఎస్) 2025 ప్రచారంలో భాగంగా, ఈరోజు తమ లోకల్ హెడ్ ఆఫీస్ (ఎల్.హెచ్.ఓ) లోపల చుటుపక్కల "ఏక్ దిన్ – ఏక్ ఘంటా ఏక్ సాథ్" అనే నినాదంతో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించింది1. సెప్టెంబర్ 17, 2025 నుండి ప్రారంభమైన ఈ ప్రచారం కాలంలో, రాష్ట్రంలో లీడ్ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్.హెచ్.ఎస్ 2025 కింద ఉన్న ఐదు ప్రధాన కార్యాచరణ స్తంభాలను అమలు చేసింది. అవి: క్లీన్లీనెస్ టార్గెట్ యూనిట్ల (సి.టి.యుల) మార్పు, పరిశుభ్రమైన బహిరంగ ప్రదేశాలు, సఫాయి మిత్ర సురక్ష శిబిరాలు, స్వచ్ఛ హరిత ఉత్సవాలు, స్వచ్ఛత కోసం వాదించడం2. ఈ కార్యక్రమానికి చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. రాధాకృష్ణన్ నాయకత్వం వహించగా, జనరల్ మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ఇతర సీనియర్ అధికారులు ఇందులో పాల్గొన్నారు.

**కార్యాచరణ, నాయకత్వ సందేశం..**

పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన సమాజాన్ని సృష్టించాలనే భావన లో భాగంగా ఈ రోజు కార్యక్రమం ఎల్.హెచ్.ఓ ప్రాంగణం చుట్టూ మరియు సుల్తాన్ బజార్ గుజరాతీ గల్లీ వంటి రద్దీగా ఉండే వాణిజ్య ప్రాంతాలలో నిర్వహించిన పారిశుధ్య డ్రైవ్‌తో ప్రారంభమైంది. బ్యాక్ అధికారులు మరియు సిబ్బంది ఈ డ్రైవ్‌లో చురు కుగా పాల్గొని, బహిరంగ ప్రదేశాలలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యాచరణ స్వచ్ఛతా సందేశాన్ని ఆకర్షణీయంగా బలంగా ప్రచారం చేశారు. రోజువారీ జీవితంలో పరిశుభ్రతను పాటించవలసిన అవసరం పై ప్రజలలో అవగాహన కల్పించడం దీని లక్ష్యంగా ఎస్బీఐ తెలిపింది. ఈ సందర్భంగా సి.జి.ఎంఎస్. రాధాకృష్ణన్ మాట్లాడుతూ, "పరిశుభ్రత కేవలం ఆరోగ్యం కాదుఇది మన విలువలు, క్రమశిక్షణ నాయకత్వానికి ప్రతిబింబమని అన్నారు.. మన బ్రాంచ్‌ల వెలుపలి ప్రాంతాలు మన సొంతం కాకపోయినా, అవి శుభ్రంగా స్వాగతించే విధంగా ఉండేలా చూసుకోవడం మన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా నిర్వహించబడిన సైనేజ్ చక్కగా ఉన్న ఎ.టి.ఎం గదులు తప్పనిసరి అనీ, మనం శుభ్రమైన వ్యవస్థలు శుభ్రమైన పరిసరాలను అందించాలని అన్నారు. స్థానపరమైన నాయకులుగా, మనం ప్రతి రంగంలోనూ లోపల, వెలుపల మన కార్యకలాపాలలో పరిశుభ్రతను పాటించడం ద్వారా నిజమైన నాయకత్వాన్ని అనుకరించాలి అని ఆయన పిలుపునిచ్చారు.

**సఫాయిమిత్రలకు అభినందనలు..**

మన రోజు ప్రారంభం కాకముందే నిశ్శబ్దంగా పనిచేసే పేరు తెలియని హీరోలుగా శుభ్రతా సిబ్బందిని కూడా గుర్తించాలని రాధాకృష్ణన్ అన్నారు. వారి సహకారం అదృశ్యం కాకుండా గౌరవించదగినదిగా ఉండాలన్నారు. ఇది ఒక రోజుతో ముగిసే వ్యవహారం కాదనీ, పరిశుభ్రతను గర్వం, బాధ్యత మరియు శ్రేష్ఠతకు సంబంధించిన నిరంతర సంస్కృతిగా మారుద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. సమాజానికి వారి గొప్ప సహకారాన్ని గుర్తించిన రాధాకృష్ణన్ సఫాయి మిత్రుల సేవలను ప్రశంసించారు అభినందించారు. ఎస్.హెచ్.ఎస్ యొక్క లక్ష్యం కేవలం ఒకసారి చేసే ప్రయత్నంగా కాకుండా, పరిశుభ్రతను కొనసాగిం చే నిరంతర అభ్యాసంగా, ఒక బాధ్యతగా మరియు గర్వంగా భావించాలని ఆయన అన్నారు. అధికారులు, సిబ్బంది, శుభ్రతా కార్మికులు మరియు సెక్యూ రిటీ గార్డులందరి భాగస్వామ్యంతో ఉత్సాహంగా పాల్గొనడంతో ఈ కార్యక్ర మం విజయవంతం అయింది. కాగా స్వచ్ఛ భారత్ మిషన్‌కు సహకరించ డానికి ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఎస్.బి.ఐ తన యొక్క నిబద్ధతను చాటుకుంటూ ప్రతి కార్యక్రమంలో పాల్గొంటామని ఎస్బీఐ పేర్కొంది.

# సీనియర్ సిటిజన్స్ సంరక్షణ పోలీస్ బాధ్యత

**గోల్డెన్ కేర్ పేరుతో రాచకొండ పోలీస్**
**రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్25, (నినాదం):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ రాచ కొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్ కే ఎస్ సీ ) సంయుక్తంగా గోల్డెన్ కేర్ మన కోసం శ్రమించిన వారికి మన సంరక్షణ" అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ కార్యక్రమం ద్వారా రాచకొండ కమిషనరేట్ పరిధి లోని వృద్ధ పౌరులకు సంరక్షణ, రక్షణ గౌరవం అందించడమే ప్రధాన లక్ష్యం. రాచకొండ పోలీస్ కమిషనర్, జి. సుధీర్ బాబు, మార్గదర్శకత్వంలో, ఈ కార్యక్రమం వృద్ధుల కోసం నియమిత పర్యటనలు, నైతిక సహకారం, సైబర్ భద్రతపై అవగాహన, ఎస్ ఓ ఎస్ సెటప్, వైద్య అత్యవసర సహాయం కోసం ఆసుపత్రులతో అనుబంధాలు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మార్గదర్శనం (వైద్య సహాయం, ఆరోగ్య బీమా) అందించనుంది. ఈ కార్యక్రమానికి చట్టపరమైన ఆధారాలు కూడా ఉన్నాయి, వీటిలో బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 144 వృద్ధులను పోషించకుండా నిర్లక్ష్యం చేసినవారిపై చర్యలు తీసుకునే విధంగా ఉంటుంది. అలాగే, మెయింటెనెన్స్ యాక్ట్ (సెక్షన్లు 4 5) వృద్ధులు తమ పిల్లల నుండి ఆర్థిక సహాయం పొందేలా అవకాశం కల్పిస్తుంది. వృద్ధులు సహాయం కోసం సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ 14567 లేదా రాచకొండ వాట్సాప్ నంబర్ 8712662111 ద్వారా సంప్రదించవచ్చు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మన వృద్ధులు సమాజానికి నిజమైన మూలస్తంభాలు జ్ఞాననిధులు.. గోల్డెన్ కేర్ ద్వారా మేము భద్రత మాత్రమే కాదు, ఆప్యాయం, గౌరవం, ఆత్మీయతను అందిస్తున్నాం. రాచకొండ పోలీసులు ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యుల్లా ఉంటారు." అని పేర్కొన్నారు. వచ్చిన సీనియర్ సిటిజన్స్ అందరికీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డీసీపీ మల్కాజిగిరి పద్మజ, ఐపీఎస్, ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్,, భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ రమణ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ శివ కారడి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి, సూర్యనారాయణ తో పాటు సీనియర్ అధికారులు, అతిథులు, ట్రాఫిక్ మార్షల్స్ హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వృద్ధ పౌరుల కోసం భద్రతతో కూడిన, సహకారంతో కూడిన, సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు రాచకొండ పోలీసులు ఆర్ కె ఎస్ సీ లు కట్టుబడి ఉన్నట్లు మరోసారి ధృవీకరించారు. ప్రతి వృద్ధునికి చేరుకునేలా నియమిత సమీక్షా సమావేశాలు నిర్వహించి, గోల్డెన్ కేర్ పరిధిని మరింత విస్తరించనున్నారు.

InCred Financial Services Limited
(ERSTWHILE KNOWN AS KKR INDIA FINANCIAL SERVICES LTD)
InCred finance
నమోదిత కార్యాలయం: యూనిట్ నెం. 1203, 12వ అంతస్తు, బి వింగ్, ది క్యాపిటల్, ప్లాట్ నెం. సి-70, జి బ్లాక్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా ఈస్ట్, ముంబయి-400051.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) సెక్షన్ 13(2) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) లోని రూల్ 3(1)తో చదవబడుతూ ఈ నోటీసు జారీచేయడమైనది. సదరు రూల్‌లోని రూల్ 3తో చదువబడుతు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీచేయుచు రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత/లను వారికి జారీచేసిన సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించమని కోరడమైనది. పైన తెలిపినదానికి సంబంధించి డిమాండ్ నోటీసు జారీచేసిన తేది(ల) నుండి చెల్లింపు తేది వరకు తదుపరి వడ్డీతో పాటు దిగువ తెలిపిన మొత్తాలను ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు/ సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా మరోసారి తెలియజేయడమైనది. రుణగ్రహీత(ల) వివరములు డిమాండ్ నోటీసు తేది నాటికి బకాయి ఉన్న మొత్తం మరియు రుణ మొత్తం తిరిగి చెల్లింపునకు ఆఫర్ చేసిన సెక్యూరిటీ దిగువ విధంగా ఉన్నవి.

| రుణ ఒప్పంద నెం. /రుణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది & మొత్తం |
|---|---|
| రుణ ఒప్పందం నం.: LNSYP31524-257275547 1. జాన్సీ కిరాణం & జనరల్ మర్చెంట్ 2. నెమ్మడి జాన్సీ, 3. నెమ్మడి అంజయ్య | తేది: 17.09.2025 నాటికి రూ. 32,26,822.64/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ఇరవై ఆరు వేల ఎనిమిది వందల ఇరవై రెండు మరియు పైసలు అరవై నాలుగు మాత్రమే) |

సెక్యూర్డ్ ఆస్తి(ల) (స్థిరాస్తి/ల) వివరణ ఆస్తి : సూర్యపేట జిల్లా, హుజూర్‌నగర్ మండలం, హుజూర్‌నగర్ మున్సిపాలిటి మరియు రెవెన్యూ, శ్రీనగర్ కాలనీ వద్ద, బ్లాక్ నం. 15 క్రింద సర్వే నం. 107, 108 లోని 76 1/2 చ.గ.లు లేదా 64.26 చ.మీ.ల విస్తీర్ణం, ఆర్‌సిసి 1248 (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు), అస్సెస్‌మెంట్ నం. 1181001376, పాత నం. 15-144, ఇం.నం. 15-144/1 ఇట్టి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: షేక్ ఇస్మాయిల్ ఇల్లు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: జెట్టి శారద ఇల్లు.

పైన తెలిపిన రుణగ్రహీతలు పైన తెలిపిన విధంగా Incred Financial Services Ltd కు చెల్లించడంలో విఫలమైతే, సదరు చట్టంలోని సెక్షన్ 13(2) / 13(4) క్రింద మరియు వర్తించు నిబంధనల క్రింద పైన తెలిపిన పార్టీల యొక్క పూర్తి నష్టపూచి, వ్యయం మరియు పర్యవసానాలకు లోబడి పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై IFSL వారు ముందుకు సాగెదరు.

ప్రదేశము: సూర్యాపేట్
తేది: 27.09.2025
సం/- అధీకృత అధికారి, ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరఫున
(గతంలో కెకెఆర్ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ గా పిలువబడేది)

NATIONAL COLLEGE OF EDUCATION
Munidevunipalle, Sangareddy dist.

B.Ed. SPOT Admissions on 30-09-2025at 10.30AM in the college

The following candidates who have been allotted seats by the Convener have not yet reported to the college. They should report on or before 29-09-2025 before 4.00PM.If not the allotment will be treated as cancelled and seats including leftover will be filled on the spot on 30-09-2025 (Tuesday).

| Sl.No. | RANK | HALL TICKET No. | NAME | Methodology | CATEGORY | DETAILS OF ALLOTMENT |
|---|---|---|---|---|---|---|
| 1 | 3949 | 2514404050 | MD DASTAGEER | Mathematics | BC-E | REG_OPEN_OU_GEN |
| 2 | 4743 | 2524309961 | LINGAMPALLY SUVARNA | Social Studies | BC-D | REG_OPEN_OU_GEN |
| 3 | 6429 | 2514405059 | KANDULA AKSHITHA RUPALI | Biological Science | BC-D | REG_BCD_OU_GEN |
| 4 | 10427 | 2524309419 | MUTHKANI NANDINI | Biological Science | BC-B | REG_BCB_OU_GEN |
| 5 | 10809 | 2524302111 | GOUNDLA SHRAVANI | Physical Science | BC-B | REG_BCB_OU_GEN |
| 6 | 11298 | 2515508260 | GUGULOTH SUNITHA | Social Studies | ST | REG_ST_OU_GEN |
| 7 | 13319 | 2524110313 | NIMMALA SRINIVAS | Biological Science | ST | REG_ST_OU_GEN |
| 8 | 18321 | 2514705147 | GUDIPUDI PAPA | Social Studies | SC Group-3 | REG_SC3_OU_GEN |
| 9 | 18662 | 2524309815 | SEETHA MANISHA | Physical Science | BC-D | REG_BCD_OU_FEMALE |
| 10 | 27491 | 2514111152 | BHUKYA SRAVANI | Physical Science | ST | REG_ST_OU_GEN |

**Eligibility:** Qualified in TS-EDCET 2025 Examination and not taken admission so far. All Original Certificates, TC& One Set of Photo Copies should be handed over at the time of Spot Admission. Tuition fee as fixed by the Government, Special Fee and processing fee for 1st year as fixed should be paid in full on the spot. If not admission will be given to the next merit candidate. **Spot admission candidates are not eligible for scholarship.**

Contact No: 99495 24288

RABINDRANATH TAGORE COLLEGE OF EDUCATION
Chevella(M), Ranga Reddy Dist.

B.Ed. SPOT Admissions on 30-09-2025at 10.30AM in the college

The following candidates who have been allotted seats by the Convener have not yet reported to the college. They should report on or before 29-09-2025 before 4.00PM.If not the allotment will be treated as cancelled and seats including leftover will be filled on the spot on 30-09-2025 (Tuesday).

| Sl.No. | RANK | HALL TICKET No. | NAME | Methodology | CATEGORY | DETAILS OF ALLOTMENT |
|---|---|---|---|---|---|---|
| 1 | 12581 | 2524102017 | CHEDA SOUJANYA | Biological Science | SC Group - 3 | REG_OPEN_OU_GEN |
| 2 | 12989 | 2515501144 | KAMERA CHANDRAMOULI | Biological Science | SC Group - 3 | REG_OPEN_OU_GEN |
| 3 | 14138 | 2514301056 | VAIRAGADE SRILATHA | Biological Science | SC Group - 3 | REG_OPEN_OU_GEN |
| 4 | 15645 | 2525102126 | INDURU CHANDANA | Biological Science | BC-D | REG_OPEN_OU_FEMALE |
| 5 | 15827 | 2514305078 | POTHARLA VINOD KUMAR | Biological Science | BC-D | REG_BCD_OU_GEN |
| 6 | 16268 | 2514403142 | KAVALI KEERTHI | Biological Science | BC-E | REG_BCE_UNR_FEMALE |
| 7 | 18359 | 2515007178 | ARRAGUNTA MANEESHA | Biological Science | BC-B | REG_BCB_OU_FEMALE |
| 8 | 18731 | 2524113522 | SUNDI DIVYA SRI | Biological Science | SC Group - 2 | REG_SC2_OU_FEMALE |
| 9 | 25826 | 2524309670 | DHARAVATH SHANU | Biological Science | ST | REG_ST_OU_GEN |
| 10 | 27238 | 2515101200 | CHAKALI PRIYANKA | Biological Science | BC-A | REG_BCA_OU_GEN |
| 11 | 17217 | 2524202089 | SRESTA | Mathematics | OC | REG_OPEN_OU_GEN |
| 12 | 18122 | 2525402003 | MISEVAR POOJITHA | Mathematics | BC-D | REG_OPEN_UNR_FEMALE |
| 13 | 20055 | 2514106100 | TAKKURI JYOTHI | Mathematics | BC-D | REG_OPEN_OU_FEMALE |
| 14 | 20376 | 2524403172 | MEDIGADDA ANJALI | Mathematics | BC-D | REG_OPEN_OU_GEN |
| 15 | 22798 | 2515003059 | CHOWDARI BHAGYALAXMI | Mathematics | BC-D | REG_OPEN_OU_GEN |
| 16 | 25409 | 2515002620 | THALLAPALLY SANTHOSH KUMAR | Mathematics | BC-B | REG_BCB_OU_GEN |
| 17 | 25541 | 2514101005 | VEDELLI RAGINI | Mathematics | BC-D | REG_OPEN_OU_FEMALE |
| 18 | 25566 | 2515002549 | PARVATHALA ASMITHA | Mathematics | BC-B | REG_BCB_OU_FEMALE |
| 19 | 25852 | 2514103130 | GALI MANASA | Mathematics | BC-D | REG_ST_OU_FEMALE |
| 20 | 27701 | 2514110171 | KOTLA SHAILAJA | Mathematics | BC-D | REG_BCD_OU_GEN |
| 21 | 29096 | 2525003147 | CHEPURI PRIYANKA | Mathematics | BC-E | REG_BCE_OU_FEMALE |
| 22 | 3544 | 2514304474 | BALLI DIVYA | Physical Science | BC-A | REG_BCA_UNR_GEN |
| 23 | 22369 | 2514108135 | KANDELA PRANAYA | Physical Science | SC Group - 3 | REG_SC2_OU_GEN |
| 24 | 23985 | 2524705073 | THIRAGAMALLA ANJALI | Physical Science | SC Group - 3 | REG_ST_OU_GEN |
| 25 | 25404 | 2524405077 | GOLLA MAHESHWARI | Physical Science | BC-D | REG_BCD_OU_FEMALE |
| 26 | 8706 | 2514112687 | KADAVATH SURESH | Social Studies | ST | REG_OPEN_UNR_GEN |
| 27 | 12534 | 2514107573 | PAGIDALA JYOTHSNA | Social Studies | SC Group - 2 | REG_SC2_OU_GEN |
| 28 | 17534 | 2524308865 | SYEDA SUBHANI SULTANA | Social Studies | BC-E | REG_OPEN_OU_FEMALE |
| 29 | 19176 | 2514106052 | PENJARLA POOJA | Social Studies | SC Group - 2 | REG_OPEN_OU_GEN |
| 30 | 21321 | 2514304284 | KOTA SAIPRASHANTHI | Social Studies | OC | REG_OPEN_OU_GEN |
| 31 | 21957 | 2514111067 | MEER ATHAR ALI | Social Studies | BC-E | REG_OPEN_OU_GEN |
| 32 | 23749 | 2524020388 | BACHUGUDEM REVATHI | Social Studies | BC-A | REG_BCA_OU_FEMALE |
| 33 | 24691 | 2524504355 | FIRDOUS BANU | Social Studies | BC-E | REG_BCE_OU_GEN |
| 34 | 25893 | 2524040070 | GOLLA JOGAMMA | Social Studies | BC-D | REG_BCD_OU_GEN |
| 35 | 27120 | 2514200521 | ARFIA BEGUM | Social Studies | BC-E | REG_BCE_OU_FEMALE |
| 36 | 27494 | 2524021151 | M MAHESH | Social Studies | BC-A | REG_BCA_OU_GEN |
| 37 | 27749 | 2524501148 | PERUMALLA ARUN KUMAR | Social Studies | SC Group - 3 | REG_SC3_OU_GEN |
| 38 | 27885 | 2524705062 | SIDDABOINA PAVAN TEJA | Social Studies | ST | REG_ST_OU_GEN |
| 39 | 28294 | 2515000211 | BANOTH NAVEENA | Social Studies | ST | REG_ST_OU_FEMALE |
| 40 | 28534 | 2524050028 | KURVA MALLKAPPA | Social Studies | BC-B | REG_BCB_OU_GEN |

**Eligibility:** Qualified in TS-EDCET 2025 Examination and not taken admission so far. All Original Certificates, TC& One Set of Photo Copies should be handed over at the time of Spot Admission. Tuition fee as fixed by the Government, Special Fee and processing fee for 1st year as fixed should be paid in full on the spot. If not admission will be given to the next merit candidate. **Spot admission candidates are not eligible for scholarship.**

Contact No: 8790183630

## వనస్థలిపురంలో ఆర్.ఎస్. బ్రదర్స్

# 15వ షోరూమ్ ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నినాదం) :** కుటుంబస మేత షాపింగ్లో మొదటి వరసలో ఉండే బ్రాండ్- ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థ తమ 15వ షోరూమ్ను హైదరాబాద్లో షాపింగ్ ప్రియులు ఎక్కువగా నివసించే వనస్థలిపురం ప్రాంతంలో ఓల్డ్ పనామా గోడౌన్స్ సమీపంలో ఉన్న బొమ్మిడి ఎలైట్ టవర్స్లో నేడు అంటే సెప్టెంబర్ 26వ తేదీన శుభారంభం చేసింది. ప్రముఖ సినిమా జంట అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాల అందాన్నీ, ఆకర్షణనూ ఇనుమడింపజేస్తూ ఈ వేడుకకు విచ్చేశారు. ఈ సందర్భంగా నాగచైతన్య- "ఆర్.ఎస్. బ్రదర్స్ పేరు వింటే చాలు- సంప్రదాయం, విశ్వసనీయత, సరికొత్త ఫ్యాషన్లు గుర్తుకు వస్తాయి. ఈ సరికొత్త షోరూమ్ హైదరాబాద్ వనస్థలిపురం వాసులకు అద్భుతమైన షాపింగ్ గమ్యంగా నిలుస్తుంది అని చెప్పటంలో సందేహం లేదు" అన్నారు. అదేవిధంగా షోరూమ్లోని విశేషాల గురించి ప్రశంసిస్తూ శోభిత ధూళిపాల "ఆర్.ఎస్. బ్రదర్స్ వారి ఈ సరికొత్త షోరూమ్ కేవలం వస్త్రాలకే పరిమితం కాదు. వేడుకలకు ప్రతిబింబం. పండుగలు మొదలుకుని వివాహాది శుభకార్యాల కలెక్షన్స్ వరకు కుటుంబంలోని అన్ని తరాల వారి అవసరాలకు అచ్చంగా సరిపోయే అనేక వైవిధ్య భరితమైన విశేషాలు ఈ షోరూమ్లో అడుగడుగునా అలరిస్తాయి! " అన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, ఛైర్మన్ అయిన శ్రీ పి. వెంక టేశ్వర్లు మాట్లాడుతూ- "సంప్రదాయాలను, ఫ్యాషన్లను ప్రతిబించే విధంగా మా 15వ షోరూమ్ను వనస్థలిపురంలో నెలకొల్పడం మాకెంతో గర్వకార ణంగా ఉంది. ఈ ప్రాంతం లోని ప్రతి కుటుంబానికీ ఇది షాపింగ్ గమ్యం అవుతుందని మా గట్టి నమ్మకం". ర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ ఎస్. రాజమౌళి మాట్లాడుతూ "అతి పెద్దదైన మా సరికొత్త షోరూమ్ను వనస్థలిపురంలో నెలకొల్పడం ద్వారా షాపింగ్లో వైవిధ్యాన్ని, విలువలనూ మరో స్థాయికి తీసుకు వెళ్లామని చెప్పడానికి ఎంతో ఆనందిస్తున్నాం. ఫెస్టివల్ కలెక్షన్స్ మొదలుకుని వెడ్డింగ్వేర్ వరకు వనస్థలిపుర




వాసులు కోరుకునె ప్రతి అంశం ఇక్కడ అత్యంత ప్రత్యేక స్థాయిలో లభిస్తుంది" అన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, హోల్ టైం డైరెక్టర్ అయిన శ్రీ టి. ప్రసాదరావు మాట్లాడుతూ- "మంచి అభిరుచులు కలిగిన షాపింగ్ ప్రియులు హైదరాబాద్ నగరాన్ని విస్తరింపజేసిన ఈ వనస్థలిపురంలో నెలకొల్పిన మా అతిపెద్ద సరికొత్త షోరూమ్కు ఈ ప్రాంతంలోని కుటుంబాల వారిని సవినయంగా ఆహ్వానిస్తున్నాం. దసరా, దీపావళి మరియు వివాహాది శుభకార్యాల సందర్భంగా మావద్ద చేసే షాపింగ్ మీకు పరిపూర్ణమైన ఆనందాన్నీ, శుభాన్నీ అందించగలదని ఆశిస్తున్నాం. భారతదేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వివిధ ప్రాంతాల పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, మెన్స్, కిడ్స్ డిజైనర్ వేర్స్ మావద్ద సరసమైన ధరలకు లభిస్తాయి" అన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్. బ్రదర్స్ నిర్వాహక బృందం వనస్థలిపురం, ఓల్డ్ పనామా గోడౌన్స్ సమీపంలోని బొమ్మిడి టవర్స్లో శుభారంభం చేసుకున్న తమ అతి పెద్ద 15వ షోరూమ్కు కొనుగోలుదారులకు హృదయ పూర్వక స్వాగతం పలికింది. వివిధ పర్వదినాలకు, వివాహాది వేడుకలకు తాము ప్రత్యేకంగా సిద్ధం చేసిన ప్రీమియర్ కలెక్షన్ను, లాభదాయక పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబసమేత షాపింగ్ అనుభూతిని సొంతం చేసుకోవాల్సిందిగా కోరింది.




# భవిష్యత్ కోసం బలోపేతం దిశగా



**మహేశ్వరం సెప్టెంబర్ 26 (నినాదం) :** బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎర్రవల్లి నివాసం లో పార్టీ కీలక నేతలతో సమావే శమయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, పద్మారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, రాష్ట్ర రాజకీయ పరిణామాలు, బలోపేతం దిశలో చేపట్టాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు

# ఏసీబీ వలలో అవినీతి చేప

## బెయిల్ కోసం డబ్బు డిమాండ్

### పట్టుకున్న డి.ఎస్.పి





**మణుగూరు సెప్టెంబర్ 26 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై బెయి లుకోసం డబ్బు డిమాండ్ చేసి ఏసీబీ చేతిలోఅడ్డంగా బుక్ అయిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టిస్తుంది. ఏసీబీ ఇన్చార్జి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మణుగూరు పట్టణానికి చెందిన ఓ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదవుగా స్టేషన్లో బెయిల్ కోసం ఎస్సై బత్తిని రంజిత్ 40 వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వలేనని ఎంతో కొంత ముట్ట చెప్తానని బాధితుడు వారం రోజులుగా పోలీస్ స్టేషన్ తిరుగుతున్న కనికరించిన ఎస్ఐ, ఫోన్ల ద్వారా మెసేజ్ల ద్వారా బెదిరింపులకు పాల్పడడంతో బాధితుడు ఖమ్మం ఏసీబీ పోలీసులను ఆశ్రయించాడు. ముందస్తు ప్రణాళికగా ఏసీబీ పోలీసులు వారం రోజులుగా ఎస్సై రంజిత్ మూమెంట్ పై నిగ పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈరోజు ఉదయం బాధితుడు ఫిర్యాదు మేరకు కరీంనగర్ ఏసీబీ ఇన్చార్జి డిఎస్పి విజయ్ కుమార్ ఆయన బృందంతో సహా మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దీంతో ఎస్ఐ రంజిత్ బాధితుడుతో మాట్లాడుతున్న ఆడియోలు వీడియోలు ఆధారంగా ఎస్సై రంజిత్ ను అదుపులో తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎస్సై పై క్రైమ్ నెంబర్ 292/25 సెక్షన్ 318 క్లాస్ (4) 296 (3) విబి(5) క్లాస్ (5) బి.ఎన్.ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసుకొని ఎస్సైను అదుపులో తీసుకున్నట్లు ఆయన పేరుకున్నారు. ఈ కేసులో ఎస్ఐ పే సెక్షన్ (7) కింద కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలిస్తున్నామని అని పేర్కొన్నారు. బాధితుడు ప్రియదారుడు వివరాలు ప్రస్తుతం వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచుతామని ఆయన ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. డీఎస్పీ విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు 10 పైసలు లంచం అడిగిన నేరమే రికార్డులు ఆధారాలున్నా కేసు నమోదు చేస్తాము. ప్రభుత్వ అధికారులు ఏ రూపంలో లంచం అడిగిన ఏ మాధ్యమంలో అయినా ఆధారాలతో రికార్డు రూపంలో ఉన్న కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. బాధితుడు ఫిర్యాదు మేరకు ఈరోజు ఉదయం మణుగూరు పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా రైడు నిర్వహించి ఈ రైడ్ లోఎస్సై రంజిత్ పై పలు ఆధారాలతో కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఓ కేసు విషయంలో ఎస్ఐ రంజిత్ 40000 డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించటం జరిగిందని అని పేర్కొన్నారు. ఏసీబీ సూచనలు మేరకు బాధితుడు ఆ వ్యక్తి ఎస్సై కి నగదు ఇవ్వబోవుగా స్వీకరించలేదని ఆయన పేర్కొన్నారు. ఏసీబీ రైట్స్ జరగనున్నాయని మెసేజ్ లీక్ కావటంతో నగదును తీసుకోవడానికి ఎస్ఐ అంగీకరించలేదని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఖచ్చితమైనఆధారాలను రెండు ఆడియో క్లిప్పులను ఒక వీడియో క్లిప్పులను సేకరించి కేసు నమోదు చేసినట్లు ఏసిబి డిఎస్పి విజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ అధికారులు ఏ రూపంలో లంచాలకు డిమాండ్ చేసిన బాధిత వ్యక్తులు ఏసీబీకి సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ దాడుల్లో ఇంచార్జి ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్, ఖమ్మం ఎసిబిసిఐ శేఖర్, సీఐ కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం డిచ్‌పల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొల్లసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కలను నిజం చేస్తున్న ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు బి ఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. గ్రామానికి చెందిన కొట్టాల బురన్న, కొట్టాల రమేష్, నల్ల బుచ్చన్న, గణేష్, వడ్ల గంగాధర్, ఇస్మాయిల్, వడ్డెన్న, సాయిలు, ఇబ్రహీం, అఫ్జల్, ఆరిఫ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంచెటి గంగాధర్, డిచ్ పల్లి సొసైటీ చైర్మన్ రామచందర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు గొల్ల గోపాల్, మాజీ ఉపసర్పంచ్ ఆశారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్, డిసిసి డైరెక్టర్ ఎన్. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రిని తనిఖీచేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



**ఖమ్మం, సెప్టెంబర్ 26 (నినాదం):** ఖమ్మం నగరంలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్ పరిశీలించారు. గురువారం నగర పరిధిలోని బాలాజీనగర్ లోని శ్రీ సాయి నర్సింగ్ హోంను ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్లో వున్న అవుట్ పేషెంట్ విభాగం, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో వున్న పేషంట్లను పలకరించి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో అందించే వైద్య సేవల ధరల వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని తెలిపారు. ఇప్పుడు వున్న వైద్యులు, సిబ్బంది వివరాలు రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన వివరాలతో సరిపోయాయా, లేదా పరిశీలించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ అక్ట్ ప్రకారం నిబంధనలను పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రైవేట్ ఆసువత్రి బాధ్యులు డా. నారాయణ, డా. పద్మావతిలను హెచ్చరించారు.

## ఐలమ్మ నేటి తరం మహిళలకు ఆదర్శం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం):** చాకలి ఐలమ్మ స్ఫూర్తి నేటి మహిళా లోకానికి ఆదర్శం అని, ఆడవారు అంటే అభలలు కాదు ఆది పరశక్తి అని రుజువు చేసిన దీర మహిళా సాకాలి ఐలమ్మ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై ఓబీసీ మోర్చా నాయకులతో కలిసి వినాయక్ నగర్ విగ్రహాల పార్క్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో దొరలు, భూస్వాములు, పెత్తందారులు బడుగు, బలహీన వర్గాల ప్రజలను వెట్టిచాకిరీ చేపిస్తు బానిసలుగా చూస్తున్న రోజుల్లో చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దున్నేవాడిదే భూమి అంటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విస్నూర్ దేశ్ ముఖ్ ను ఎదిరించిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. రాణి రుద్రమ్మ పౌరుషన్నిపాలు పంచుకున్న ఓరుగల్లు ముద్దు బిడ్డ సాకాలి ఐలమ్మ ఆనాడు ఆమె పండించిన పంటను దొర గుండాలు అక్రమంగా తీసుకెళ్తుంటే ఎదురు తిరిగి గుండాలను తరిమి కొట్టిన ఆమె విజయం తెలంగాణలో భూ పోరాటానికి నాంది పలికెల చేసిందన్నారు. ఆడవాళ్లు అంటే వంటింటి కుందేళ్లు అనుకునే సమాజంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్ తెచ్చి యావత్ మహిళా లోకాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో బిజెపి పనిచేస్తుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ లో ఇద్దరే మహిళలు ఖురేషి,వ్యోమిక ఉగ్రస్తావరాలను ద్వాంసం చేసి భారతీయ మహిళా నారీ శక్తి అంటే ఏంటో ప్రపంచానికి నిరూపించారని అన్నారు. నేటి మహిళలు సాకాలి ఐలమ్మ, రాణి రుద్రమ్మ, ఝాన్సీ లక్ష్మి భాయ్ లాంటి వీర వనితల పోరాట స్ఫూర్తితో వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అవరోదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మినారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు స్వామి యాదవ్, గిరి బాబు, నాగరాజు, బుస్సాపూర్ శంకర్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం):** వీరనారి చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి యువ తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ధిక్కార స్వభావాన్ని చాటి చెప్పాయని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతి సందర్భంగా ఆ యోధురాలికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ మట్టిలోనే పోరాటతత్వముందని చెప్పడానికి ఐలమ్మ జీవితమే నిదర్శనమని, వీరనారి చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయి బాబా గౌడ్, మాజి మునిసిపల్ చైర్మన్ పండిత్ పవన్, పిఎసిఎస్ చైర్మన్ కాపెల్లి చిన్న ముత్తెన్న, డిసిసిబి డైరెక్టర్ వాసు, ఆలూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, కౌన్సిలర్ హన్మాండ్లు, పట్టణ యూత్ అధ్యక్షులు విజయ్, నాయకులు జిమ్మి రవి, జితేందర్, సాయినాథ్, ఫాయీమ్ భాయ్, కొట్టాల మోహన్, నారాయణ, చిక్కు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 18లోపు మద్యం షాపుల లైసెన్స్ కోసం దరఖాస్తులు సమర్పించాలి

### ఖమ్మం జిల్లాలో 116 షాపుల కేటాయింపు

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం):** నూతన ఎక్సైజ్ పాలసీ ప్రకారం ఖమ్మం జిల్లాలో 2025-27 సంవత్సరాలకు మద్యం దుకాణాల లైసెన్స్‌ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 116 మద్యం షాపుల కోసం వేలం జరగనుందని, ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 18లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ప్రతి దరఖాస్తుకు రూ.3 లక్షల నాన్ రీఫండబుల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలియజేసారు. ఈ మొత్తం డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలాన్ రూపంలో జిల్లా మద్యపాన నిషేధ అధికారి, ఖమ్మం పేరిట తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు పాన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం స్వయంగా ధృవీకరించిన కాపీలు జత చేయాలని సూచించారు. దరఖాస్తులను ఖమ్మం కొత్త కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న ఎక్సైజ్ స్టేషన్ వద్ద సమర్పించవచ్చని వివరించారు. మద్యం షాపుల కేటాయింపును అక్టోబర్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు ఖమ్మం లోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్ నందు డ్రా ద్వారా నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.

## తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చాకలి ఐలమ్మ

### ఆర్మూర్ బి.అర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం):** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని ఆర్మూర్ బి.అర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేంధర్ అన్నారు. శుక్రవారం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చాకలి ఐలమ్మ 130వ జన్మదినం సందర్భంగా బి.అర్.ఎస్ నిజామాబాదు జిల్లా అధ్యక్షుడు, మాజీ అర్మూర్ శాసన సభ్యులు ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు అర్మూర్ బి.అర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి సూచనల మేరకు ఆర్మూర్ బి.అర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేంధర్ ఆధ్వర్యంలో అర్మూర్ గుండ్ల చెరువు వద్ద ఐలమ్మ విగ్రహహానికి పూలమాలలువేసి ఘనంగా ఐలమ్మ జన్మదినం జరిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు పృథ్వి, సీనియర్ నాయకులు నచ్చు చిన్నారెడ్డి, సత్యం, ఇంద్ర పురం విజయ్, అగు క్రాంతి, మైనార్టీ నాయకులు లతీఫ్, రైమత్ భాయ్, హర్షద్, శ్రీకర్, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికి ఆదర్శం





### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్26:(నినాదం):** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి అందరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు.చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి తీసుకొని వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, కార్పొరేటర్ 43వ డివిజన్ క్లైమేట్, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు బొడ్డు ఉపేందర్, జక్కుల వెంకటరమణ, కనతాల నరసింహారావు, తుపాకుల ఎర్రగొండ స్వామి,గజ్జల్ల వెంకన్న, పడిగల కృష్ణవేణి, కృష్ణారావు, రేగళ్ల సీతారాములు, సత్తెనపల్లి శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు, బాసటి హనుమంతరావు, మాచర్ల వేలాద్రి, మేకల సుగుణ రావు, అమర గాని వెంకటేశ్వర్లు,కూరాకులనాగభూషణం,పేల్లూరి విజయకుమార్,కత్తి నెహ్రూ గౌడ్, దుప్పటి నగేష్, కూరాకుల నాగభూషణం, భూక్య జ్యోతి, మల్లపు సోమరాజు, దుంపటి నగేష్, మాచర్ల వేలాద్రి, బీరెల్లి సీతారాములు, దొనకొండ ముత్తయ్య, వట్టి కోట అప్పారావు, పగిళ్ల బుచ్చిబాబు, ఆరి ప్రసాద్, నెల్లుట్ల వెంకన్న, కాకులారం నరసింహారావు, అధికారులు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

### పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీపీ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26(నినాదం) :** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. శాసన సభ్యులు డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, దన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి తదితరులతో పాటు యావత్ జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, ఐ కే పీ, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీ.పీ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 3.30 గంటల నుండి రాత్రి వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు





### భక్తులకు నిత్య అన్న ప్రసాదం వితరణ

**కల్వకుర్తి, సెప్టెంబర్ 26 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం ఐదవ రోజు కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, దంపతలచే సామూహిక కుంకుమార్చన,వేద పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించారు. సుధాకర్ రావు ధ్యానంతో మహా జ్ఞానాన్ని పొందవచ్చని భక్తులకు అవగాహన కల్పించారు. డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్రర్ రెడ్డి ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆనంతరం దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆనతరం నైవేద్యం సమర్పించడం పెద్ద మంగళహారతి అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఆదే విధంగా సాయంత్రం 6 గంటలకు సత్య సాయి సేవా బృందంచే రుద్రాభిషేకం కార్యక్రమం ఉంటుంది అని,కోలాటాలు, దాండియా మంగళ హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి లు గుండ్ల రేవంత్,డి నితిన్, కోశాధికార్లు,పి గిరిబాబు,సంబ తరుణ్, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల పట్టణ అధ్యక్షులు ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప ఆశీస్సులు పొందారు.

## ప్రేమ పేరుతో మోసపోయిన సాఫ్ట్వేర్ ఉద్యోగి


### పెళ్లి పేరుతో చిత్రహింసలు, హత్యాయత్నం



**మణుగూరు సెప్టెంబర్ 26 (నినాదం):** ప్రేమ పెళ్లి పేరుతో తీవ్రస్థాయిలో మోసపోయిన ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో జరిగింది. శుక్రవారం అక్షర మహిళ మండలి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప పట్టణానికి చెందిన బాధితురాలు తెలిపిన వివరాలు బెంగళూరులో ఉద్యోగం నిర్వహిస్తున్న క్రమంలో, మణుగూరు పట్టణానికి చెందిన మట్ట గణేష్ బెంగళూరులో ఆకస్మికంగా పరిచయమై మూడు సంవత్సరాలు ఒకే దగ్గర కలిసి ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆ తర్వాత హైదరాబాద్ కు వచ్చి షేక్పేట్ లో కలిసి ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆ తర్వాత గణేష్ ప్రవర్తన పై అనుమానం వచ్చిఆరా తీయగా గణేష్ కి మణుగూరులోనే మరో యువతులతో పెళ్లయినట్లు విషయం తెలుసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. గతంలోని వివాహమైనట్లు గణేష్ ని ఆ యువతి నిలదీయడంతో మొదటి వివాహాయువతకి విడాకులు ఇచ్చినట్లు, నిన్నే తిరిగి వివాహం చేసుకుంటానని నమ్మబలికినట్లుఆమె పేర్కొన్నారు. ఆ తర్వాత నా అకౌంట్ నుంచి దబ దఫాలుగా 10 లక్షల రూపాయలు తీసుకున్నట్లు ఆమె పేర్కొంది. పెళ్లి ప్రస్తావన తెచ్చినప్పుడల్లా ఏదో ఒకటి అబద్ధం చెప్తూ నటిస్తూ కాలం గడిపేసాడు అని పేర్కొంది. ఆ తర్వాత ఇద్దరం కలిసి మణుగూరు వాళ్ళ ఇంటికి రావడంతో అతను భార్య అతని తండ్రి దాడికి పాల్పడి నాపై అత్యా ప్రయత్నం చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఆమె పేర్కొన్నారు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఆ యువతికి జరిగిన అన్యాయంపై మణుగూరులో అక్షర మహిళ రేణుక చౌదరి మహిళా సంఘం అండగా నిలబడి ఆమె తరపున పోరాటం నిర్వహిస్తున్నారు. యువతకి న్యాయం జరిగే విధంగా మహిళా సంఘం తరపున పోరాడి ఆమెకు న్యాయం జరిగే వరకు చివరి వరకు యువకుడిని వదిలే ప్రసక్తే లేదని మహిళలు ముక్తకంఠంతో శబ్దం చేశారు. మోసపోయిన సాఫ్ట్వేర్ మహిళకు రేణుక చౌదరి అక్షర మహిళా మహిళలు అండగా నిలవడం ఆమె ఆనందంగా ఉన్నట్లు బాధితురాలు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు పూనెం సరోజ, సీనియర్ నాయకురాలు ఎండి షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డి బోయిన రేణుక, దేరంగుల సుజాత, డాకూరి సౌజన్య, కన్నాపురం శైలజ, బాడిషా పార్వతి దిశ మహిళా మండలి అధ్యక్షురాలు అనిత, సఖి భోగినేని వరలక్ష్మి, బత్తుల సుజాత కవిత శిరీష నరసింహ రోహిణి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే

**నాలుగు కొత్త పోర్టుల వల్ల**
**కార్గో రవాణా పెరుగుతుంది**
**నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు**
**లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పని**
**వైకాపా హయాంలో దెబ్బతిన్న రాష్ట్ర ఇమేజ్**
**త్వరలోనే ఐటీ హబ్‌గా విశాఖపట్టణం**
**అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు**



**అమరావతి,సెప్టెంబర్26(నినాదం):** కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే ఉన్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. కొత్తగా వచ్చే నాలుగు పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుందన్నారు. పోర్టుల నిర్మాణంలో టార్గెట్లు పెట్టుకుని పనిచేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు కూడా వస్తున్నాయి. రవాణాకు ఇన్‌లాండ్ మార్గాలు ఉపయోగించుకుంటాం. ప్రపంచంలో నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పనిచేస్తున్నారు. ఆ రంగంలో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తాం అని వివరించారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వైకాపా పాలనలో పరిశ్రమల యజమానులను బెదిరించి పంపించేశారు. దాంతో పెట్టుబడి దారులకు మన రాష్ట్రంపై నమ్మకం పోయింది. వైకాపా హయాంలో రాష్ట్ర ఇమేజ్‌ను బాగా దెబ్బతీశారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించేందుకు అనేక చర్యలు చేపట్టాం. అన్ని రకాలుగా అండగా ఉంటామని పెట్టుబడి దారులకు నమ్మకం కల్పించాం. త్వరలోనే విశాఖ ఐటీ హబ్‌గా మారుతుంది. విశాఖకు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వస్తున్నాయి. 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. డిమాండ్ మేరకు టెర్మినల్స్, రన్‌వేలు విస్తరిస్తాం. దసరా ఉత్సవాల్లో కోల్‌కతా, మైసూర్ తరహాన విజయవాడను చేర్చాం అని చంద్రబాబు వివరించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మార్గాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే జల వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుందని వెల్లడించారు. ఇది ఉత్పత్తిదారులు, వినియోగదారులతోపాటు- అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్‌లో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు- పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా హైబ్రిడ్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు పెద్దఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్ లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు.. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగైదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్డు నాగరికతకు చిహ్నం. 4,739 కిలోమీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే హైస్పీడ్ రైల్వే కారిడార్‌కూ కేంద్రం అంగీకరించింది' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. హైదరాబాద్- బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు- చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్తున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీ-తో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులు మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హార్బర్లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోందన్నారు. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్‌పోర్ట్‌లు ఆపరేషన్ జరుగుతున్నాయి.. ఇంకొకటి విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్ట్ ఆపరేషన్‌లోకి వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక భూములు, ట్రాఫిక్ పరిస్థితులు చూసి రోడ్లు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. హైవేల విషయంలో దేశంలో రెండో స్థానంలో ఉన్నాం. హైవేల్లో రూ.లక్షన్నర కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. రైల్వే డబుల్ లైన్లను నాలుగు వరుసలుగా మార్చే అవకాశముంది. రైల్వేలో హైదరాబాద్- బెంగళూరు, హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్‌పై చర్చలు జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో రైల్వేలో 145 రకాల పనులు జరుగుతున్నాయి.. మేం వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్ ప్రారంభించాం. దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ అంశాలపై దృష్టి సారించాం. నియోజకవర్గాల్లో జరిగే అభివృద్ధిపై ఎమ్మెల్యేలు దృష్టి పెట్టాలి. లాజిస్టిక్స్‌పై రూ.2.గలక్షల కోట్లు- ఖర్చు పెట్టే అవకాశం ఉంది. కియా కోసం 8 నెలల్లో రిజర్వాయర్ పూర్తి చేసి నీరు ఇచ్చాం. పక్క రాష్ట్రాలకు వెళ్తామన్న అనేక కంపెనీలను ఏపీకి తెచ్చాం. సత్సంబంధాలు ఉంటేనే పరిశ్రమలు వస్తాయి.. బెదిరిస్తే రావు. పరిశ్రమలను ఇక్కడికి తెచ్చేందుకు అనేక కష్టాలు పడ్డాం అని అన్నారు..

# వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కళ్యాణ్

## వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్‌కు రాక



**అమరావతి,సెప్టెంబర్26(నినాదం):** జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు.. ఫీవర్‌తోనే ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు.. ఇతర కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.. అయితే, గత నాలుగు రోజులుగా వైద్యం చేయించుకుంటు-న్నా.. జ్వరం తీవ్రత తగ్గలేదు.. దగ్గు ఎక్కువగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు పవన్ కళ్యాణ్.. వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్ లో వైద్య పరీక్షలు చేయించుకోనున్నారు. అందుకోసం ఈ రోజు మంగళగిరి నుంచి హైదరాబాద్ వెళ్లనున్నారు పవన్ కళ్యాణ్.. కాగా, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజా చిత్రం 'ఓజీ' ఈ నెల 25వ తేదీన అంటే నిన్నే ప్రేక్షకుల ముందుకు రాగా.. బాక్సాఫీస్‌పై దండయాత్ర కొనసాగిస్తోంది. ఓజీ మూవీ ఫస్ట్ డే రికార్డు కలెక్షన్లు నమోదు చేసినట్టు- చెబుతున్నారు.. ఈ మూవీ ఇండియా బాక్సాఫీస్ వద్ద మొత్తం రూ.91 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది అంటు-న్నరాయి ట్రేడ్ వర్గాలు.. బుధవారం ప్రీమియర్స్ తో పాటు- డే1 గురువారం వసూళ్లు కలుపుకుని ఓజీ రూ.91 కోట్ల నెట్ కలెక్ట్ చేసిందంటు-న్నారు.. ఇక, ఈ మూవీ సూపర్ హిట్ అంటూ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు.. అయితే, ఓజీ ఫస్ట్ డే కలెక్షన్స్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..

# బ్రహ్మోత్సవాల్లో గద్వాల పంచెలు

## ఏటా ఆనవాయితీగా సమర్పిస్తున్న నేతన్నలు

**తిరుమల, సెప్టెంబర్26(నినాదం):** శ్రీవేంకటేశ్వర స్వామి వార్లకు మొదటి రోజు కట్టే పంచెలను చేనేత కార్మికులు సమర్పిస్తారు. నెల రోజులపాటు నియమనిష్టలతో నేసిన పంచెల్ని వేంకటేశ్వర స్వామి వార్లకు కట్టించే సాంప్రదాయాన్ని గద్వాల రాజులు 350 ఏళ్ల క్రితం కొనసాగిస్తే, వారి వారసులు నేటికీ గద్వాల చేనేత కార్మికులతో పంచెలు నేయించి తిరుమల తిరుమల తిరుపతి దేవస్థానమునకు సమర్పిసున్నారు. ఈ పంచెల్ని కట్టిన తర్వాత అర్చకులు స్వామి చెవిలో మూడు సార్లు ' గద్వాల ఏరువాడ జోడు పంచెలు వచ్చాయి ' అని చెపుతారు , ఆ తరువాత స్వామికి గద్వాల సంస్థానము వారితో హారతి ఇప్పించడము ఒక సాంప్రదాయముగా వస్తున్నది. నడిగడ్డగా పిలిచే గద్వాల ప్రాంతము కృష్ణా , తుంగభద్ర నదుల మధ్యలో ఉండటము వలన ఏరువాడగా, రెండు పంచెలు కాబట్టి జోడు అనే పదము వచ్చినదని చేనేత కార్మికులు చెప్పుతారు. వీటిని నేయడానికి నాణ్యమైన పట్టును, మిగితా భాగము నూలును వాడతారు . దీనికి అనుగుణముగా పంచెల అంచులకు ఎక్కువ భాగం ఎరుపు, ఆ పైన ఆకుపచ్చ , బంగారు వర్ణముల పట్టు వాడతారు. ఈ పంచెలు ఒక్కొకటి పది మీటర్ల పొడవు, రెండున్నర మీటర్ల వెడల్పుతో నేస్తారు.

# శక్తిపూజకు మూలం శరన్నవరాత్రి

## ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆచారం

**విజయవాడ, సెప్టెంబర్26(నినాదం):** ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది.దసరా నవరాత్రి వేడుకలను దేశం నలుమూలలా ఒక్కో ప్రాంతంలో ఒక్కో రీతిలో జరుపుకొంటారు. దేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో దసరా వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరుగుతాయి. పశ్చిమబెంగాల్, ఒడిశా, అసోం రాష్ట్రాల్లో ఊరూరా దేదీప్యమానమైన అలంకరణలతో దేవీ మండపాలు పెద్దసంఖ్యలో కనిపిస్తాయి. సప్తమి, అష్టమి, నవమి తిథులలో బెంగాలీలు దుర్గామాతకు విశేష పూజలు చేస్తారు.దశమినాడు కాళీమాతను పూజిస్తారు. కోల్‌కతాలో కొలువుతీర్చిన దేవీవిగ్రహాలను నవరాత్రుల చివరిరోజున హుగ్లీ నదిలో నిమజ్జనం చేస్తారు. అదేరోజున కుమారీపూజ చేస్తారు. ఒడిశాలో ఊరూరా వాడవాడలా దుర్గా మండపాలను ఏర్పాటు చేసి, తొమ్మిదిరోజులూ పూజలు నిర్వహిస్తారు. విజయదశమి రోజున విజయదుర్గను ఆరాధిస్తే అపజయాలు ఉండవని ఒడిశా ప్రజల విశ్వాసం.ఒడియా మహిళలు నవరాత్రుల సందర్భంగా మానికలో వడ్లు నింపి, ఆ మానికను లక్ష్మీదేవిలా భావించి పూజిస్తారు. విజయదశమి రోజునే శ్రీరాముడు రావణుడిని వధించాడని విశ్వసిస్తారు. రావణవధకు ప్రతీకగా విశాలమైన కూడళ్లలో, మైదానాల్లో భారీ పరిమాణంలోని రావణుడి దిష్టిబొమ్మలను ఏర్పాటు చేసి, బాణసంచాతో కాలుస్తారు. చాలాసేపు కాలుతూ ఉండే రావణకాష్టాన్ని తిలకించడానికి కూడళ్లలో, మైదానాల్లో జనాలు పెద్దసంఖ్యలో గుమిగూడతారు. విజయదశమి తర్వాత వచ్చే పున్నమి వరకు ఒడిశాలో మహిళలు 'జొహ్ని ఉసా' వేడుకలను జరుపుకొంటారు. గౌరీదేవిని ఆరాధిస్తూ జరిపే ఈ వేడుకలో తెలంగాణలోని 'బతుకమ్మ పండుగ' వేడుకలను పోలి ఉంటాయి. గుజరాత్‌లో దసరా వేడుకల సందర్భంగా ప్రధానంగా పార్వతీదేవిని ఆరాధిస్తారు. ఇంటింటా శక్తిపూజ చేయడం గుజరాతీల ఆచారం. ఇంటి గోడలపై శ్రీచక్రం, త్రిశూలం, శక్తి ఆయుధం చిత్రాలను పసుపుతో చిత్రించి, అలంకరిస్తారు.సమీపంలోని పొలం నుంచి తీసుకు వచ్చిన మట్టితో వేదిక ఏర్పాటు చేసి, దానిపై గోధుమలు, బార్లీ గింజలను చల్లి, దానిపై నీటితో నింపిన మట్టి కుండను పెట్టి, అందులో పోకచెక్క లేదా రాగి లేదా వెండి నాణేన్ని వేస్తారు. ఆ మట్టికుండనే దేవీ ప్రతిరూపంగా భావించి పూజిస్తారు. అష్టమి రోజున హోమం చేసి, దశమి రోజున నిమజ్జనం చేస్తారు.దశమి తర్వాత వచ్చే పున్నమి వరకు జరిగే 'గర్భా' వేడుకల్లో మహిళలు నృత్యగానాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొంటారు.

# ఆందోళన విరమించిన ఏయూ విద్యార్థులు

**విశాఖపట్నం, సెప్టెంబర్26(నినాదం):** ఏయూ విద్యార్థులు నిరసన విరమించారు. జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా కోపరేటివ్ సొసైటీ అధికారిణి త్రివేణి వర్సిటీకి వచ్చారు. కేజీహెచ్ సూపరింటెండెంట్, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, మరొక వైద్య నిపుణుడితో కలిసి కమిటీ- వేస్తున్నట్లు- చెప్పారు. దసరా సెలవులు పూర్తయ్యేలోగా డిస్పెన్సరీకి సంబంధించి అన్నీ పూర్తి స్థాయిలో సమకూర్చేందుకు అంగీకరించారు. విద్యార్థులు 10 డిమాండ్లు తమ ముందుంచారని, వాటిని పరిశీలించి దసరా సెలవులు పూర్తయ్యేలోపు పరిష్కరిస్తామని వీసీ హామీ ఇచ్చారు. ఏయూలోని శాతవాహన వసతిగృహంలో ఉంటున్న విద్యార్థి మణికంఠ గురువారం మృతిచెందిన విషయం తెలిసిందే. ఏయూ డిస్పెన్సరీ విభాగంలో సరైన సౌకర్యాలు లేక మృతి చెందాడని నినాదాలు చేస్తూ గత రెండు రోజులుగా ఆందోళన చేపట్టారు. పోలీసులను వెనక్కి పంపాలని.. మృతుడి కుటుంబానికి రూ.కోటి పరిహారం అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం అక్కడికి వచ్చిన వీసీకి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థుల మధ్య తోపులాట చోటు-చేసుకుంది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మతో తొలిగా ఉత్సవాలు**
**మొదలైనట్లు ఆచారం**
**మాడవీధుల్లో కనువిందు**
**చేయనున్న వాహనసేవలు**
**రోజుకో సేవలో**
**విహరించనున్న స్వామివారు**
**చక్రస్నానంతో**
**ముగియనున్న ఉత్సవాలు**





**తిరుమల,సెప్టెంబర్26(నినాదం):** తిరుమలేశుని ఆలయంలో నిత్యకళ్యాణం-పచ్చతోరణంగా జరిగే బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. ఈ నెల 23నుంచి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగబోతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాన్ని సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడే జరిపించినట్లు భవిష్యోత్తర పురాణం పేర్కొంటోంది. బ్రహ్మదేవుడు స్వయంగా ఆరంభించిన ఉత్సవాలు కావటంతో, ఇవి 'బ్రహ్మోత్సవాలు' అయ్యాయని అంటారు. మరో వ్యాఖ్యానం ప్రకారమైతే- నవాహ్నిక దీక్షతో, నవబ్రహ్మలు తొమ్మిది రోజులు జరిపించే ఉత్సవాలు కాబట్టి ఇవి 'బ్రహ్మోత్సవాలు' అని కూడా అంటారు. తిరుమలలో జరిగే మిగిలిన ఉత్సవాలతో పోలిస్తే, ఇవి చాలా పెద్దయెత్తున జరిగేవి కాబట్టి వీటిని 'బ్రహ్మోత్సవాలు' అంటారనీ ఇంకొందరి భావన. ఈ ఉత్సవాలన్నీ పరబ్రహ్మస్వరూపుడైన శ్రీవారికి చేసే గొప్ప ఉత్సవాలు కాబట్టి వీటిని 'బ్రహ్మోత్సవాలు' అంటున్నారని మరికొందరి భావన. బ్రహ్మోత్సవాలు తొలిరోజున జరిగే 'ధ్వజారోహణం'తో మొదలవుతాయి. ఈ క్రమంలో మంగళవారం ఉదయం స్వామివారికి సుప్రభాత, తోమాలసేవలు జరిగాక శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామికి ఏకాంతంగా తిరుమంజన ప్రక్రియ చేసి, నైవేద్యం సమర్పిస్తారు. ఆలయసన్నిధిలోని ధ్వజస్తంభంమీద పతాకావిష్కరణ చేస్తారు. స్వామివారి వాహనం గరుడుడు కాబట్టి, ఒక కొత్త వస్త్రంమీద గరుడుడి బొమ్మ చిత్రీకరించి సిద్ధంగా ఉంచుతారు. దీన్ని 'గరుడధ్వజపటం' అంటారు. దీన్ని ధ్వజస్తంభంమీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేస్తారు. గరుడధ్వజపటాన్ని ఊరేగించి, ధ్వజస్తంభం వద్దకు తెచ్చి, ఉత్సవ మూర్తులైన భోగ శ్రీనివాసుడు, శ్రీదేవి, భూదేవిల సమక్షంలో- గోధూళి లగ్నమైన మీనలగ్నంలో కొడితాడుకు కట్టి పైకి చేరుస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే గరుడ పతాకమే- సకల దేవతలకు స్వామివారి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రం. అష్టదిక్పాలకులు, భూత, ప్రేత, యక్ష, రాక్షస, గంధర్వగణాలకూ ఇదే ఆహ్వానం. ఈ ఆహ్వానం అంది విచ్చేసిన దేవ, రాక్షసగణాలకు, వారివారి నిర్ణీత స్థలాలను కేటాయించి, పద్ధతి ప్రకారం, వారి నియమాల ప్రకారం నైవేద్యం రూపంలో బలిని సమర్పిస్తారు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆరంభమవుతాయి. ధ్వజారోహణం తర్వాత, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామిని పుష్పమాలాలంకృతుల్ని చేసి, వాహన మంటపంలో ఉన్న పెద్ద శేష వాహనంపై ఊరేగిస్తారు. అనంతరం ఉత్సవమూర్తులను రంగనాయక మంటపంలో విశ్రమింపజేస్తారు. స్వామి శేషతల్పశాయి. ఆయన కొలువున్న కొండ- శేషాద్రి. అందుకే ఏడు తలలున్న పెద్ద శేషవాహనంపై స్వామివారి ఊరేగింపు బ్రహ్మోత్సవాలలో అతి ప్రధానమైనదిగా పరిగణిస్తారు. మొదట్లో ఈ పెద్ద శేషవాహనాన్ని తొమ్మిదోరోజు ఉదయంపూటనే ఊరేగింపునకు వినియోగించేవారు. పెద్ద శేషవాహనాన్ని ఆదిశేషుడికి ప్రతీకగా భావిస్తే, చిన్న శేషవాహనాన్ని 'వాసుకి'కి ప్రతీకగా పరిగణించటం కద్దు. రోజూ సాయంత్రం వేళలో స్వామివారిని హంస వాహనంమీద వూరేగిస్తారు. ఈ హంసవాహనం మీద స్వామి, విద్యాలక్ష్మిగా వూరేగటం విశేషం. మూడోరోజు ఉదయం శ్రీవారికి సింహ వాహనసేవ జరుగుతుంది. ఆ సమయంలో స్వామివారు వజ్రఖచిత కిరీటంతో, సకల ఆభరణాలతో అలంకృతమయి ఉంటారు. జంతుజాలానికి రాజైన సింహాన్ని మృగత్వానికి ప్రతీకగా భావిస్తారు. ప్రతిమనిషి తనలోని మృగత్వాన్ని సంపూర్ణంగా అణచి ఉంచాలనీ తలపైన ఆదిదేవుడిని ధరించాలనీ చెప్పే ప్రతీకగా ఈ సింహవాహనంపై స్వామివారు ఊరేగుతారని భక్తులు భావిస్తారు. ఆరోజు రాత్రి స్వామివారు తన ఉభయ దేవేరులతో కలిసి, అచ్చమైన భోగశ్రీనివాసునిగా ముత్యాలపందిరి వాహనంపై తిరువీధులలో ఊరేగుతారు. నాలుగోరోజు ఉదయం, స్వామివారు తన కల్పవృక్ష వాహనంలో భక్తులకు దర్శనం ఇస్తారు. కామితార్థ ప్రదాయినిగా కల్పవృక్షానికి మన పురాణ, ఇతిహాసాలలో ఓ విశిష్ట స్థానం ఉంది. ఆ కల్పవృక్షాన్ని సైతం తన వాహనం చేసుకోగలిగిన శ్రీవారు భక్తుల కొంగు బంగారమన్నది వేరుగా చెప్పేదేముంది! ఆరోజు సాయంత్రం, సర్వభూపాల వాహనంమీద స్వామివారి వూరేగింపు, భక్తులకు కనులవిందుగా సాగుతుంది. బ్రహ్మోత్సవాలలో అయిదోరోజున, స్వామివారు మోహినీ అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ అవతార వూరేగింపు విధానానికి ఓ ప్రత్యేకత ఉంది. మిగిలిన అన్ని వాహనసేవలూ స్వామివారి ఆలయంలోని వాహన మండపంలో ఆరంభమైతే, మోహినీ అవతార వూరేగింపు శ్రీవారి ఆలయంనుంచే పల్లకీపై ఆరంభమవుతుంది. మోహినీ అవతారంలో ఉన్న స్వామి వజ్రాలు, రత్నాలు పొదిగిన హారాన్ని ధరించి, తన కుడిచేతితో చిలుకను పట్టుకొని ఉంటారు. ఈ హారాన్నీ, చిలుకనూ స్వామివారి భక్తురాలైన శ్రీవిల్లి పుత్తూరు ఆండాళ్ (గోదాదేవి) నుంచి తెచ్చినట్లుగా చెప్తారు.స్వామివారి ప్రధాన వాహనం గరుడుడు. అయిదోరోజు రాత్రి జరిగే ఈ సేవకు ఒక ప్రత్యేకత ఉంది. ఏడాదిలో అన్నిరోజులూ ధ్రువబేరానికి అలంకరించే మకరకంఠి, లక్ష్మీహారం, సహస్రనామ మాలలను గరుడవాహన సేవ రోజున మాత్రం ఉత్సవమూర్తి మలయప్పస్వామికి అలంకరింపజేస్తారు. అలాగే ఈరోజునే, శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి సమర్పించే నూతన వస్త్రాలను స్వామివారు స్వీకరిస్తారు. గరుడ వాహనసేవలో స్వామి సరసన దేవేరులు ఉండరు. ఆరోజు ఉదయం, హనుమద్వాహనసేవ జరుగుతుంది. హనుమంతుడు, శ్రీరాముని నమ్మినబంటు. త్రేతాయుగంలో తనకు అపార సేవలందించిన ఆ భక్తుడిని తాను మర్చిపోలేదంటూ, ఆ బంటుకు మళ్ళీ తన సేవాభాగ్యం కలిగించే దివ్య దృశ్యం ఇది. తాను సైతం ఆ మహావిష్ణువు స్వరూపమేనని భక్తులకు స్వామి తెలియజేసే మధుర సన్నివేశమది. ఆరో రోజు రాత్రివేళలో- స్వామివారు గజ వాహనం మీద తిరువీధులలో మెరిసి భక్తులను మురిపిస్తారు. శ్రీమద్భాగవతంలోని గజేంద్రమోక్ష ఘట్టాన్ని తలపింపజేస్తూ సాగే వూరేగింపు ఇది. ఆపదలో ఉన్న భక్తులను ఆదుకోవటానికి తానెప్పుడూ సిద్ధమేనని అలనాడు 'సిరికింజెప్పక, శంఖుచక్ర యుగమున్ చేదోయి సంధింపక' వచ్చినా, నేడు భక్తజనుల మొరల్ని వినేందుకు సర్వాలంకారభూషితుడనై వస్తున్నాననీ విశదపరిచే ఘట్టం- ఏడోరోజు ఉదయం- మలయప్పస్వామి సూర్యప్రభ వాహనంలో ఊరేగుతారు. అదేరోజు సాయంత్రం చంద్రప్రభ వాహనంమీద స్వామి రావటంతో, దివారాత్రాలకు తానే అధినేతనని ప్రకటించినట్లు భక్తులు భావిస్తారు. చంద్రప్రభ వాహనంమీద వచ్చే స్వామి, చంద్రప్రభలకు ప్రతీకలైన తెలుపు వస్త్రాలు, తెల్లని పుష్పాలు, మాలలు ధరించటం విశేషం. ఎనిమిదోరోజు జరిగే రథోత్సవానికి హాజరయ్యేంత భక్తజనం మరేరోజునా కానరారు. భక్తులు ప్రత్యక్షంగా పాలుపంచుకోగలిగే స్వామివారి వాహన సేవ అదే మరి. ఇక రథం విషయానికొస్తే... దానికి సారథి దారుకుడు. సైబ్యం, సుగ్రీవం, మేఘపుష్పం, వాలహకం రథానికి పూన్చిన గుర్రాలు. సకల దేవతా మూర్తులతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆ రథాన్ని అధిరోహించిన మలయప్పస్వామి తిరు వీధుల్లో ఊరేగి భక్తులను పరవశింపజేస్తారు. బ్రహ్మోత్సవాలలో చివరిరోజైన తొమ్మిదోనాడు, స్వామివారికి చక్రత్తాళ్వార్ రూపంలో చక్రస్నానం చేయిస్తారు. ముందుగా వరాహస్వామి ఆలయ ఆవరణలో శ్రీదేవి, భూదేవితో సహా అభిషేకసేవలు జరిపిస్తారు. ఆ తర్వాత సుదర్శన చక్రానికి స్వామి పుష్కరిణిలో పుణ్యస్నానం చేయిస్తారు. ఇదే 'చక్రస్నాన ఉత్సవం'. చక్రస్నానం జరిగే సమయంలో స్వామి పుష్కరిణిలో స్నానాలు చేస్తే పాపాలు నశిస్తాయని భక్తుల విశ్వాసం. చక్రస్నానాలు అయిన తర్వాత ఆరోజు సాయంత్రం శ్రీవారి ఆలయ ధ్వజ స్తంభం మీద ఆరోహణ చేసిన గరుడ పతాకాన్ని అవరోహణం చేస్తారు. ఈ అవరోహణంతో బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన సకల దేవతలకూ వీడ్కోలు పలికినట్లే. బ్రహ్మోత్సవాలు సైతం మంగళపూర్వకంగా పరిసమాప్తి చెందినట్లు లెక్క. మళ్ళీ బ్రహ్మోత్సవాలు సరిగ్గా సంవత్సరం తర్వాతే జరుగుతాయి.

# బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికే సిగ్గు పడుతున్నాం

**స్పీకర్ ఎందుకు వారించలేకపోయారో**
**మాజీ సిఎం, నటుడు చిరంజీవిని**
**అవమానించినా లెక్కలేదా**
**మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం**



**అమరావతి, సెప్టెంబర్26(నినాదం):** అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలు వినటానికి సిగ్గుపడుతున్నాం అని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. బాలయ్య అసెంబ్లీలో మామూలుగా ఉన్నాడా? అని ప్రశ్నించారు. మాజీ సీఎం వైఎస్ జగన్, చిత్ర పరిశ్రమలో ముఖ్య హీరో చిరంజీవిని అవమానించడం సరికాదని మండిపడ్డారు. మండలి చైర్‌లో ఒక దళితుడు కూర్చున్నాడని అవమానించాలని చూస్తున్నారన్నారు. రాజ్యాంగంలో ప్రతీ ఒక్కరికీ ప్రతిపాదించిన హక్కులు కాపాడాలని, కానీ చట్టసభల్లో ఇలా జరగటం దురదృష్టకరం అని మండలి విపక్షనేత బొత్స పేర్కొన్నారు. సభలో నారా లోకేష్ మమ్మల్ని ఎవరేం పీకుతారు అన్నారు. వాళ్ళ వ్యవహారశైలి అలాగే ఉంది. మాజీ ముఖ్యమంత్రి అన్నా గౌరవం లేదు, సినీ పరిశ్రమకు చెందిన మాజీ కేంద్ర మంత్రి అన్న గౌరవం లేదు. బాలకృష్ణ పెద్ద పూడింగి అనుకుంటున్నారు. ఏం చూసి మీ అహంభావం. వాళ్ళ పార్టీ నుంచి ఇంతవరకు వివరణ లేదు. స్పీకర్ చాలా పెద్ద మాటలు మాట్లాడుతాడు.. ఎందుకు స్పందించలేదు. ఒక మాజీ సీఎం, చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తిని అవమానిస్తే పట్టించుకోరా?. మేం కేవలం సభా సంప్రదాయాల గురించి మాట్లాడుతున్నాం. చిరంజీవికి అవమానిస్తే జనసేన ఎందుకు స్పందించలేదనేది మాకు అనవసరం, వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని బొత్స అన్నారు. శాసనసభ, మండలిని ఏ ప్రభుత్వం కూడా స్వప్రయోజనాల కోసం చూడలేదు. చంద్రబాబు నాయకత్వంలో ఉభయ సభలను తమ జేబు సంస్థగా చూస్తున్నారు. మండలి సభ్యులకు రాజ్యాంగ పరంగా వచ్చే హక్కులు ఇవ్వటం లేదు. మండలి చైర్మన్ కు కూడా ప్రోటోకాల్ కూడా ఇవ్వటం లేదు. మండలిలో ఇదే అంశంపై ప్రశ్నిస్తే సమాధానం లేదు. నిన్న అసెంబ్లీ సముదాయంలో ఒక బిల్డింగ్ ప్రారంభించారు. ఆ శిలాఫలకాల మీద వాళ్లకు సంబంధించిన ముఖ్యుల పేర్లు వేయించారు, ఎక్కడా చైర్మన్ పేరు లేదు. వీరికి రాజ్యాంగ వ్యవస్థల మీద గౌరవం లేదు. తిరుపతిలో జరిగిన మహిళా సదస్సుకు లోక్ సభ స్పీకర్ వచ్చారు. ఆ కార్యక్రమానికి స్పీకర్, డిప్యూటీ- స్పీకర్, కౌన్సిల్ డిప్యూటీ- స్పీకర్ లకు ఆహ్వానించారు. కనీసం సంప్రదాయం ప్రకారం అయినా గౌరవించాలి. జీవో 59 ప్రకారం మండలి చైర్మన్ ను ఆహ్వానించాలి. ప్రయారిటీ- ఆఫ్ ఆర్డర్ ప్రకారం రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాస్తున్నారు. ఇది జేబు సంస్థా లేక టీ-డీపీ ఆఫీసా. అసెంబ్లీని రాజకీయాలకు వాడుకోవటాన్ని ఖండిస్తున్నాం. సభ్యులకు పెట్టిన క్రీడా పోటీ-ల్లో కూడా చైర్మన్ ను గౌరవించలేదు. దీనికి ఎవరు బాధ్యులు అని సీఎం సమాధానం చెప్పాలి. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. దేవాలయం లాంటి ప్రాంగణాన్ని కాపాడుకోవాలి. ప్రభుత్వం సమాధానం చెప్పే వరకు నిరసనలు కొనసాగుతాయని బొత్సహెచ్చరించారు.

# ఉల్లి దండతో షర్మిల యాత్ర

**సిఎం చంద్రబాబును కలిసేందుకు యత్నం**
**అడ్డుకున్న పోలీసులు**



**విజయవాడ, సెప్టెంబర్26(నినాదం):** రైతు సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబును కలసి వినతిపత్రం అందజేస్తానని బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. మధ్యాహ్నం విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో 'రైతన్నకు అండగా కాంగ్రెస్' కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎంను కలిసేందుకు ఏపీ కాంగ్రెస్ కార్యాలయం నుంచి వైఎస్ షర్మిల బయదేరారు. మెడలో ఉల్లిపాయల మాల వేసుకుని ట్రాక్టర్ ఎక్కారు. ట్రాక్టర్‌తోనే రోడ్డు మీదకు వెళ్లే ప్రయత్నం చేయగా.. అనుమతి లేదంటూ పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. రైతుల గురించి ఎవరూ ఏపీలో మాట్లాడటం లేదు. ఒకప్పుడు రైతు గురించి వైఎస్ రాజశేఖర రెడ్డి పట్టించుకున్నారు. రాజశేఖర రెడ్డి రైతులకు రుణమాఫీ చేశారు. రైతులు ఆత్మహత్యల విషయంలో ఏపీ 3వ స్థానంలో ఉంది. ఏపీలో రైతుకు అసలు భరోసానే లేదు. మాటలే చెపుతున్నారు కానీ ఏమీ చేయడం లేదు. మిర్చి, పొగాకు, జొన్న, పత్తి రైతులకు గిట్టు-బాటు- ధర రావడం లేదు. ఉల్లిపాయకు 1200 రూపాయలు ఇస్తామన్నారు, 400 కూడా మార్కెట్ ధర రావడం లేదు. ఉల్లి పంట పారబోసుకుంటు-న్నారు. అసెంబ్లీకి వెళ్ళకుండా, సీఎం చంద్రబాబును కలవకుండా మమ్మల్ని అడ్డుకోవడానికి పోలీసులను మోహరించారు. చంద్రబాబుకు మెమొరాండం ఇవ్వాలి. పోలీసులు ఓవరాక్షన్ చేసి అడ్డుకోవద్దు. యూరియా కూడా తెచ్చుకునే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు.

# కోస్తాంధ్రకు వాయుగుండం

**విశాఖపట్నం,సెప్టెంబర్26(నినాదం):** వాయవ్య, మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. పశ్చిమ దిశగా కదిలి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. శనివారం ఉదయానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశం ఉన్నట్లు- చెప్పారు. దీని ప్రభావంతో రానున్న ఐదు రోజుల్లో ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు రానున్న 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. అల్లూరి, కాకినాడ, పశ్చిమగోదావరి, కోనసీమ, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వాయుగుండం ప్రభావంతో కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. ఐదు రోజుల పాటు- మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కృష్ణపట్నం ఓడరేవు మినహా మిగతా అన్ని ఓడరేవుల్లోనూ మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# అనంత వర్సిటీలో అక్రమాలపై కమిటీ

**అమరావతి,సెప్టెంబర్26(నినాదం):** అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ- వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు. వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. గురువారం ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నట్లు- తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి తనకు అప్పగించారని పేర్కొన్నారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు.

# రాజకీయ విలువలు లేని నేతలు !

సంపాదకీయం

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండి కేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియక పోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్దాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకో వడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరిగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్దాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహాయింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్ధత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బిఆర్‌ఎస్‌లో చేరగా దానిని బిఆర్‌ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్దాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్ధత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిన వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్ధాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు నిలదీయడం అలవాటు చేసుకోవాలి.

# విమర్శలతో పాపాలను కడక్కోలేరు

## ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్

హైదరాబాద్ : బిఆర్‌ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్‌ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్‌ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడిరది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగుండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్‌ఎస్ నేతలు తెలుసుకోవాలి. కవత పార్టీ నుంచి వెళ్లడానికి, ఆమె చేస్తున్న విమర్శలకు ముందు సమాధానం చెప్పాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.

# ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ

## ఎగవేత దారుల్లో కనిపించని భయం సామాన్య ఖాతాదారులే బలిపశువులు

ముంబయి, నినాదం:

పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. కొన్ని కేసుల్లో రుణగ్రహీతలను వదిలి బ్యాక్ అధికారులను బాధ్యులను చేస్తున్నారు.అక్రమ రుణాలకు సహకరించిన బ్యాంక్ అధికారులు మాత్రం ఊచలు లెక్కిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టే ఉపాయాలు ఆలోచించడం లేదు. తాజాగా బ్యాంకుల్లో దోపిడీ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాకట్టు బంగారాన్ని మాయం చేస్తున్నారు. నకిలీ బంగారంతో రుణాలు ఇప్పిస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదను మార్చేస్తున్నారు. ఇవి కొత్త తరహా మోసాలు బయట పడుతున్నాయి. సామాన్యుల రుణాల విషయంలో ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకులు పెద్దల విషయంలో మిన్నకుంటున్నారు. ఇకపోతే ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తమని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు పాత బకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండి బకాయిదారుల పేర్లను వెల్లడిరచాలని గతంలో సుప్రీం ఆదేశించినా ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండి బకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాభై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ ప్రతినిధి ఒకరు వెల్లడిరచారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించకపోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. తాజాగా మరో 20 శాతం పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నష్టాలను తట్టుకోవడానికి బ్యాంకులకు సరిపడ మూలధనం అవసరం ఉంటుంది.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పర్యాటక అభివృద్ధి

## ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా

**తెలంగాణ రాష్ట్రం బలమైన పునాదులు గల చరిత్ర సంస్కృతి కలిగిన రాష్ట్రం. సుమారు 2000 సంవత్సరాల నాటి పూర్వ చరిత్ర సాంస్కృతి వారసత్వ సంపదల గల రాష్ట్రం. ఏ ప్రాంతమైన దాని అభివృద్ధి చరిత్ర సాంస్కృతిక అంశాలు మాత్రమే కాకుండా భౌగోళిక అంశాలు కూడా ఆధారపడి ఉంటాయి. పర్యాటక అభివృద్ధికి రవాణా సౌకర్యాలు మాత్రమే కాకుండా ఇటీవల అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం కూడా పర్యాటక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పర్యాటక అభివృద్ధి ఎంతగానో దోహద పడింది. తెలంగాణ రాష్ట్రంలో భౌగోళికంగా చారిత్రకంగా పేరు ఎన్నిక గల వివిధ రకాల పర్వతాలు కొండలు, వన్యప్రాణులు అడవులు, కోటలు దేవాలయాలతో సహా వివిధ ప్రకృతి సౌందర్య దృశ్యాలు చారిత్రక ప్రదేశాలు ఉన్నాయి.**



ఈ ప్రాంతం గొప్ప చరిత్ర శిల్పకళ సంస్కృతి వారసత్వానికి ప్రసిద్ధి చెందింది. భారత్లో ఒక ఉన్నతమైన పర్యాటక కేంద్రంగా ఏర్పడడానికి అవసరమైన అన్ని అర్హతలు తెలంగాణ రాష్ట్రానికి ఉన్నాయి. వాతావరణం ఎక్కువగా ఉష్ణ మండలం పొడిగా ఉంటుంది. వర్షాకాలం జూన్ నుండి సెప్టెంబర్ వరకు ఉంటుంది. నవంబర్ నుండి జనవరి వరకు పర్యాటకు అనుకూలమైన సమయం. ఇప్పటివరకు సాంప్రదాయక చారిత్రక మత సాంస్కృతి ప్రదేశాలకే పర్యాటకులు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ తరహా పర్యాటకం ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఇటీవల కాలంలో ప్రభుత్వం మారుతున్న కాలానుగుణంగా ఏకో టూరిజం టూరిజం, హాలిడే టూరిజం, హెల్త్ టూరిజం, మొదలైన వాటికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఈ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. తెలంగాణలో పర్యాటక రంగం పెద్ద ఎత్తున విదేశీ స్వదేశీ పర్యాటకులను రాష్ట్రానికి ఆకర్షించేందుకు ఎంతగానో కృషి చేస్తుంది. తెలంగాణలో జిల్లాల వారీగా పర్యాటక ప్రవేశాలు.

అదిలాబాద్: అదిలాబాద్ జిల్లాకు ఉత్తరాన మహారాష్ట్ర చందా జిల్లాలు తూర్పున చందా జిల్లా దక్షిణాన కరీంనగర్ నిజామాబాద్ పశ్చిమాన నాందేడ్ జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి. బీజాపూర్ పాలకోడిన అదిరిషా పేరు మీదనే ఆదిలాబాద్కు ఆ పేరు వచ్చింది. ఈ జిల్లాను మౌర్యులు శాతవాహనులు కళ్యాణ చాళుక్యులు మొగలు తదితరులు పాలించారు. ఈ ఆదిలాబాద్ జిల్లాలో కుంతల జలపాతం ప్రసిద్ధి చెందిన ప్రాంతం ఇది అదిలాబాదు నుండి 22 కిలోమీటర్ల దూరంలో గలదు. ఇది రాష్ట్రం ఎత్తైన జలపాతం మీద 45 మీటర్ల ఎత్తు నుండి కిందకు దూకుతూ ఈ సుందర దృశ్యం అందర్నీ ఆకర్షిస్తుంది.

పొచ్చర జలపాతం: ఈ జలపాతం అదిలాబాద్ పట్టణానికి దగ్గరగా ఉంటుంది. ఇక్కడ గోదావరి సన్నటిపాయగా సాహ్యాద్రి శ్రేణిలో నుంచి ప్రవహించి గోదావరిలో కలుస్తుంది. ఇవి 26 నుంచి జాలువారి మనోహర దృశ్యాన్ని కలగజేస్తుంది.

భద్రాచలం: ఇక్కడ సీతారామ చంద్ర స్వామి దేవాలయాన్ని 17 వ శతాబ్దంలో నాటి తాసిల్దార్ భక్త రామదాసు గా పేరుగాంచిన కంచర్ల గోపన్న నిర్మించాడు. ఈ దేవాలయం గోదావరి నది ఒడ్డున భద్రగిరి కొండపై ఉంది ఇక్కడ సీతారామస్వామి కళ్యాణోత్సవం పట్టాభిషేకానికి వైకుంఠ ఏకాదశి భక్తులు వేల సంఖ్యలో వస్తారు.

కిన్నెరసాని అభయ అరణ్యం: ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి 21 కిలోమీటర్ల దూరం జింకలకు ప్రసిద్ధి. ఈ అభయారణ్యం 635 కిలోమీటర్లు విస్తరించి ఉంది. దండకాయంలో భాగంగా ఉంది ఇక్కడ ఆకురాల్చి అడవులు పచ్చికబొమ్మలు పొడుటకు అడవులు పొడవైన వెదురు వృక్షాలు ఉన్నాయి. ఇక్కడ చిరుత సింకర సాంబార్ అడవి ఎలుగుబంట్లు నల్లపూరి మొదలైన జంతువులు ఉన్నాయి.


హైదరాబాద్: రాష్ట్ర రాజధాని నగరం జిల్లాల వారిగా చూస్తే చిన్నది జనాభాపరంగా పెద్దది హైదరాబాద్ జిల్లాగా 1948లో ఏర్పడింది. పోలీస్ చర్య తర్వాత అత్రాయ బల్ల భగత్ జిల్లాలను కలిపి ఏర్పాటు చేశారు. 1978లో హైదరాబాద్ పట్టణ గ్రామీణంగా విడిపోయింది. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాగా ఉంది. ఈ నగరాన్ని ముత్యాల నగరంగా పిలుస్తారు. ఇక్కడ వజ్రాలు వైడూర్యాలు, సహజ ముత్యాలు రాశులుగా పోసి అమ్మేవారు అని ప్రసిద్ధి. ఈ నగరం దేశంలో ఐదవ అతిపెద్ద నగరం. ఎన్నెన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలకు ఇక్కడ ఉన్నతమైన చారిత్రక సాంస్కృతిక వారసత్వ సంపద మసీదులకు దేవాలయాలకు చారిత్రక కట్టడాలకు ప్రసిద్ధి. 400 సంవత్సరాలకుపైగా చరిత్రగా ఈ నగర నడిబొడ్డున 1562లో ఇబ్రహీం నిర్మించిన హుస్సేన్ సాగర్ ఇది సికింద్రాబాద్ హైదరాబాద్ నగరాలను కలుపుతుంది. హైదరాబాదులోని ప్రముఖమైన స్థలాలు చార్మినార్ మ క్కా మసీదు, గోల్కొండ కోట, ఉస్మానియా విశ్వవిద్యాలయం, నెహ్రూ జూ పార్కు, హుస్సేన్ సాగర్, తదితర పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి.

ఇవేగాక తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖమైన పర్యాటక కేంద్రాలు జగిత్యాల, కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల, కిలాసాపురం కోట, పెంబర్తి, పాలకుర్తి ,కాలేశ్వరం, అలంపూర్, బాచుపల్లి ,గద్వాల, గద్వాల కోట, దోమకొండ ,కౌలాస్కోట, నిజాంసాగర్ డ్యాం ,కరీంనగర్, లోయర్ మానేరు డాం, నాగనూరు కోట ,ఎలగందుల కోట, గంగాధర, నేలకొండపల్లి, కూసుమంచి ,కల్లూరు, జీలచెరువు, జమలాపురం, జోడేఘాట్, కురవి, పిల్లలమర్రి, కోయిల్ సాగర్ ఆనకట్ట, జూరాల ప్రాజెక్టు, శివరాం వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, శివరాం అభయారణ్యం, కవ్వాల్ వన్యప్రాణుల అభయారణ్యం, జిన్నారం ,ప్రాణహిత ప్రాణుల అభయారణ్యం, కీసరగుట్ట, మెదక్కోట, ఏడుపాయల, మెదక్ చర్చి, పోచారం వన్యప్రాణుల అభయారణ్యం, పోచారం రిజర్వాయర్, మంజీర అభయారణ్యం, జహీరాబాద్, నాగర్ కర్నూల్, మన్ననూరు ప్రాజెక్టు, మల్లెల తీర్థం జలపాతం, ఉమామహేశ్వరాలయం, చిన్నచింతరేవుల, కొల్లాపూర్, సోమశిల, శ్రీరంగాపూర్, జటప్రోలు, శ్రీ పర్వతారామం, నాగార్జునసాగర్ డ్యాం, నందికొండ ,నిర్మల్ ,బాసర, కడెం ప్రాజెక్టు, కాలువ నరసింహస్వామి దేవాలయం, నిజాంబాద్ కోట, అలీ సాగర్ రిజర్వాయర్ ,అశోక్ సాగర్, మల్లారం శ్రీ నీలకంటేశ్వర దేవాలయం, సారంగాపూర్, డిచ్పల్లి, రామాలయం పెద్దపల్లి దూళికట్ట మంథని వేములవాడ మిడ్ మానేరు డ్యాం రామోజీ ఫిలిం సిటీ ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ కొమురవెల్లి వర్గల్ నాచారం పిల్లలమర్రి మట్టపల్లి కనిగిరి బౌద్ధ క్షేత్రం అనంతగిరి కొండలు, అనంత పద్మనాభ స్వామి దేవాలయం హనుమకొండ భద్రకాళి ఆలయం వేయి స్తంభాల గుడి కాకతీయ రాక్ గార్డెన్ మ్యూజిక్ పార్క్ సిద్దేశ్వర ఆలయం యాదాద్రి కొలనుపాక భువనగిరి కోట పోచంపల్లి పర్యాటక ప్రాంతం ములుగు లక్నవరం సరస్సు రామప్ప సరస్సు రామప్ప గుడి నారాయణపేట తదితర సాంస్కృతిక పర్యాటక ప్రాంతాలు తెలంగాణలో ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలు.

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఏర్పడిన నాటినుండి విదేశీ పర్యాటకులు రాకపోకల కంటే దేశీయ పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ కాలంలో దాదాపు అన్ని వర్గాల పర్యాటకులు వచ్చారు. 2019లో విదేశీపర్యాటకుల సంఖ్య దాదాపు రెండు లక్షల 60 వేల మంది తెలంగాణలో పర్యటించారు. పర్యాటక శాఖ న్యూఢిల్లీ తెలంగాణ భవన్లో హైదరాబాద్ కాచిగూడ రైల్వే స్టేషన్లో పర్యాటకశాఖ సమాచారం ఏర్పాటు చేసింది .టూరిస్ట్ లో ప్రయోజనం కోసం జంట నగరాల్లోని వివిధ ప్రదేశాల్లో 20 టచ్ స్క్రీన్ సమాచార కౌంటర్లను ఏర్పాటు చేసింది. సిద్దిపేట జిల్లాలోని చిన్నకోదూరు మండలం ఇర్కోడ గ్రామంలో ఆనంద సాగర్ వద్ద పర్యాటక మౌలిక సదుపాయాలు మెరుగుపరిచారు. తెలంగాణ ప్రభుత్వం పర్యాటకశాఖ పర్యాటక ప్రదేశాలపై సమగ్ర సర్వే అధ్యయనం నిర్వహించి సమగ్ర జిల్లా పర్యాటక అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్రంలో మొత్తం 47 పర్యాటక ప్రాంతాలను గుర్తించారు. వాటిని లక్ష్యంగా చేసుకొని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను కూడా సిద్ధం చేసింది అదనంగా డిపార్ట్మెంట్ ఆఫ్ టూరిజం పర్యాటకుల ప్రయోజనం కోసం జిల్లా బ్రోచర్లు టూరిస్ట్ మ్యాపులు కాఫీ టేబుల్ పుస్తకాలు ప్రచార చిత్రాలు వంటివి పర్యాటక ప్రచార వస్తువులను ముద్రించింది. గత రెండు సంవత్సరాలుగా ఈ భాగం భారత ప్రభుత్వం చే ఉత్తమ పర్యాటక ప్రమోషనల్ మెటీరియల్ అవార్డుని కూడా దక్కించుకుని తెలంగాణ పర్యాటకాన్ని జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎగ్జిబిషన్ ఫెస్టివల్ ఎగ్జిబిటర్లు ఈవెంట్లో పాల్గొంటుంది. తెలంగాణ రాష్ట్రం వివిధ రాష్ట్రాల సంస్కృతిల మధ్య అవగాహన చేయడం కోసం భాషా వాణిజ్యం సంస్కృతి పర్యాటక రంగం మార్పిడి ద్వారా ప్రజలను అనుసంధానించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఏక భారత్ శ్రేష్ఠ భారత్ ప్రాజెక్టును ప్రారంభించింది. తెలంగాణలో విభిన్న సంస్కృతిల మధ్య బంధం ఏర్పరుస్తుంది. తెలంగాణ రాష్ట్రం హర్యానా రాష్ట్రం తో అవగాహన ఒప్పందం కుదరచుకుంది. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రం భారత దేశంలోని ఒక గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంది అనడంలో సందేహం లేదు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భారతదేశం లో కెల్లా వేగంగా పర్యాటక రంగం అభివృద్ధి సాధిస్తుందని ఆశిద్దాం.

# పుస్తకం లాంటిదే మన జీవితం !


(ఆధ్యాత్మిక చింతన )



కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

## ఇమ్యూనిటీ ఆరోగ్యానికి

# రక్షరేకు



*రోగ నిరోధక శక్తి మనకు ప్రకృతి సిద్ధంగానే వస్తుంది. అయితే, కాలంతోపాటు మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. దీంతో మనలో స్వయం సిద్ధంగా ఉండే రోగ నిరోధక శక్తి తగ్గిపోయి చిన్నపాటి ఇన్ఫెక్షన్లకే అనారోగ్యం బారినపడే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఒకప్పుడైతే ఎంత పెద్ద జ్వరం వచ్చినా ఇంటి చిట్కాలతోనే నయం చేసుకునేవాళ్లు. ఇప్పుడు మాత్రం చిన్నపాటి జలుబును కూడా తట్టుకునే పరిస్థితి లేదు. మందుబిళ్ల నోట్లో పడాల్సిందే! కారణం మన శరీరంలో రోగ నిరోధక శక్తి తగినంతగా లేకపోవడమే. ఈ క్రమంలో అసలు రోగ నిరోధక శక్తి అంటే ఏంటి? అది మనకు ఎలా సమకూరుతుంది? ఈ ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే ఎలాంటి ఆరోగ్య సూత్రాలు పాటించాలి? ఏ ఆహారం తీసుకోవాలి? మొదలైన విషయాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.*



*ప్రతి మనిషిలో రోగ నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) అనేది ప్రకృతి సిద్ధంగానే సమకూరి ఉంటుంది. మన రక్తంలోని తెల్ల రక్తకణాలు శరీరానికి సైనికుల్లా పనిచేస్తాయి. ఇవి బయటి పరిసరాల నుంచి దాడిచేసే ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాను శరీరంలోకి చొరబడకుండా రక్షిస్తాయి. ఒకవేళ కొవిడ్ 19 లాంటి వైరస్‌లు శరీరంలోకి ప్రవేశిస్తే, వాటితో తెల్ల రక్తకణాలు పోరాడతాయి.*


**ఈ కాలాల్లో అత్యవసరం...** రోగ నిరోధక శక్తి అనేది వర్షకాలం, శీతకాలంలో అత్యవసరం. ఎందుకంటే వానాకాలం, చలికాలంలో డెంగీ, మలేరియా, ఫ్లూ వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతుంటాయి. వీటిని సమర్థంగా ఎదుర్కోవడానికి మన శరీరంలో తగినంత రోగ నిరోధక శక్తి ఉండాలి. ఈ పవర్ లేకపోతే వచ్చిన వ్యాధులు త్వరగా తగ్గకపోవడమే కాకుండా రోగి తీవ్ర అనారోగ్యానికి గురవుతాడు. తరచూ వ్యాధుల బారినపడాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ప్రధానంగా వేసవి నుంచి వర్షకాలానికి మారుతున్న సంధి దశలో శరీరానికి ఇమ్యూనిటీ ఎంతో అవసరం. వానాకాలంలో సాధారణంగా డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి బాగా ఉన్నవారిలో బయటినుంచి యాంటి బయాటిక్స్ అవసరం లేకుండానే ఇలాంటి జ్వరాలను శరీరం తట్టుకుంటుంది. ఇక మనలో ఇమ్యూనిటీ పవర్ పెరగడానికి కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. రోజువారి జీవనశైలి, ఆహారపు అలవాట్లలో స్వల్ప మార్పులు చేసుకోవడం వల్ల దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు ఒనగూరుతాయి.

**ఇమ్యూనిటీకి బాటలు...**

వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి. బయటికి వెళ్లి వచ్చిన వెంటనే, భోజనానికి ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత కాళ్లు, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. రోగ నిరోధక శక్తి పెరగడానికి ఆహారపు అలవాట్లతోపాటు వ్యాయామం, తగినంత నిద్ర కూడా చాలా అవసరం. రోజుకు కనీసం 40 నిమిషాల చొప్పున వారంలో 5 రోజులు వ్యాయామం చేయడం మంచిది. నడకకు వెళ్లే వాళ్లు రోజుకు కనీసం ఏడు వేల నుంచి ఎనిమిది వేల అడుగులు వేయాలి. డెస్క్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు గంటకు ఒక్కసారైనా కూర్చున్న చోటు నుంచి లేచి, కొంచెం దూరం నడవాలి. స్కిప్పింగ్ వల్ల కాళ్ల కండరాలు, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. 60 ఏళ్లు దాటినవాళ్లు స్కిప్పింగ్ చేయలేని పరిస్థితుల్లో సైక్లింగ్ చేయవచ్చు. వయసులో ఉన్నవాళ్లయితే జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్ చేయడం ఉత్తమం. లేదంటే శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే ఏవైనా క్రీడలు ఆడాలి. యోగా చేస్తే శరీరం ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. ప్రాణాయామం వల్ల మెదడు, ఇతర అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందుతుంది.

**ఆహారంతో రోగ నిరోధకత...**

రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలంటే విటమిన్-సి, విటమిన్-ఇ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి.



వీటిలో యాంటిఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరగడంలో ఎంతో దోహదపడతాయి. పల్లీలు, పిస్తాపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వులో సరిపడా యాంటి ఆక్సిడెంట్స్ ఉంటాయి. పసుపు, తులసి, అల్లం, వెల్లుల్లిలో యాంటి ఆక్సిడెంట్లతోపాటు యాంటిబ్యాక్టీరియల్ గుణాలు కూడా ఉంటాయి. ప్రతిరోజూ చాయ్‌లో అల్లం లేదా తులసి, పాలల్లో అయితే పసుపు వేసుకుని తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దానిమ్మ, స్ట్రాబెర్రీ, కర్బూజ, తర్బూజ పళ్లు తింటే శరీరానికి తగినన్ని విటమిన్లు, యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా దొరుకుతాయి. ఇవి కూడా రోగ నిరోధక శక్తి పెరగడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. సమతుల ఆహారానికి పెద్దపీట వేస్తూనే, ధూమపానం, మద్యపానం లాంటి దుర్వ్యసనాలను వదిలించుకోవాలి.

**విటమిన్-సి ఉన్న పదార్థాలు...**

నారింజ, బత్తాయి, నిమ్మ మొదలైన సిట్రస్ జాతి పళ్లు, విటమిన్-ఇ ఉన్న పదార్థాలు, అవకాడో, కివీ, బాదం, పాలకూర, బొప్పడి పండు,

**ఆహారంతోపాటు హైడ్రేషన్..**

వర్షకాలం, చలికాలంలో రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీరు, వేసవిలో అయితే 4 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి. వానాకాలంలో కూరగాయలు, ఆకుకూరలు శుభ్రంగా కడిగాకే వాడుకోవాలి. వర్షకాలంలో టైఫాయిడ్ సహా వివిధ వ్యాధులు రావడానికి కలుషితమైన నీరే ప్రధాన కారణం. కాబట్టి వర్ష రుతువులో బయటి ఆహార పదార్థాలను సాధ్యమైనంత వరకు దూరం పెట్టడమే ఉత్తమం. ఇక మాంసాహారులు మాంసాన్ని చక్కగా శుభ్రం చేసి బాగా ఉడికించి తినాలి. చేపల్లో విటమిన్- ఇ, ఒమేగా- 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెకు మేలుచేస్తాయి.

**మంచి నిద్ర ఎంతో మంచిది...**

మనిషికి ఆహారం, వ్యాయామం ఎంత ముఖ్యమో నాణ్యమైన నిద్ర అంతే ప్రధానం. ప్రతిరోజూ వయసుతో నిమిత్తం లేకుండా కనీసం ఆరు నుంచి ఎనిమిది గంటల నాణ్యమైన నిద్ర అవసరం. రాత్రివేళ త్వరగా పడుకుని పొద్దునే తొందరగా లేచి చేసే వ్యాయా మం మంచి ఫలితాలను ఇస్తుందని వివిధ అధ్యయనాలు వెల్లడించాయి. సరైన నిద్ర వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుంది. త్వరగా లేచి వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి కూడా తగ్గుతుంది. మన రోగ నిరోధక శక్తి తగ్గడంలో ఒత్తిడికీ పాత్ర ఉంటుంది. కాబట్టి మానసిక ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలి.

**జాగ్రత్తలే కీలకం...**

ఫ్లూ వంటి విషజ్వరాలు వ్యాపించకుండా ఉండాలంటే బయటికి వెళ్లినప్పుడు మాస్క్ ధరించాలి. ప్రతి సంవత్సరం ఫ్లూ లాంటి విషజ్వరాలకు టీకాలు వేయించుకుంటే ఇన్ఫెక్షన్ల వల్ల తలెత్తే ఇబ్బందులు చాలావరకు తగ్గుతాయి. పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి. జంతువుల ద్వారా సోకే ఇన్ఫెక్షన్ల గురించి అవగాహన పెంచుకోవాలి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రోజూ పొద్దునే ఓ ఇరవై నిమిషాలపాటు ఎండలో గడిపితే శరీరంలో విటమిన్ డి తగినంతగా ఉత్పత్తి అవుతుంది. రోగ నిరోధక శక్తి నిర్వహణలో విటమిన్- డి కూడా కీలకపాత్ర పోషిస్తుంది.

విటమిన్- డి తక్కువ ఉన్నవాళ్లు డాక్టర్ల సూచన మేరకు సప్లిమెంట్స్ తీసుకోవాలి. జ్వరం, దగ్గు, జలుబు, ర్యాషెస్ వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రోగ నిరోధక శక్తి పెరగడానికి వ్యాయామం, ఆహారం మాత్రమే కాకుండా ఇతర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.

## వర్షాకాలంలో ఈ ఆహారంతో అర్థరైటిస్ సమస్యలకు చెక్



అర్థరైటిస్, ఇన్‌ఫ్లమేషన్‌తో బాధపడేవారిని వర్షాకాలం మరింత వేధిస్తుంది. వాతావరణ మార్పులు, తేమ పెరగడం వంటి కారణాలతో వర్షాకాలంలో అర్థరైటిస్‌తో బాధపడేవారిలో నొప్పి, వాపు వంటి లక్షణాలు తీవ్రమవుతాయి. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఆహారాలు తీసుకోవడం ద్వారా ఈ లక్షణాల నుంచి కొంత ఉపశమనం పొందవచ్చని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. వీటిలో పసుపు ముందువరసలో నిలుస్తుంది. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పవర్‌ఫుల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్థం జాయింట్ పెయిన్‌ను, స్టిఫ్‌నెస్‌ను తగ్గించి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇక అల్లంలో ఉండే జింజరాల్ వంటి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు శరీరంలో ఇన్‌ఫ్లమేటరీ మాలిక్యుల్స్ తయారీని నిరోధించడంతో అర్థరైటిస్ లక్షణాలను తగ్గిస్తుంది. సల్ఫర్ పదార్థాలు అధికంగా ఉండే వెల్లుల్లిని తీసుకోవడం ద్వారా ఇమ్యూనిటీ బలోపేతమై వర్షాకాలంలో అధికంగా ఉండే ఇన్ఫెక్షన్స్ ముప్పు నుంచి మనల్ని రక్షిస్తుంది. బ్లూ బెర్రీస్, బ్లాక్‌బెర్రీస్ సహా ఆకుకూరలు, ఆలివ్ ఆయిల్‌ను తరచూ తీసుకోవడం ద్వారా ఈ లక్షణాల నుంచి కొంత మేర ఉపశమనం లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. ఇక వర్షాకాలంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఆహార పదార్థాల గురించి తెలుసుకుందాం..

పసుపు, అల్లం,వెల్లుల్లి, బెర్రీస్, ఆకుకూరలు, ఆలివ్ ఆయిల్, నట్స్, ఫ్యాటీ ఫిష్, గ్రీన్ టీ, చియా సీడ్స్

మార్కెట్

## ఫార్మాపై 100% టారిఫ్

ఫార్మా దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 100 శాతం సుంకాల ప్రభావం భారత ఔషధ కంపెనీలపై పెద్దగా ఉండబోదని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక్కడి కంపెనీలు జనరిక్ మెడిసిన్‌ను మాత్రమే ఎగుమతి చేస్తుండడం ఇందుక్కారణమని ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయన్స్ అభిప్రాయపడింది. పేటెంట్, బ్రాండెడ్ ఔషధ దిగుమతులకు మాత్రమే టారిఫ్‌లు వర్తిస్తాయని పేర్కొంది. బ్రాండెడ్, పేటెంట్ కలిగిన ఔషధాలపై అక్టోబర్ 1 నుంచి నూరుశాతం టారిఫ్ విధిస్తామంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. అమెరికాలో తయారీ ప్లాంట్ నెలకొల్పిన వారికి మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే పరిశ్రమ పనులు మొదలుపెట్టినవారు లేదా పనులు కొనసాగుతున్న కంపెనీలకు మినహాయింపు ఉంటుందని స్పష్టంచేశారు. ఈ ప్రకటనతో అమెరికాకు భారీగా ఔషధాలను ఎగుమతి చేసే భారత కంపెనీల పైనా ప్రభావం ఉంటుందని తొలుత వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలో డాక్టర్ రెడ్డీస్, సన్‌ఫార్మా, లుపిన్, జైడస్ లైఫ్‌సైన్సెస్ వంటి 23 ప్రధాన ఫార్మా కంపెనీలతో కూడిన ఐపీఏ దీనిపై స్పందించింది. భారత్ నుంచి ఎగుమతి అయ్యేవాటిలో 80 శాతం, దేశీయంగా 64 శాతం ఔషధ అవసరాలను ఈ సంస్థలే తీరుస్తుండడం గమనార్హం.

**డిజిటల్ బంగారం కొంటున్నారా?...** ద

తక్కువ ధరలో నాణ్యమైన ఔషధాలను భారత ఫార్మా కంపెనీలు కొన్నేళ్లుగా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయని ఫార్మాసిల్ ఛైర్మన్ నమిత్ జోషి పేర్కొన్నారు. అమెరికాకు అవసరమయ్యే 47 శాతం ఔషధ అవసరాలను భారత కంపెనీలే తీరుస్తున్నాయన్నారు. ట్రంప్ ప్రతిపాదించిన నూరు శాతం సుంకాలు కేవలం బ్రాండెడ్, పేటెంట్ కలిగిన ఔషధ దిగుమతులకే వర్తిస్తాయని చెప్పారు. కాబట్టి ఇప్పటికిప్పుడు భారత ఎగుమతులపై ప్రభావం ఉండబోదన్నారు. అమెరికాకు ఇక్కడి నుంచి ఎగుమతయ్యేవి జనరిక్ ఔషధాలేనని పేర్కొన్నారు. ఇప్పటికే భారత కంపెనీలు అమెరికాలో తయారీ యూనిట్లు, రీప్యాకింగ్ యూనిట్లు నెలకొల్పాయని జోషి గుర్తుచేశారు. అయితే, ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు సిద్ధం చేసుకోవాలన్నారు. విధాన నిర్ణయాల్లో ఏవైనా మార్పులు జరిగితే ఆ తీవ్రత తగ్గించుకునేందుకు సన్నద్ధత అవసరం అని అభిప్రాయపడ్డారు. మరోవైపు భారత్ నుంచి దిగుమతయ్యే ఔషధాల వల్ల అమెరికా వైద్యారోగ్యరంగానికి పెద్ద మొత్తంలో భారం తగ్గుతోంది. ఒక్క 2022లోనే 219 బిలియన్ డాలర్ల మేర ఆదా చేసినట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. 2013 నుంచి 2022 వరకు చూస్తే ఈ మొత్తం 1.3 ట్రిలియన్ డాలర్ల మేర ఉంటుందని పేర్కొంటున్నాయి.



## వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు అధిక ప్రాధాన్యమిస్తే

*గూగుల్ మాజీ సీఈఓ కీలక వ్యాఖ్యలు*



వర్క్-లైఫ్ బ్యాలెన్స్ గురించి గూగుల్ మాజీ సీఈఓ ఎరిక్ స్మిత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ విధానానికి అతి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పోటీతత్వం దెబ్బతింటుందని అభిప్రాయపడ్డారు. అలాగే వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి కూడా తాను వ్యతిరేకమని వెల్లడిం చారు. "టెక్ రంగంలో విజయం సాధించా లంటే కొన్ని విషయాల్లో రాజీ పడాల్సి ఉంటుంది. పనిజీవన సమతుల్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పోటీతత్వం దెబ్బతింటుంది. ఇక ఇంట్లో ఉండి పనిచేయడం వల్ల నేర్చుకోవడం కుంటుపడుతుంది. వర్క్‌ఫ్రమ్ హోమ్ వల్ల మార్గదర్శకత్వ లోటు ఏర్ప డుతుంది. ఆవిష్కరణలపై ప్రభావం పడుతుంది" అని ఎరిక్ ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. యూఎస్ సాంకే తికరంగం చైనా నుంచి సవాలు ఎదుర్కొంటోం దని అన్నారు. అక్కడ చాలా సంస్థలు '996' పని సంస్కృ తి అవలంబిస్తుంటాయి. దానిప్రకారం.. ఉదయం తొమ్మిది నుంచి రాత్రి తొమ్మిది వరకు ఆరు రోజుల పాటు సిబ్బంది విధుల్లో ఉంటారు. అధిక పని గంట లకు వ్యతిరేకంగా అక్కడ చట్టాలు ఉన్నప్ప టికీ.. ఇదే విధానం కొనసాగిస్తున్నారని ఆయన వెల్లడిం చారు. దీని ద్వారా అమెరికా వ్యాపారాలు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నాయన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతి వల్లే కృత్రిమ మేధ విషయంలో కాస్త వెనకబడిందని గతంలో గూగుల్‌పై ఆయన ఘాటు విమర్శలు చేశారు కూడా. కాగా.. కరోనా సమయంలో టెక్ సంస్థలు వర్క్ ఫ్రమ్‌హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సి వచ్చింది. ప్రస్తుతం కొన్ని సంస్థ లు ఉద్యోగులు కార్యాలయాలకు రావాలని ఆదేశిం చగా.. మరికొన్ని హైబ్రిడ్ మోడల్‌లో పనిచేయిం చుకుంటున్నాయి. ఈ క్రమంలో ఈ అంశంపై ఇప్పటికీ చర్చ నడుస్తోంది.

## ప్రైమ్ మెంబర్‌షిప్ వివాదం

**2.5 బిలియన్ డాలర్లతో అమెజాన్ సెటిల్‌మెంట్**




ప్రైమ్ మెంబర్‌షిప్ వివాదం తలెత్తడంతో దాదాపు 2.5 బిలియన్ డాలర్ల(రూ. 22 వేల కోట్లు)తో ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ సెటిల్‌మెంట్ చేసుకుంది. ప్రైమ్ మెంబర్‌షిప్ తీసుకున్న తర్వాత మళ్లీదాన్ని క్యాన్సిల్ చేసుకునేందుకు కస్టమర్లు ఇబ్బంది పడుతున్నారంటూ అమెజాన్‌పై అనేక ఫిర్యాదులు నమోద య్యాయి. తాజా గా దీనిపై దర్యాప్తు జరిపిన ఫెడరల్ ట్రేడ్ కమిష న్ తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించింది. దీంతో ఈ వివాదం పరిష్కారం కోసం 2.5 బిలియన్ డాలర్లు చెల్లించేందుకు అమెజాన్ సిద్ధమయ్యింది. అనుకోకుండా ప్రైమ్‌లో చేరి.. తమ మెంబర్‌షిప్‌ను క్యాన్సల్ చేసుకోవడానికి ఇబ్బందిపడిన వినియోగదారులకు ఇందులోని 1 బిలియన్ డాలర్లను జరిమానా రూపంలో చెల్లించనున్నట్లు తెలిపింది. సెటిల్‌మెంట్ ఆర్డర్ వచ్చిన 90 రోజుల్లోపు ఈ డబ్బు కస్టమర్‌లకు తిరిగి చెల్లించే అవకాశ ముంది. అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్‌పై ఫిర్యాదుల విషయంలో రెండేళ్లుగా విచారణ కొనసాగుతోందని బ్యూరో ఆఫ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ డైరెక్టర్ క్రిస్ ముఫారిజ్ తెలిపారు. కస్టమర్లు ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోకుండా వస్తువులు కొనుగోలు చేయడాన్ని అమెజాన్ ఉద్దేశపూర్వకంగానే కష్టతరం చేసిందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు. దీనిపై అనేకసార్లు అప్పీళ్లకు వెళ్లడానికి బదులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో అమెజాన్ ఈ నిర్ణయం తీసుకొని ఉంటుందన్నారు. సెటిల్ మెంట్‌లో భాగంగా అమెజాన్ తమ సేవలకు సంబంధించిన అన్ని విషయాలను వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుందన్నారు.

**అవసరానికి మించి అప్పు చేయొద్దు..**

అయితే తాము అన్ని విషయాల్లో చట్టపరంగానే ముందుకువెళ్తామని.. ఈ విషయంలో తమ తప్పేమీ లేదని అమెజాన్ ప్రతినిధి మార్క్ బ్లాఫ్కిన్ పేర్కొన్నారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించుకొని ఇతర సేవలపై దృష్టిపెట్టడానికే 2.5 బిలియన్ డాలర్లను చెల్లించడా నికి అంగీకరించామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ కస్టమర్లు ప్రైమ్ మెంబర్‌షిప్‌ను పొందేందుకు, దానిని రద్దు చేసుకోవడాన్ని మరింత సరళంగా చేయడానికి తమ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

## ఆరో రోజూ అదే సీన్..

**భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఆరో రోజూ నష్టాల్లో ముగిశాయి. హెచ్-1బీ వీసా రుసుము పెంపు, విదేశీ మదుపర్ల అమ్మకాలతో స్టాక్ మార్కెట్ వరుస నష్టాల వేళ.. ట్రంప్ మరో బాంబు పేల్చారు. అమెరికాలోకి దిగుమతయ్యే బ్రాండెడ్, పేటెంట్ కలిగిన ఔషధాలపై అక్టోబర్ 1 నుంచి నూరు శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. దీనికి అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలు తోడయ్యాయి. దాదాపు అన్ని రంగాల షేర్లూ నష్టపోయాయి. ముఖ్యంగా ఐటీ, హెల్త్‌కేర్, ఫార్మా స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఓ దశలో సెన్సెక్స్ 800 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 250 పాయింట్ల మేర కోల్పోయింది. సెన్సెక్స్ ఉదయం 80,956.01 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,159.68) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 80,332.41 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 733.22 పాయింట్ల నష్టంతో 80,426.46 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 236 పాయింట్ల నష్టంతో 24,654.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.72గా ఉంది.

**ఫార్మాపై 100% టారిఫ్.. భారత్ కంపెనీలపై ప్రభావం అంతంతే!**

సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, ఐటీసీ, రిలయన్స్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటెర్నల్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అన్ని ఆసియా మార్కెట్లు నష్టాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్లు మాత్రం లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3749 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..**ఫార్మా దిగుమతులపై ట్రంప్ సుంకాల ప్రకటనతో ఫార్మా కంపెనీల స్టాక్స్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. నిఫ్టీ ఫార్మా సూచీ ఏకంగా 2 శాతానికి పైగా నష్టపోయింది. జపాన్, హాంకాంగ్, చైనా సహా అన్ని ఆసియా మార్కెట్‌లు నష్టపోయాయి. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలపైనా ఆ ప్రభావం పడింది. ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. గురువారం ఒక్కరోజే 4,9995.42 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. సెప్టెంబర్ నెలలో ఇప్పటి వరకు రూ.13,450 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించారు.

### కర్నూల్‌లో రిలయన్స్

## కన్జ్యూమర్ ప్లాంట్

దేశవ్యాప్తంగా రూ.40,000 కోట్ల పెట్టుబడితో సమీకృత ఆహార తయారీ కేంద్రాలు నెలకొల్పేందుకు ఆహార మంత్రిత్వ శాఖతో రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ రిలయన్స్ కన్జ్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్) ఒప్పందం కుదుర్చుకుంది. వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సులో ఈ అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్, మహారాష్ట్రలోని కటోల్, నాగపూర్‌ల్లో ఆహార ఉత్పత్తులు, శీతల పానీయాల కోసం సమీకృత కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రూ.1500 కోట్లకు పైగా పెట్టుబడులను ఆర్‌సీపీఎల్ పెట్టనుంది. ఈ కంపెనీ ప్రారంభమైన మూడేళ్లలోనే రూ.11,000 కోట్ల టర్నోవర్‌ను సాధించింది. కోకకోలా రూ.25,760 కోట్ల పెట్టుబడి: దేశంలో ఆహార తయారీ మౌలిక సదుపాయాలను విస్తరించేందుకు సంయుక్తంగా రూ.25,760 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు మూడు కోక-కోలా బాట్లింగ్ సంస్థలు ఎస్-ఎల్ఎంజీ బెవరేజెస్, హిందుస్థాన్ కోక-కోలా బెవరేజెస్, కాంధారి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రకటించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఈ పెట్టుబడులను పెట్టనున్నారు. ఇందువల్ల ప్రత్యక్షంగా 30,000 ఉద్యోగాలు, పరోక్షంగా మరో 3 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని సంస్థ పేర్కొంది. వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సు-2025ను గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. వరల్డ్ ఫుడ్ ఇండియా సమిట్‌లో భారత ఆహార శుద్ధి రంగం, రూ.లక్ష కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ వెల్లడించారు. గురువారం ప్రారంభమైన ఈ సదస్సులో రిలయన్స్ కన్జ్యూమర్ ప్రోడక్ట్స్, కోకకోలా, ఇతర సంస్థలతో రూ.65,000 కోట్ల విలువైన అవగాహనా ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆహార శుద్ధి రంగానికి సంబంధించిన అంశాలపై సీఈఓ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఇందులో పాసవాన్‌తో పాటు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. జీఎస్‌టీ రేట్ల హేతుబద్ధీకరణపై సీఈఓలు చాలా సంతోషంగా ఉన్నారని పాసవాన్ వెల్లడించారు.



## ప్రజలు అప్రమతంగా ఉండాలి : ఎస్పీ నారాయణరెడ్డి



**వికారాబాద్, సెప్టెంబర్ 26(నినాదం ):** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లా ప్రజలు అప్రతంగా ఉండాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో సూచించారు. ఈ నేపథ్యంలో గ్రామాల గ్రామ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వర్షం నీరు అత్యధికంగా ప్రవహిస్తున్న ప్రాంతాలకు వెళ్ళకూడదని తెలిపారు. నాలాలు వాగులు ప్రవహిస్తున్న రహదారులు రోడ్లు దాటరాదన్నారు. చెట్ల కింద శిధిలావస్థలలో ఉన్న భవనాల కింద ఉండకూడదని ఎట్టి పరిస్థితులలో విద్యుత్ స్థంభాలు ముట్టుకోవద్దని అన్నారు. వర్షాలకు రహదారులు చిత్తడిగా ఉంటాయి కాబట్టి వాహనాలు నెమ్మదిగా నడపాలన్నారు. అవసరమైతేనే ప్రయాణాలు వాయిదా వెసుకోవాలని సూచించారు. అత్యవసర సమయంలోనే బయటకి రావాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఏ ఆపద వచ్చిన ఎలాంటి సమయంలోనైనా సంబంధిత పోలీస్ స్టేషన్కు గాని వంద నెంబర్ కు డయల్ చేయాలని వెల్లడించారు. రోడ్లపై పారుతున్న నీరును తక్కువ అంచనా వేసి దాటే ప్రయత్నం చేయకూడదని తెలిపారు.

## శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంను దర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవ వేడుకల నిర్వాహకులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, పెద్దలు, కె.యం.ప్రతాప్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో నేడు ఐదవ రోజున అన్నపూర్ణాదేవి అవతారం సందర్భంగా, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినం దుకు శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో,శ్రీ రా మాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో వర్షపు నీరు వెళ్లేందుకు మోక్షము



**అల్వాల్, సెప్టెంబర్ 26 (నినాదం) :** ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారి కృషితో అల్వాల్ ఆదర్శనగర్ జేవియర్ స్కూల్ సమీపంలోని రైల్వే లైన్ ఆర్‌యుబి వద్ద వర్షపు నీరు వెళ్లేందుకు అడ్డుగా ఉన్న ఆర్‌సీసీ పైపులను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తొలగించారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండటంతో సమస్యను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అక్కడి వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న ఆర్‌సీసీ పైపులను తొలగించాలని సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్‌ఎంను కలిసి విన్నవించగా వారు సానుకూలంగా స్పందించారు. ఫలితంగా ఆర్‌యుబి కింద అడ్డుగా ఉన్న పైపులు తొలగించబడడంతో నీటి ప్రవాహం సులభంగా సాగేందుకు మార్గం సుగమమైంది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, బిఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్, యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌలిపురలో వాసవి నవరాత్రి ఉత్సవాల్లో సామూహిక కుంకుమార్చనలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 26 (నినాదం) :** ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపుర వారి ఆధ్వ ర్యంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో జరుగుతున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల భాగంగా శుక్రవారం రోజు సామూహిక కుంకుమార్చనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత గారు విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్త, సంఘ అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య గుప్త, ఐపిపి శ్రీధర్ మల్లికార్జున గుప్త, మాజీ అధ్యక్షులు ఇరుకుల్ల నరసింహులు గుప్త, ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్ గుప్త, చంద్రమోహన్ గుప్త, దుత్తుల శ్రీనివాస్ గుప్త, బిక్షపతి గుప్త తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలను పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం సాంప్రదాయ శోభతో కళకళలాడగా, వందలాది మంది భక్తులు హాజరై వాసవి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## దేశంలో రైతుల జీవితాలు అంత గొప్పగా ఏమి లేవు

**చట్టాలు దేవుడు చేయడు చట్ట సభలు చేస్తాయి**

**రైతు సహకార సంఘాలు ఆలోచనలు చేయాలి**

**మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్26,(నినాదం):** ఘట్ కేసర్ రైతు సేవా సహకార సంఘం 45వ సర్వసభ్య సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ... రైతుకు కులం, మతం, పార్టీ ఉండదు వారికి ఉండే ఏకైక లక్ష్యం పంట పండించాలి జనాలకు బువ్వ పెట్టాలనేదే ఉంటది అన్నారు. రైతు వ్యాపారి కాదు.. లాభనష్టాలను పట్టించుకోడు పంట పండిన, ఎండినా ధర వచ్చిన, రాకపోయినా అదే భూమిని నమ్ముకొని బతికేవాడు రైతు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏ దేశమైతే వ్యవసాయ దేశమని గర్వపడ్డామో, లాల్ బహదూర్ శాస్త్రి త్యాగాలకు మారుపేరు జై కిసాన్ అనే నినాదం ఇచ్చారో ఆ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారాని అసెంబ్లీలో మాట్లాడేవాడిని ప్రతి సమావేశాలలో జయంతి గోష్ కమిషన్, రామచంద్ర రెడ్డి కమిషన్ ఇంప్లిమెంట్ చేయాలని నేను కూడా కొట్లాడాను అని గుర్తు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు అనుకున్నంత గొప్పగా జీవితాలు లేవు.. ఇది గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కొంచెం రుణమాఫీ చేసింది, రాష్ట్ర ప్రభుత్వం కూడా రుణమాఫీలు ప్రకటించి కొంతవరకు చేసింది అన్నారు. చట్టాలు ఎప్పుడూ కూడా దేవుడు చేయడు.. అసెంబ్లీలో, పార్లమెంట్లో చేస్తారు. ఏ సమస్య అయినా మీ పాలకమండలిలో కూర్చొని చర్చిస్తే అవుతుంది తప్ప దేవుడు చేస్తే కాదు అని ఈటెల రైతు సహకార సంఘాల నాయకులు సూచనలు చేయటం జరిగింది. గుజరాత్, మహారాష్ట్రలలో కో-ఆపరేటివ్ సెక్టర్ లో గొప్పగా అభివృద్ధి చెందుతున్నాయి. మొన్నటిదాకా గొప్పగా నడిచిన మదర్ డైరీ కూడా ఇవాళ దివాలా తీసింది. కరప్షన్, మిస్ మేనేజ్మెంట్ వల్ల లాస్ అయ్యిందని నా దగ్గరకు వస్తే నేను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి దీన్ని ఆదుకునే ప్రయత్నం చేయండి అని తాను కిరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, వెంకటరెడ్డి, సత్యం, సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గుండాలలో నవరాత్రి ఉత్సవాలు సందడి

**ఆకట్టుకున్న సిల్వర్ డెల్ స్కూల్ విద్యార్థుల నృత్యాలు**

**చేవెళ్ల సెప్టెంబర్ 26( నినాదం):** చేవెళ్ల మండలం గుండాల గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని నింపుతున్నాయి. సిల్వర్ డెల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు చేసిన నృత్యాలు, దేవీదేవతల వేషధారణలో ప్రదర్శనలు గ్రామస్తులను మంత్రముగ్ధులను చేశాయి. పిల్లల ప్రతిభపై ప్రజలు హర్షధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్కూల్ యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. ఉత్సవాల నిర్వహణలో కరుణాకర్ రెడ్డి, నక్క నరసింహారెడ్డి, తిప్పని మాణిక్యరెడ్డి, భట్టిగారి గణేష్, నక్క బుచ్చిరెడ్డి, దయాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మల్లేష్, యాదయ్య, శేఖర్, బాబు తదితరులు సహకరించారు.



## ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**నూతన ఎస్ఎం ఫిజియోథెరపీ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే.**



**చేవెళ్ల సెప్టెంబర్ 26 (నినాదం):** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వాహకులు డాక్టర్ వై. రవీందర్ గౌడ్ ఏర్పాటు చేసిన ఎస్ఎం ఫిజియోథెరపీ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో అత్యాధునిక టెక్నాలజీతో ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ ప్రారంభంభించడం అభినందనీయమని, పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఫిజియోథెరపీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ వై. రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... పక్షపాతం వల్ల మంచానికే పరిమితమైన వారికి ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సేవలు అందిస్తామని, చిన్న పిల్లలను ఎలా చూసుకుంటారో అలాగే తమ సెంటర్ కు రోగులను చూసుకుంటామ న్నారు. ఫిజియోథెరఫీ వల్ల వెన్నునొప్పి, మెడనొప్పి, మోకాలి నొప్పి, ఆర్థ్రైటిస్ వల్ల వచ్చే నొప్పి తగ్గుతుందన్నారు. ఎముకల శస్త్రచికిత్స తర్వాత కదలికలు రావడానికి ఫిజియాథెరపీ ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సెంటర్ లోని ఏర్పాటు చేసిన పరికరాలు(మిషన్స్) ఏ విధంగా ఉపయోగపడుతాయో నిర్వాహకులు డాక్టర్ వై రవీందర్ గౌడ్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల సొసైటీ డైరెక్టర్ ఫైండ్ల మధుసుధన్ రెడ్డి, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్త, తిప్పని రాంరెడ్డి, పడాల ప్రభాకర్, ఎన్ను జంగారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్, నాయకులు విగ్నేష్ గౌడ్, సాయి కిరణ్ గౌడ్ ఉన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా దేవేందర్ నగర్ పోచమ్మ బస్తి శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, నవీన్, మధు ,శ్రీకాంత్, రాజు నాయక్, శ్రీకాంత్ నాయక్ ,హేమ, మహావీర్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**నాచారం, సెప్టెంబర్ 26 (నినాదం) :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. కుషాయిగూడ దోభి ఘాట్ లో మరియు ఈసీఐఎల్ చౌరస్తా వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయం. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన ధీరవనిత ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, మానెమ్మ, బాలరాజు, మహేష్ గౌడ్ , చల్ల వెంకటేష్, అశోక్, రహీం, యాకయ్య, రాజిరెడ్డి, రవి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన కార్పొరేటర్



**నాచారం, సెప్టెంబర్ 26 (నినాదం ) :** నాచారం డివిజన్ కు చెందిన కట్ట ఎల్లేష్ అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం చేయించుకోగా ఆయన ఖర్చులో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 60 వేల రూపాయలు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మంజూరు చేయించడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కట్ట ఎల్లేష్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రమోద్ మరియు భాను పాల్గొన్నారు

## ఐకమత్యతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ ప్రొఫెసర్ జయశంకర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐకమత్యంతోనే వేగవంత అభివృద్ధి సాధ్యమని, కాలనీ వాసులంతా ఒక్కతాటిపై ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చందు సుంకరి, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దులప్ప, నవీన్, శివా నాయక్, ప్రసాద్, గౌస్, నూతన అధ్యక్షులు బి. సంగమేశ్ (మహేష్), ఉపాధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి శరణప్ప, కార్యనిర్వాహ క కార్యదర్శి ప్రభాకర్ ఇతర సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**అల్వాల్, సెప్టెంబర్ 26( నినాదం):** జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, ఏఎంసి హేమలత ఏం హెచ్ వో రజిని మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**వికారాబాద్, సెప్టెంబర్ 26(నినాదం ) :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతిని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వెంకబడిన తరగతుల సంక్షేమ శాఖతో పాటు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సమస్తలు) సుధీర్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో చాకలి ఐలమ్మ ప్రధాన పాత్ర పోషించారని, ఆమె పోరాటం భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, అదనపు కలెక్టర్ (ఏసీఎల్ బి) సుధీర్, డీఆర్ఓ మంగీలాల్, బీసీ సంక్షేమ అధికారి మాధవ రెడ్డి, డీటీడీఓ కమలాకర్ రెడ్డి, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిపిఆర్ఓ చెన్నమ్మతో పాటు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఆయా పట్టణాలలో ఆయా పార్టీల నాయకులు,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కీసర, సెప్టెంబర్ 26, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ విజయపురి కాలనీ లో దోబీఘాట్ ఆవరణం లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ము ప్పు శ్రీనివాస రెడ్డి విచ్చేసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అ న్నం రాజ్ రజక సేవా సంఘం, నాగారం అన్నంరాజు నర సింహ, రాములు, వెంకటేష్, శ్రీనివాస్, గంగయ్య, రవికు మార్, హరిబాబు, గణేష్, అర్జున్, నరేష్, రజక సోదరులు, చాకలి ఐలమ్మ జయంతి వేడుకలో పాల్గొనడం జరిగింది.

## హైడ్రా బాధితులకు అండగా నిలుస్తాం

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్, గాలి పోచమ్మ బస్తీలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించి ఇటీవల హైడ్రా అధికారులు కూల్చివేసిన ఇళ్లను పరిశీలించి, బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వే నెంబర్ 307లో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న రెక్కాడితే గానీ డొక్కాడని పేదవాళ్లు ఉంటున్న నివాసాలను, పండుగ పూట అధికారులు కూల్చివేయడం దారుణమన్నారు. ఈ కూల్చివేతలపై త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి పూర్తి సమాచారం అందజేసి నిజమైన బాధితులకు అండగా ఉండి వారికి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా బస్తీల వాసులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ

**బహుజనుల కోసం బంధుకులు పట్టి**

**సమానత్వం కోసం పోరాడిన వీరనారి**

**ఆ మహనీయుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం : నీలం మధు ముదిరాజ్**

**చిట్కుల్‌లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు**





**పటాన్‌చెరు, సెప్టెంబర్26(నినాదం):** పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తి తో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందన్నారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, మహేష్, సత్తయ్య, నర్సింలు, అర్జున్, గోపాల్, కిషోర్, చంద్రశేఖర్, రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు..

## మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ఘన స్వాగతం



**జిన్నారం, సెప్టెంబర్26(నినాదం):** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో పంచముఖ హనుమాన్ విగ్రహ నిర్మాణానికి ఎంపీ రఘునందన్ రావు రూ. 1,26,000 విరాళం ఇచ్చారు. అనంతరం మంత్రి కుంట గ్రామంలో బతుకమ్మ ఘాట్ ప్రారంభో త్సవం సందర్భంగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, నర్సింగరావు,సత్యనారాయణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




## బహుజనుల ఆత్మగౌరవ, సమానత్వ పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ

### నిజాంపాలనలో మహిళలు, బహుజనులు ఎదుర్కొన్న వివక్షపై తిరుగుబావుటా

### చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం):** తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈరోజు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.చాకలి ఐలమ్మ పోరాటం భూమి కోసమే కాదు. నిజాం పాలనలో మహిళలు, రైతులు, బహుజనులు ఎదుర్కొన్న అంతులేని వివక్షను ఎదురించిన వీరనారి. తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవ, సమానత్వ పోరాటాల స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని అభివర్ణించారు. అరెస్టులు, జైలు జీవితాన్ని అనుభవించినప్పటికీ నిజాం బానిసత్వానికి తలొగ్గకుండా సాగుచేసిన భూమిపై హక్కుల కోసం రైతులతో కలిసి ముందుండి పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకోవడమంటే తెలంగాణ రైతాంగ, బహజనుల, మహిళల ఆత్మగౌరవ పోరాటాన్ని భావి తరాలకు తెలియజేయడమేనని పేర్కొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి. చాకలి ఐలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్



అశ్విని తానాజీ వాకడే, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తకొండ రాజయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, రాచకొండ కొమురయ్య ,డ్రై క్లీనింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూత్కూరి శివకృష్ణ , తిమ్మాపూర్ మండల్ ప్రెసిడెంట్, పున్నం శ్రీనివాస్ , బిజెపి నాయకుడు ఉప్పరపల్లి శ్రీనివాస్, మునిగంటి కుమార్, చింతకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు, కిట్టు ,మైలారం శ్రీనివాస్, తడిగొప్పుల సతీష్, మైలారం శ్రీనివాస్, కొల్లూరి కుమార్, కిరణ్, తొట్టి శ్రీనివాస్, మహేష్, గంగిపల్లి రాజు, గంగిపల్లి విష్ణు, గంగిపల్లి నాగరాజు, రాజు, పంతంగి రవి, వల్లంపాటి శ్రీనివాస్ మునిగంటి లింగయ్య బాలరాజ్ వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నిషేధంపై ర్యాలీ

**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఆధ్వర్యంలో రెండవ రోజు ఆబాది జమ్మికుంట గ్రామంలో మాదకద్రవ్యాల నిషేధంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వలన విద్యార్థులు తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు మాదకద్రవ్యాల పై అవగాహన కలిగి ఉండి ఇతరులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీధర్, అధ్యాపకులతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయం

### ఈ కార్ రేసింగ్ లో అవినీతి జరిగింది

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం):** గత ప్రభుత్వం లో ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాల్లో అవినీతి జరిగిందని వాటి విచారణ చేసి చర్యలు ఉంటాయని , ఈ కార్ రేసింగ్ లో అవినీతి జరిగిందని ఆధారాలున్నాయని మాజీ మంత్రి కే టి ఆర్ జైలుకు పోక తప్పదని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. హుజూరాబాద్ పట్టణం లో జరిగిన చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బలమురి వెంకట్ అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియా తో మాట్లాడిన ఆయన రాష్ట్రం లో అన్ని మున్సిపాల్టీల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అందులో భాగంగానే హుజూరాబాద్ , జమ్మికుంట మున్సిపాలిటీ లకు పదిహేను కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసిందని అన్నారు.తాను కొట్లడడం వల్లే నిధులు మంజూరు అయ్యాయని స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.అబద్ధాలు చెప్పడం మానకపోతే ప్రజలు తిరగబడే రోజు వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు కసుభోజల వెంకన్న తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి.. నీ వైఖరి మార్చుకో

## లేకపోతే కోడిగుడ్ల దాడి తప్పదు

### ఎమ్మెల్యేపై ఘాటు వ్యాఖ్యలు చేసిన బల్మూరి వెంకట్

### దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ






**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం):** హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు రూ 30 కోట్ల నిధులను మంజూరు చేస్తే సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పకుండా, తన పోరాటంతోనే అసెంబ్లీలో మాట్లాడంతో నిధులు మంజూరయ్యాయని హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి ప్రకటించుకోవడం, విడ్డూరమని తన వైఖరిని మార్చుకోవాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. జమ్మికుంటలో ఎమ్మెల్సీ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన తీరును మార్చుకోకుంటే నియోజకవర్గ ప్రజలే తిరగబడతారన్నారు. నిధులు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపి, మరిన్ని నిధులను నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించాలని వినతి చేయవలసి ఉండగా తాను చేసిన పోరాటం కృషితోనే నిధులు మంజూరాయని చెప్పడం తగదన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించి ప్రజల కష్టాలు తీర్చాల్సింది పోయి ఇష్టమైనట్లు మాట్లాడటం తగదన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వైఖరిలో మార్పు రానట్లయితే రానున్న రోజుల్లో ప్రజలు టమాటాలు కోడిగుడ్లతో దాడి చేయడం తప్పదని జోష్యం చెప్పారు. ఎమ్మెల్సీగా అధికారంలో ఉన్నప్పుడు హుజూరాబాద్ నియోజకవర్గానికి ఎన్ని కోట్ల నిధులు తీసుకుని వచ్చే అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పుకోవడం మానుకొని నియోజకవర్గం నుండి ప్రజల ఆశీస్సులతో గెలిచిన కౌశిక్ రెడ్డి వారి అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పని చేయించుకోవాలని హితవు పలికారు.

### దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ

జమ్మికుంట హౌజింగ్ బోర్డ్ కాలనీ, గణేష్ నగర్, కొత్తపల్లిలోని దుర్గామాత మండపాల వద్ద అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి సంపత్ రావు బలుగూరి మాధవరావు కసుభోజల వెంకన్న రవిచందర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### తుమ్మేటి నివాసానికి బల్మూరి...

జమ్మికుంట మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దివంగత నేత తుమ్మేటి సమ్మిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన తనయుడు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డిని కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య, కసుభోజుల వెంకన్న, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సలీం, ఎగ్గని శ్రీనివాస్ రంజిత్ రెడ్డి, చిన్నాల శ్రీకాంత్ యాదవ్ సదాశివరెడ్డి పూరెల్ల రాకేష్ సందీప్ నాగరాజ్ యాదవ్ పాతకాల ప్రవీణ్ తదితరులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మట్టిలోనే పోరాటతత్వముంది





### ఐలమ్మ జీవితమే నిదర్శనం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, సెప్టెంబర్ 26 (నినాదం):** తెలంగాణ మట్టిలోనే పోరాట తత్వముంది అని చెప్పడానికి వీరనారి చాకలి ఐలమ్మ జీవితమే నిదర్శనమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ 130 వ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విప్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ధిక్కార స్వభావాన్ని చాటి చెప్పాయని అన్నారు. ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. 100 సంవత్సరాల క్రితం సబ్బండ వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిందని, జమీందారులకు పెత్తందార వ్యవస్థకు వ్యతిరేకంగా వారు చేసిన పోరాటమే నేడు చరిత్ర పుటల్లో వారి పేరు చిరస్థాయిగా నిలిచేలా చేసింది అన్నారు. గత ప్రభుత్వం పోరాట యోధులను ఎక్కడ కూడా గుర్తిచలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి పోరాటం భావితరాలకు తెలిసేలా కోటిలోని మహిళ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

### చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ ఉద్యమించాలి

### ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి

**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని కొత్తపల్లిలో చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశాన్ని కోటి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం రెడ్డి సతీష్ రెడ్డి లు మాట్లాడుతూ, ప్రతి మహిళ చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె పోరాట ప్రతిమ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొద్దుల రవీందర్. మేడిపల్లి రవీందర్. శ్రీహరి. దేశిని సదానందం. పిట్టల రమేష్. మాజీ ఉపసర్పంచ్ దేశి శ్రీనివాస్. పూరెల్ల రాకేష్. హమాలి సంఘం అధ్యక్షులు సామ్రాజ్యం. నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు విజిగిరి రాజు. శాలివాహన సంఘం అధ్యక్షులు. శనిగరపు తిరుపతి. రజక సంఘం అధ్యక్షులు ఓ జ్జ శ్రీనివాస్. రామచందర్. రావుల సంపత్. సమ్మయ్య. శ్రీనివాస్. సందీప్. మహేందర్. తదితరులు పాల్గొన్నారు.

## అసత్యపు ప్రచారాలు మానకో కౌశిక్ రెడ్డి: ప్రణవ్

### పట్టణాల అభివృద్ధికి నిధులు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యేను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు..

### 20 నెలల్లో సుమారు 50 కోట్ల నిధులు తెచ్చాను...

### నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం):** హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని,ఉప ఎన్నికల తర్వాత హుజూరాబాద్ అభివృద్ధికి సంబంధించి రూపాయి నిధులు కూడా విడుదల కాలేదని,కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20 నెలల్లో ఇన్చార్జిగా హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల అభివృద్ధికి 30 కోట్లు,ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా 10 కోట్లు, హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి అదనంగా మరో కోటి ఎనిమిది లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను ఆయన రిలీజ్ చేశారు.నిధులు మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్,దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి సోషల్ మీడియాలో బోగస్ ప్రచారాలు చేస్తూ అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడని,ఉప ఎన్నిక తర్వాత ఎమ్మెల్సీగా అయిన నాటినుండి కౌశిక్ రెడ్డి ప్రభుత్వ విప్ గా కొనసాగుతూ హుజరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రూపాయి నిధులు కూడా తీసుకురాలేదని,చిత్తశుద్ధి ఉంటే ఎన్ని నిధులు మంజూరు చేశారో తెలుపాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,ఇన్చార్జిగా తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత నియోజకవర్గ అభివృద్ధి గురించి పలుమార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని దానికి సానుకూలంగా స్పందించి వారు నిధులు మంజూరు చేశారని,విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ హుజురాబాద్ కు ఐటీఐ (ఏటీసి) కాలేజీ కూడా మంజూరు చేసిందని తెలిపారు. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో వీణవంక నుండి నరసింగాపూర్ వెళ్లాల్సిన ప్రధాన రహదారిని పూర్తి చేయలేని కౌశిక్ రెడ్డి 30 కోట్ల నిధులు తెచ్చారు అనడం హాస్యాస్పదమని,సొమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానిదైతే కేసీఆర్ ఇప్పించినట్టు బిల్డప్ కొట్టడం చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో హుజూరాబాద్ కు మరిన్ని నిధులు తీసుకువచ్చి హుజరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని అన్నారు.



## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం):** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు దూలం కళ్యాణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాజా మాజీ మేయర్ సునీల్ రావు , ఓబీసీ నేతలు కరీంనగర్లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం అరాచక పరిపాలనకు వ్యతిరేకంగా తెగించి కొట్లాడిన వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని , ఆదర్శాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఇట్టి ప్రోగ్రాంలో నగర మాజీ మేయర్ సునీల్ రావు ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు , మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఏన్నం ప్రకాష్ , రాపర్తి ప్రసాద్ ,ప్రవీణ్ , కటకం లోకేష్ , తొర్తి శ్రీనివాస్ , రవీందర్ ఉప్పరపల్లి శ్రీనివాస్ , సంపత్ ఈస0పల్లి మహేష్, ముదిగంటి కుమార్, అరవింద్ ,భరత్ వెంకటసాయి, ప్రవీణ్ ,అనుదీప్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**కరీంనగర్, సెప్టెంబర్ 26 (నినాదం):** ఈ నెల 27 నుంచి 29 వరకు జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణంలోని నిజాం కాలేజ్ లో అండర్ 12 విభాగంలో జరగనున్న 17వ జాతీయ స్థాయి మినీ బాల బాలికల హండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు కరీంనగర్ పట్టణంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎ.హాస్య పటేల్ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ బాలికల ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జాతీయ స్టాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, వియుమం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ,సమన్వయకర్తలు వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.అమరేందర్, ఎస్.రాజు అభినందించారు.

## వ్యవసాయ మార్కెట్‌కు తొమ్మిది రోజులు సెలవు



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (నినాదం):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు ఈనెల 27 నుండి అక్టోబర్ 5వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు సెలవులు ప్రకటిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు. ఈనెల 27 శనివారం, 28న ఆదివారం, 29న అడిదారుల గుమస్తాల కోరిక మేరకు మార్కెట్ యార్డ్ బంద్, 30న సద్దుల బతుకమ్మ,01 మహార్నవమి, 02న గాంధీ జయంతి ,విజయ దశమి,03 న ప్రభుత్వ సెలవు,04 వారాంతపు శనివారం, 05 ఆదివారం కావడంతో సెలవులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. తిరిగి రైతు సోదరులు తమ ఉత్పత్తిని అక్టోబర్ 6న క్రయవిక్రయాలకు తీసుకొని రావాలని ఆమె కోరారు.

## యశోద హాస్పిటల్స్‌లో ఇండియాలోనే తొలి ఏంఆర్ లినాక్ ప్రారంభం

### ప్రపంచంలోనే ఏంఆర్ రెండవ యూనిట్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో ప్రారంభించారు

### డాక్టర్ ఏం. సునీత రేడియేషన్ అంకలాజిస్ట్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ హైదరాబాద్




**కరీంనగర్, సెప్టెంబర్ 26 (నినాదం):** హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీలో భారత్‌లో మొట్టమొదటి ఏంఆర్ లినాక్ యూనిట్‌ను ప్రారంభించింది. అని శుక్రవారం రోజున కరీంనగర్ యశోద హాస్పిటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ప్రముఖ డాక్టర్ సునీత రేడియేషన్ అంకలాజిస్ట్ హైటెక్ సిటీ హైదరాబాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్యాన్సర్ వ్యాధిని అరికట్టెందుకు అత్యాధునిక ఏంఆర్ఐ లినియర్ యాక్సిలరేటర్‌లను మిళితం చేసిన హైబ్రిడ్ టెక్నాలజీ, క్యాన్సర్ చికిత్సను మరింత ఖచ్చితంగా, సమర్థవంతంగా అందించేందుకు భారత్ లో మొట్ట మొదటి సరిగా యశోద హైటెక్ సిటీ బ్రాంచ్ లో ఏంఆర్ లినాక్ రూపొందించబడింది. ప్రపంచం లో రెండవది హైదరాబాద్యశోద లో ఏంఆర్ లినాక్ ఏర్పాటు చేశాం అన్నారు. దీని సాంకేతికత మెదడు, కాలేయం, ప్రోస్టేట్, గర్భాశయం. మృదుకణజాల, కణితుల వంటి క్లిష్టమైన ప్రాంతాల్లో ఉన్న క్యాన్సర్లకు ఖచ్చితమైన లక్ష్య రేడియోథెరపీని అందించగలదు. పైగా, ఇది అయనీకరణ రేడియేషన్‌ను ఉపయోగించకపోవడం వల్ల, చికిత్స సమయంలో రోగుల రక్షణ మరింత పెరుగుతుంది. ఈ తాజా పరిణామం భారతదేశంలో క్యాన్సర్ థెరపీని మరో అడుగు ముందుకు నడిపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.ఈ విలేకరుల సమావేశం లో నవీన్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, ఆమె జీవితం అందరికి స్ఫూర్తి దాయకమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమూదాయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్, ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ అన్ని వర్గాల హక్కుల సాధన కోసం పోరాటం చేసిన ధీరవనిత అని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా ఐలమ్మ అందరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. చాకలి ఐలమ్మ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ ఖాన్, సామాజికవేత్త రాజా రామ్ ప్రకాష్, రజక సంఘం జిల్లా నాయకులు బందలయ్య, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేష్, రాజు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు



**నూతనకల్, సెప్టెంబర్ 26 (నినాదం):** వ్యవసాయ మార్కెట్ కమిటీ తుంగతుర్తి ఆధ్వర్యంలో పశుసంవర్థక శాఖ సహకారంతో శుక్రవారం మిర్యాల గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో ఎదగాని పశువులు గర్భ సంబంధ ఆవులు, ఎద్దులు, దూడలకు ముద్ద చర్మవ్యాధి రాకుండా టీకాలతో పాటు ఉచిత మందులు అందించినట్లు చైర్మన్ తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో పశు వైద్యాధికారి రవికుమార్, నాగేంద్రబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ వెంకన్న, ఏఎంసి డైరెక్టర్లు శ్రీను, ఏకసాయి, నజీర్, మార్కెట్ కార్యదర్శి సురేష్, కాంగ్రెస్ నాయకులు దరిపెల్లి వీరన్న, అనంతుల శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడుచెక్కలపల్లిలో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 26(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మూడుచెక్కలపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు ధరావత్ బొజ్యా నాయక్ ఆధ్వర్యంలో మూడుచెక్కలపల్లి గ్రామంలో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ఏర్పాటు లక్ష్యం గ్రామ ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లేమనని నిర్వాహకులు తెలిపారు.

**ఎన్నికైన కమిటీ.**

సపావట్ హుస్సేన్ నాయక్ అధ్యక్షులు, భుక్య రమేష్ నాయక్ ఉపాధ్యక్షులు, భుక్య యాకూబ్ నాయక్ ప్రధాన కార్యదర్శి, బానోతు రవీందర్ నాయక్ (సాయిలు) ప్రధాన కార్యదర్శి, ఇస్లావత్ రాజుకుమార్ నాయక్ కార్యదర్శి, కమిటీ సభ్యులు, సపావట్ లక్ష్మణ్ నాయక్ భుక్యా వెంకన్న నాయక్ (డీలర్) మూడు సంగులాల్ నాయక్ సపావట్ సోములు నాయక్ భుక్యా బాలు నాయక్ బానోతు ప్రవీణ్ నాయక్ సపావట్ కిషన్ నాయక్ సపావట్ చంద్రు నాయక్ గుగులోత్ సుమన్ నాయక్ భుక్యా రమేష్ నాయక్. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సపావట్ దేవు నాయక్, గ్రామ లంబాడి పెద్దమనుషులు బానోత్ మంగన నాయక్, బానోతు భద్ర నాయక్, ఇస్లావత్ నెహ్రూజీ నాయక్, మూడు మంజిలాల్ నాయక్, బానోతు శ్రీను నాయక్, బోడ సుదర్శన్ నాయక్, సపావట్ మంగ్యా, యాకు, రత్తిరామ్, రవి, భద్రు, యాక్యా, అంగోతు కోటి నాయక్, సంగులాల్, గుగులోత్ జగన్, మూడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కుల గణన ఎన్యుమరేటర్లు



**మహాదేవపూర్ సెప్టెంబర్ 26, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం జరుగుతున్న స్థానిక సంస్థల పోలింగ్ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులాలగణన సర్వేను గత ఏడాది నవంబర్ లో ప్రారంభించి డిసెంబర్ వరకు పూర్తి చేసిన సర్వేలో పాల్గొన్న విజయవంతం చేశామని ఇప్పటివరకు ప్రభుత్వం ఎన్యూమరేటర్లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు, సూపర్వైజర్లకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం ఇంతవరకు అందించలేదని ఎన్యూమరేటర్లు మిగతా సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నట్లు వారి పేర్కొన్నారు. సర్వే పూర్తిగాగానే గౌరవ వేతన సొమ్మును కలెక్టర్ ఖాతాకు జమ చేసి సంబంధిత సిబ్బందికి అందించనున్నట్లు ప్రభుత్వం తెలిపి సంవత్సరం గడిచినప్పటికీ ఆ బిల్లులను ఆయా సిబ్బందికి అందించలేదని ఇప్పటికైనా ప్రభుత్వం గౌరవ వేతనాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాపర్ల శ్రీనివాస్, పసుల శంకర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్కటి శరత్, కురుసం అనిల్ కుమార్, యు టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి అర్జున్, రాజ్ కుమార్, సాంబయ్య, సునీత, వసంత, స్రవంతి, నవీన ,మమత తోపాటు పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి

**మహిళా యూనీవర్సిటీకి చాకలి ఐలమ్మ పేరుతో గౌరవించాం**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వీరనారీ చాకలి ఐలమ్మ పోరాటపటిమను, పట్టుదలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాట ఉద్యమ నాయకురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరును పెట్టి సముచితంగా గౌరవించినట్లు తెలిపారు. నాటి రోజుల్లో రజాకారులను, భూ స్వాములను ఎదిరించి పోరాడిన యోధురాలని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల తరపున పోరాడిన వీరనారి ఐలమ్మ రజాకారులు, భూ స్వాములపై చేసిన పోరాటం దేశ చరిత్రలో ఎవరు చేయలేదని కాని నేడు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఆమె ఉద్యమ చరిత్రను కళారూపాల ద్వారా



కాలేజీ క్షేత్రంలో మంత్రుల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టి అమలు చేయాల్సిన బాధ్యతను అందరం తీసుకోవాలని ఆయన సూచించారు. దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ పోరాటాల ఫలితమే రాష్ట్ర ఏర్పాటుకు కారణమని వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ త్యాగానికి పోరాటానికి స్ఫూర్తి వీరనారి చాకలి ఐలమ్మ నిలిచారని తెలిపారు. చాకలి ఐలమ్మ జన్మదినాన్ని జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని ఆమె సింబల్ ఆఫ్ ఉమెన్ ఎంపవర్మెంట్ గా నిలిచారని తెలిపారు. నాటి రోజుల్లో పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేయడం చాలా గొప్ప సంఘటనని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను మన జీవితంలో పాటించాలని వారి త్యాగాలు నేటి తరానికి తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియపై సమగ్ర అవగాహన ఉండాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై పిఓలు, ఏపీవోలు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పిఓలు, ఏపీవోలుకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సర్వం సన్నదంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ చాలా ముఖ్యమైందని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా న నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆర్ ఓ, ఏఆర్వోలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించడంతో పాటు నిర్వహించిన శిక్షణపై ఎన్నికల సంఘం సూచనలు మేరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలు ఉంటాయని పోలింగ్ కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ తదితర అంశాలను మాస్టర్ ట్రైనర్లు సమగ్రంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారని, ఏదేని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ శ్రీనివాస్, సిపిఓ బాబురావు, భూపాలపల్లి ఎంపీడీవో నాగరాజు, ఆర్వోలు, ఏ ఆర్వోలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం):** ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న స్థానిక సంస్థల (గ్రామపంచాయతీ) 2025, రెండవ ఆర్డినరీ ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు, ఏఆర్ఓలకు స్టేజ్ 1, స్టేజ్ 2 ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, కాబట్టి ఆర్వోలు అత్యంత జాగ్రత్తగా తమ ఎన్నికల విధులను నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కరదీపికలో ప్రతి ఒక్క పేజీని తప్పకుండా చదవి అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం హ్యాండ్ బుక్ లో నిర్దేశించిన సూచనల మేరకే విధులను జాగ్రత్తగా నిర్వహించాలని తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్లు, నామినేషన్లను అనుమతించడం, తిరస్కరించడం, స్క్రూట్నీ ప్రక్రియలు చాలా ముఖ్యమైనవని వివరించిన కలెక్టర్, ఇందులో ఆర్వోలు ఎంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఆర్వోలు ఎన్నికల నిర్వహణ ప్రక్రియలు ఇలాంటి తారతమ్యాలు లేకుండా అత్యంత పారదర్శకత పాటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, టివోటి శ్రీనివాసులు, ఆర్వోలు, ఏ ఆర్ వో లు, తదితరులు పాల్గొన్నారు.



# ఐలమ్మ త్యాగాలు ఈ తరానికి ఆదర్శం

**అదనపు ఎస్పీ నరేష్‌కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఆనాడు వీరనారీ చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలు నేటి తరాలకు ఆదర్శమని జిల్లా అదనపు ఎస్పీ ఏ.నరేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మను స్మరించుకోవాలని, చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారని అన్నారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం పోరాడిన ఆమె నిజమైన వీరవనిత అని ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఫర్హానా, ఆర్.ఐ లు రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐ లు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**నల్లబెల్లి, సెప్టెంబర్ 26(నినాదం):** నల్లబెల్లి మండల కేంద్రంలోని రామాలయం గుడి వద్ద తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నల్లబెల్లి రజక సంఘం అధ్యక్షులు రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు. ముఖ్య అతిథులుగా మండల తహశీల్దారు ముప్పు కృష్ణ, రజక సంఘ గౌరవ అధ్యక్షులు నాగెల్లి మొగిలి, బీజేపీ జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గొనెల నరహరి, తాపీ మేస్త్రి మండల అధ్యక్షుడు క్యాతం మొగిలి, గ్రామ పరిపాలన అధికారి ఆరోగ్యం పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహశీల్దారు ముప్పు కృష్ణ మాట్లాడుతూ భూమి కోసం బుక్తి కోసం, బానిస సంకెళ్ళ విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ ఆమె తెగువ ప్రపంచానికి తెలుగు మహిళ శౌర్యాన్ని చాటింది అన్నారు. రజక సంఘ గౌరవ అధ్యక్షులు నాగెల్లి మొగిలి మాట్లాడుతూ దొరల అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన నిప్పుకణిక, వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, రజకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లంబాడీల జోలికొస్తే ఊరుకోం



**నూతనకల్, సెప్టెంబర్ 26 (నినాదం):** లంబాడీలను ఎస్టీ జాబితాలో నుండి తీయడానికి కుట్ర పన్నుతున్న సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు తమ రాజకీయ మనుగడ కోసం అన్నదమ్ములుగా కలిసి ఉంటున్న గిరిజన,ఆదివాసి సోదరుల మధ్య చిచ్చు పెట్టి చలిమంట కాసు కుంటున్నారని గిరిజన నాయకుడు చంటి చౌహాన్ టీక్య తండా అతని నివాసంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ బంజారాల ఎదుగుదల ఓర్వలేకనే ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఇరు నేతలు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మీ రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే లంబాడి గిరిజనుల ను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. లంబాడీల జోలికి రాకుండా 1/70 చట్టం, పేసా చట్టం,ఎస్టీ చట్టాలను బతికించుకుందామని పిలుపునిచ్చారు.

## పద్మనాయక వెలమ బంధువుల సంఘం ఏకగ్రీవ ఎన్నికలు



**నల్లబెల్లి సెప్టెంబర్ 26 (నినాదం):** రాంపూర్, మేడపెల్లి జంట గ్రామాల పద్మనాయక వెలమ బంధువుల సంఘం ఎన్నికలు గురువారం ఘనంగా జరిగాయి. విడియాల గోపాలరావు-సూదమ్మ స్మారక ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11:30 గంటలకు బంధువులంతా ఒకే వేదికపై సమావేశమయ్యారు. ఈ సమావేశానికి దుగ్యాల సంపత్‌రావు గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించి, సంఘ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించారు. గ్రామాల ఐక్యత పరస్పర సహకారం కష్టసుఖాల్లో ఒకరికి ఒకరు తోడుగా ఉండాలనే ఉద్దేశ్యంతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ఎన్నికైన కమిటీ సభ్యులు**

గౌరవ అధ్యక్షులు - సందినేని సంపత్‌రావు, అధ్యక్షులు - గుజ్జ సంపత్‌రావు, ఉపాధ్యక్షులు - సూరినేని గోపాలరావు, పాయినేని రాజేశ్వర్‌రావు కార్యదర్శి - చింతల ప్రశాంత్, కోశాధికారి - పోనుగోటి దేవేందర్‌రావు, కార్యవర్గ సభ్యులు, మల్యాల ప్రశాంత్, ఎర్రబెల్లి వెంకటేశ్వర్లు (చిన్న), జలగం సంపత్‌రావు, పొడుపుగంటి రాకేష్, సందినేని శ్రీనివాసరావు.

## మహాదేవపూర్ ఫోటోగ్రాఫర్‌కు ఉత్తమ ఛాయాచిత్రం అవార్డు



**మహాదేవపూర్ సెప్టెంబర్ 26, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ పంతకాని రాజుకు పర్యాటకశాఖ ఉత్తమ ఛాయచిత్రం అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్వహించిన ఛాయాచిత్ర పోటీలలో సంస్కృతి, సంప్రదాయం, వారసత్వ సంపద అనే అంశంపై తీసిన చిత్రాన్ని ఉత్తమ ఛాయాచిత్రంగా పర్యాటకశాఖ ఎంపిక చేసింది. నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్పారామం లో జరిగే వేడుకలలో ఆయన అవార్డును అందుకోనున్నాడు.

## ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ



**మహదేవపూర్ సెప్టెంబర్ 26, (నినాదం):** సర్పంచ్ ,జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ సన్నాళ్ల భాగంగా శుక్రవారం ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించుకోవడం మానవళికి ఎంతో అవసరం

**కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం) :** పర్యావరణాన్ని పరిరక్షకోవడం మానవాళికి ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సెప్టెంబర్ 26న ప్రపంచ పర్యావరణ, ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టర్ తన ఛాంబర్ లో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య గోడ పత్రికను విడుదల చేశారు. మానవాళికి శుభ్రమైన గాలి, నీరు, ఆహారం ఎంతో అవసరమని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిదీ కాలుష్యం అయిపోవడం వల్ల అనేక రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిస్థితులు (గాలి, నీరు, నేల, వ్యర్థాలు మొదలైనవి) మన ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయనే దానిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే కాలుష్యాన్ని తగ్గించి పారిశుధ్యాన్ని పాటించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. పాఠశాలల, కళాశాలల పరిసరాల్లో, కాలనీల్లో వాయు కాలుష్యం, ఆహార కాలుష్యంపై అవగాహన కలిగిఉండాలన్నారు. వారంలో ఒక రోజు డ్రై డే పాటించడం, చెట్ల పెంపకం, వాహనం లేని లేదా కారు రహిత ప్రయాణ దినోత్సవం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస్, పర్యావరణ, విద్యా కోఆర్డినేటర్ సుదర్శన్ రావు తదితరులు పోస్టర్ విడుదల చేసిన వారిలో ఉన్నారు



# విచారణ ఖైదీలను విడుదల చేసేందుకు కమిటీ

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం) :** విచారణ ఖైదీలుగా ఉండి కోర్టు ద్వారా బెయిలు మంజూరు అయినప్పటికీ ఆర్థిక స్తోమత లేని కారణంగా హామీ పత్రం డబ్బులు చెల్లించలేని వారికి మానవతా దృక్పథంతో జైలు నుండి విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి సాధికార కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లాకు సంబంధించిన విచారణ ఖైదీలుగా ఉండి బెయిలు ఇచ్చినప్పటికి ఆర్థిక స్తోమత లేని కారణంగా హామీ పత్రం ఇవ్వలేని (5) మంది ఖైదీలపై జిల్లా స్థాయి సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనగా మిగిలిన కమిటి సభ్యులు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజనీ, మహబూబ్ నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్ రవి కుమార్ వారి కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. వనపర్తి జిల్లా నుండి మొత్తం 32 మంది మహబూబ్ నగర్ జైలులో విచారణ ఖైదీలు ఉండగా 5 మందికి బెయిలు లభించి హామీ ఇవ్వలేని వారిపై కమిటీ చర్చించిందని, ఐదుగురిలో నలుగురు ఖైదీలపై తీవ్రమైన ఆరోపణలు, ఇతర కేసుల్లో పాలుపంచుకొని ఉన్నందున వారికి తప్ప కేవలం నాగమ్మ అనే మహిళా ఖైదీకి హామీ పత్రం ఫీజు మాఫీ చేసి జైలు నుండి విడుదల చేసేందుకు కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించిందని చెప్పారు. ఈ సాధికార కమిటి ప్రతి నెల విచారణ చేయనున్నట్లు ఆయన తెలిపారు.



# విద్యతోనే ఉజ్వల భవిష్యత్ : ప్రిన్సిపాల్ ధన్‌రాజ్

**చింతపల్లి, సెప్టెంబర్ 26 (నినాదం):** విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని స్థానిక అలుక జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ధన్ రాజ్ అన్నారు. ఇంటర్ మీడియట్ విద్యా కమీషనర్ కృష్ణాదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో మాత్రమే సుశిక్షితులైన అధ్యాపకులచే బోధన జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందిస్తుందని ఆయన చెప్పారు. పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో చదివి పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలను సాధించి, విద్యను బోధించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పిల్లి వెంకన్న, అధ్యాపకులు రామస్వామి, వాసురాం, ప్రభాకర్ రెడ్డి, దేవులపల్లి అంజయ్య, రాములు, లావణ్య, రేవతి, శివకుమార్, ఉమా శేఖర్ రెడ్డి, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం) :** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి,రజక సంఘనాయకులు,జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో
# పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్



**కాగజ్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 26(నినాదం) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లోఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడం గణపతి కాగజ్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగిరి కలికోట రమణయ్య యూసుఫ్ కరుణాకర్ మహిళలు తాజామాజీ ప్రజా ప్రతినిధులు రజక సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు
# పకడ్బందీగా నిర్వహించాలి



**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం) :** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో విధులు నిర్వహించ బోయే అధికారులకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అధికారి తమ విధులకు సంబంధించి పూర్తి వివరాలపై తప్పనిసరి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ నియమాల ప్రకారం ఆయా అధికారులకు కేటాయించిన విధులను నిర్వర్తించి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. శిక్షకులు అందించిన సమాచారాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎటువంటి సందేహాలు ఉన్నా, పైఅధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని వివరించారు. జడ్పీ సీఈవో గోవింద్, డీఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమం



**మంథని టౌన్ సెప్టెంబర్ 26 (నినాదం):** మంథని పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంథని ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మణిద్వీప వర్ణన పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 175 మంది మహిళలు తొమ్మిది రకాల వస్తువులు 33 చిట్టి గాజులు, 33 గవ్వలు, 33 గోముఖ చక్రాలు, 33 ముత్యాలు, 33 పగడాలు, 33 తామర గింజలు, 33 శంఖులు, 33 గురిజాలు, 33 నల్లపూసలు వంటి పూజా సామాగ్రితో మహిళలు సామూహికంగా మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమం నిర్వహించారు. మణిద్వీప వర్ణన పూజ కార్యక్రమం అంటే లలిత త్రిపుర సుందరి నివాసమైన మణిద్వీపాన్ని వర్ణిస్తూ దేవి భాగవతంలోని ఈ స్తోత్రాన్ని పారాయణం చేసి నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని కొలిచే ఒక విశిష్టమైన పూజా కార్యక్రమం ఈ పూజ చేయడం వలన వాస్తవ దోషాలు తొలగి సకల శుభాలు సంపదలు కలుగుతాయనే నమ్మకంతో భక్తుల ఈ పూజలు చేస్తారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్, మహిళ అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ఓల్లాల సత్యనా రాయణ,రేపాల ఉమాదేవి, పెద్దపెల్లి జిల్లా మహిళ కోశాధికారి రావికంటి రేణుక, మహిళా సంఘం సెక్రెటరీ రావికంటి స్వరూప, కోశాధికారి ఎల్లంకి రాధిక, రావికంటి మనోహర్, ఓల్లాల నాగరాజు,రాచర్ల నాగభూషణ్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు , మహిళా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాటు సార తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**కాగజ్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 26(నినాదం) :** చింతలమానేపల్లి మండలంలోని లంబాడి హెట్టి గ్రామము నుండి నాటుసారా రవాణా చేస్తు న్నా వ్యక్తిని 10 లీటర్ల నాటుసా రాయి ని, ఒక ద్విచక్ర వాహనముని, మొబైల్ ఫోన్ ని స్వాదినపరుచుకొని కేసు నమో దు చేశామని ఎక్సైజ్ సీఐ రవికుమార్ తెలిపారు లంబాడి హెట్టి గ్రామానికి చెంధీన జర్పుల అమర్ సింగ్ పై కేసు నమోదు చేసి (5) ఐదుగురు పాత నేర స్తులను చింతల మానేపల్లి తహశీల్దా ర్ ముందు బైండోవర్ చేసమని కాగజ నగర్ ఎక్సైజ్ సీఐ .రవి తెలిపారు. నాటు సారా తయారుచేసిన రవాణా చేసిన వారిపై చట్టరిస్తే చర్యలు తీసు కుంటామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు పి.లోభానంద్, ఐ.సురేష్ సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు

## రెడ్డి యూత్ ఆధ్వర్యంలో
# దుర్గాదేవికి కుంకుమార్చన



**ధర్మారం సెప్టెంబర్ 26 (నినాదం) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో దుర్గాదేవికి ఈరోజు కుంకుమార్చనలు మహిళా మణులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నర్సింగాపూర్ గ్రామంలో దుర్గాదేవి మండపాల వద్ద 5వ రోజు మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారి భక్తులకు దర్శనమిస్తున్న సందర్భంలో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజ అర్చన ఘనంగా మహిళా మణులు నిర్వహించారు. అమ్మవారి దయ అందరిపైనా ఉండాలని మహిళలు ఈ సందర్భంగా దుర్గాదేవిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో భవాని మాల దీక్షపరులు ఉత్సవ కమిటీ సభ్యులు యువకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు


# స్వప్న ఆస్పత్రిలో రోగి మెడకు అరుదైన ఆపరేషన్



**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం) :** నిర్మల్ పట్టణంలోని డాక్టర్స్ లైన్లో గల స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు నాలం స్వప్న శశికాంత్, సచిన్ బీదర్ లు రోగికి మెదడులో అరుదైన ఆపరేషన్ నిర్వహించి ప్రాణాలను కాపాడారు. వివరాలు ఇలా ఉన్నాయి. గంజాల్ కి చెందిన ముత్యం అనే వ్యక్తి ఈ నెల 1వ తేదిన తీవ్రమైన తలనొప్పి, వాంతులు, మెదడు నరాలు లాగడం, తలతిప్పడం వంటి లక్షణాలతో నిర్మల్లోని ఒక న్యూరో హాస్పిటల్లో అడ్మిట్ అయి నాలుగు రోజుల తర్వాత అపస్మారక స్థితికి వెళ్లిపోవడం జరిగిందని వైద్యులు తెలిపారు. బ్రెయిన్ కు ఎమ్ ఆర్ఐ స్కాన్ తీయగా తీవ్ర రక్తస్రావము, మెదడువాపు ఉండడంతో అత్యవసర న్యూరో సర్జన్ కన్సల్టేషన్ కొరకు స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో న్యూరో సర్జన్ డాక్టర్ సచిన్ బీదర్ ని సంప్రదించడం జరిగిందన్నారు. వైద్యులు పరీక్షించి ఎమర్జెన్సీ క్రానియోటోమీ ఆపరేషన్ చేయాలని పేషంట్ భార్య పిల్లలకు చెప్పడం, వారు ఒప్పుకోవడంతో మధ్య రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు శాస్త్ర చికిత్స నిర్వహించామన్నారు. ఆపరేషన్ అనంతరం అత్యంత క్రిటికల్ కండిషన్లో వెంటిలేటర్ సహాయంతో నాలుగు రోజులు చికిత్స అందించి, ఐదవరోజు వెంటిలేటర్ ను తొలగించి నార్మల్ కండిషన్ కి తీసుకురావడం జరిగిందని వైద్యులు పేర్కొన్నారు. ఇలాంటి క్రిటికల్ మెదడు ఆపరేషన్లు కేవలం హైదరాబాద్ లాంటి మహా నగరాల్లోనే చేస్తారు. కానీ ప్రస్తుతం నిర్మల్ లోని స్వప్న హాస్పిటల్ యజమాన్యం, డాక్టర్లు ఎల్లప్పుడూ సేవే మార్గంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యంత క్లిష్టమైన మెదడు, కిడ్నీ, వెన్నుపూస , చిన్న పిల్లల ఆపరేషన్లు సైతం నిర్వహిస్తూ, నిర్మల్ ప్రజల ఆధరాభిమానాలు పొందుతున్నామన్నారు. ఈ చికిత్సలో డాక్టర్. శశికాంత్ జనరల్ సర్జన్, డాక్టర్. సచిన్ బీరధర్ న్యూరో సర్జన్, డాక్టర్ రాహుల్ ఫిజీషియన్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**చెన్నూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు**



**చెన్నూర్ సెప్టెంబర్ 26 (నినాదం) :** చెన్నూరు మున్సిపల్ పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి, మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అప్పటి నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యువతురాలు చాకలి ఐలమ్మ మ్మని చాకలి ఐలమ్మ గురించి నేటి తరం పిల్లలకు తెలియజేయాలని సూచించారు. అలానే పీవీ నరసింహారావు ప్రధానమంత్రి ఉన్నప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రిగా భారతదేశ ప్రధానమంత్రిగా సేవలందించి భారతదేశపు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతో కృషి చేసిన ఆర్థికవేత్త అని కాంగ్రెస్ నాయకులు కొని ఆడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్ల సుధాకర్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంక గౌడ్, కురుమ సత్యనారాయణ గౌడ్, జక్కుల సత్యనారాయణ, పాతల నాగరాజు, ఎండి అన్వర్, ఖలీల్ చెన్నూరి రాజేష్, చింతల శ్రీను,పెండ్యాల శ్రీకాంత్ , ఎండి జైన్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు

**స్కంద మాత మహాలక్ష్మి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు**



**మంథని సెప్టెంబర్ 26 (నినాదం) :** దుర్గామాత శరన్న వ రాత్రోత్సవాల్లో భాగం గా శు క్రవారం స్కంద మాత మహా లక్ష్మి అవతార రూపంలో అమ్మ వారు భక్తులకు దర్శన మిచ్చా రు.భక్తులు ఉత్సవ మండ పాలలో మాలధారణ చేసిన స్వాములు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. అర్చకులు వేదమం త్రాలతో భక్తులకు తీర్థ ప్రసాదా లు ఆశీస్సులు అందజేశారు.

## శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో దుర్గా మాత
## దర్శించుకున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 26( నినాదం):** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహా లక్ష్మి దేవి అలంకరణలో దుర్గ మాతను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దర్శించు కుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలోని దు ర్గామాత వద్ద ఐదవ రోజు అమ్మవారు శ్రీ మహా లక్ష్మి దేవి అలంకరణలో ఉన్న మాత వద్ద కుంకు మ పూజ పూజారి చంద్రశేఖర్ శర్మ మం త్రోత్సవా లమధ్య నిర్వహించగా, మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని, దుర్గామాత దీవెనలను పొందారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పాల డైరీ చైర్మన్ రాజేశ్వ రరావు దంపతులు, మాజీ పెద్దపల్లి రైతు బంధు జిల్లా అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి దంపతులు, జాగృతి మండల అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి సంపత్, విజయరావు, శ్రీనివాస రావు,మహిళ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.



# సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

**ఇంటింటికి తాగు నీరు అందించడమే లక్ష్యం**
**పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి**
**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు**



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 26 (నినాదం) :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, సద్దుల బతుకమ్మ, దసరా పండగలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపీడిఓలు, ఎంపీవోలతో కలిసి ఎమ్మెల్యే విజయరమణా రావు సమీక్షా సమావేశం నిర్వహించారు.బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, నిమజ్జనం చేసే ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం, లైటింగ్, ఇతర సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. దసరా ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పండుగల సందర్భంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**ఇంటింటికి తాగు నీరు అందించడమే లక్ష్యం...**

పట్టణాల్లో ఇంటింటికి నల్లాల ద్వారా సురక్షిత తాగునీటిని అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే విజయరమణా రావు స్పష్టం చేశారు. పెద్దపల్లి పట్టణం చందపల్లిలో అమృత్ 2.0 పథకం ద్వారా రూ.1 కోటి 3 లక్షల రూపాయల నిధులతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. పట్టణాలు,గ్రామాల్లో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.

**పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి.**

పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇందులో భాగంగా పెద్దపల్లి కోర్టు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రూ.1 కోటి 80 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలో మౌళిక వసతుల కల్పనలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.పట్టణంలో రహదారుల విస్తరణ,సీసీ రోడ్లు,మురికి కాలువల నిర్మాణాలు,డివైడర్స్ నిర్మాణ పనులు పూర్తయితే పెద్దపల్లి పట్టణం నగరాన్ని తలపించేలా సుందరంగా మారుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఎంపిడిఓలు, ఎంపిఓలు,అధికారులు,కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.అలాగే పెద్దపల్లి పట్టణం కంచర బావి వద్ద తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.

# మహిళ ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**
**ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 26(నినాదం):** మహిళ చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక చాక లి ఐలమ్మ అని పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ స్పష్టం చేశారు. శు క్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోనిచాకలిఐలమ్మ విగ్రహం వద్ద 130వజయంతి వేడుకలు రజక సం ఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసం దర్బంగా వారు మాట్లాడుతూ ,పెత్తందార్ల దురాగ తాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలంద రూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీని వాస్, గర్రెపల్లి పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, కాంగ్రెస్ శ్రే ణులు గాజుల రాజమల్లు,బిరుదు కృష్ణ, కోట శ్రీ నివాస్ రజక సంఘం నాయకులుమండలాధ్యక్షు డు నిట్టూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నిట్టూరి రాజేశం, ఉపాధ్యక్షులు నిట్టూరి అంజయ్య, సం తోష్,మైసయ్య,దీపక్, కృష్ణ, అశోక్,చింతల శివ, నిట్టూరి శంకర్, నిట్టూరి ఓదెలు,అర్జున్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీని కలిసిన నూతన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



**కాగజ్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 26 నినాదం :** ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గ బాధ్యతలు చేపట్టిన వెంకటి కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాఎమ్మెల్సీ దండే విఠల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.సమన్వయంగా పని చేసి ప్రతి మండలంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి భూసారాన్ని బట్టి ఎటువంటి పంట విధానాన్ని చేపడితే రైతులకు అధిక లాభాలు వస్తాయని వివరించాలని అన్నారు రైతులకు ఎలాంటి నష్టం లేకుండా యూరియా సరఫరా సకాలంలో అందింల చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ పలువురు అధికారులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన డీసీసీ అధ్యక్షులు

**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26( నినాదం) :** పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో అనారోగ్యంతో ఉండి ఆసుపత్రిలో చికిత్స పొందిన 107 మంది లబ్ధిదారులకు రూ. 40,76,000 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సంప్రదిస్తే తప్పక సీఎం సహాయనిధి చెక్కులను మంజూరు చేస్తామన్నారు. వైద్యారోగ్యరంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సోమా భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, నిర్మల్ మాజీ మునిసిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్,ఆత్మ కమిటీ చైర్మన్ కొండ్రు రాంరెడ్డి,వివిధ మండలాల అధ్యక్షులు కుంట వేణుగోపాల్, మధుకర్ రెడ్డి, వొద్నులా రాజేశ్వర్, బొల్లోజీ నర్సయ్య, బుజంగా శ్రీనివాస్ రెడ్డి, తక్కల విద్యాసాగర్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు అయ్యన్నగారి పోశెట్టి, నేరెళ్ల వేణుగోపాల్, నాలూరి పోశెట్టి, సలీం,శ్రీకాంత్,ఆలయ చైర్మన్లు కొడకల శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు సంతోష్, నరేందర్, చిరంజీవి,నాయకులు మొయిన్, కాలగిరి గంగారెడ్డి, నల్లాల లింగారెడ్డి,కొండ్రు నరేష్ రెడ్డి, మధుకర్ దాసరి రమేష్ తదితరులు ఉన్నారు.



# మద్దతు ధరపై పత్తి కొనుగోలు సిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**
**పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష**

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం) :** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 ఖరీఫ్ సీజన్లో పెద్దపల్లి జిల్లాలో 48 వేల 215 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని, 5 లక్షల 78 వేల 580 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందని, అక్టోబర్ 15 తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్ డిసెంబర్ నెలలో అధికంగా పంట వస్తుందని అన్నారు.మార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేసేందుకు 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.8110/- ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ, మధ్యవర్తులకు కానీ,ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే పెద్దపెల్లి మార్కెట్ యార్డ్,రెండు జిన్నింగ్ మిల్లులు,సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు, కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు మొత్తం 5 పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొవాలని,నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లీంక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్మింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని కలెక్టర్ సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి , మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు,జిన్నింగ్ మిల్లు ఓనర్లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# పేదరికం నుండి విముక్తి.. సామాజిక గౌరవమే
# ఐలమ్మ ఆశయం

**మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్**





**జవహర్ నగర్ సెప్టెంబర్ 26 (నినాదం):** పేదరికం నుండి విముక్తి సామాజిక గౌరవమే చాకలి ఐలమ్మ ఆశయమని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో ఎంపీ ఈటల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆనాటి దుర్మార్గాలను పెత్తందారులను దోపిడీదారులను ఎదిరించిన వీర వనిత అని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్రం వస్తే పేదల బతుకులు బాగుపడతాయని ఆశించిన మహనీయురాలిగా గొప్ప చరిత్ర త్యాగశీలి అన్నారు. ఐలమ్మ జాతి ప్రజల ఆవేదన రజక జాతి ప్రజలు తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకురాగా జనగాం నల్గొండ సూర్యాపేట వంటి ప్రాంతాల నుండి పొట్ట చేత పట్టుకొని జవహర్ నగర్ కు వలస వచ్చి 15 ఏళ్లుగా నివసిస్తున్నప్పటికీ తమకు కనీస సౌకర్యాలు అయిన రోడ్లు మంచినీరు విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా, చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ఈ వర్గాలకు నిజమైన పేదరికం నుండి విముక్తి లభించాలని వారికి సామాజిక గౌరవం లభించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు కమలాచారి, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, పుణ్యారాజు, సంతోష్ కుమార్, కేకే చారి, జర్నలిస్టు ఆర్ సి శ్రీకాంత్, మహేందర్, రజక సమితి గౌరవ అధ్యక్షులు అశోక్, అధ్యక్షులు రాములు, సకినాల రవి, రత్నాలు, కనకయ్య, కుమారస్వామి రాజిరెడ్డి, గుమ్మడి రాజు, సింగారపు కొమరయ్య, రాజు, శంకరయ్య, బుచ్చి రాములు, సుమన్, మధు, ప్రభాకర్, నరేష్, సతీష్, ప్రవీణ్, వెంకన్న, సైదులు ,రాములు, కుమార్, ఉపేంద్ర చారి, బ్రహ్మచారి, వీరయ్య, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు
# సవ్యంగా, శాస్త్రీయంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం):** నల్గొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో కోరారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికలపై స్టేజి 1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రెటర్నింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఎన్నికలలో సొంత నిర్ణయాలను తీసుకోవద్దని, రాజ్యాంగబద్ధంగా నిర్వహించే ఎన్నికలలో తప్పులు జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుండి ప్రతి ఉద్యోగి ఎన్నికల సంఘం నియంత్రణలో పనిచేయాల్సి ఉంటుందని, అందువల్ల తప్పులు జరగకుండా ఎన్నికల సంఘం జారీచేసిన హ్యాండ్ బుక్ ను, ఇతర నియమ, నిబంధనలను పూర్తిగా చదవడమే కాకుండా, ముఖ్యమైన అంశాలను మార్కు చేసుకోవాలన్నారు. ఏ పోలింగ్ కేంద్రంలో రీపోల్ అన్నది లేకుండా చూడాలని ,అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. విధుల నిర్వహణలో అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో సరైన వెలుతురు, ఇతర మౌలిక వసతులు ఉండాలన్నారు .ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటులో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున ఎన్నికల విధులకు నియమించే ఉద్యోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టి ఏ, డి ఏ లు సైతం చెల్లించడం జరుగుతుందని, అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి గ్రామపంచాయతీ ఎన్నికలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని పునరుద్ఘాటించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ,మాస్టర్ ట్రైనర్ బాలు, తదితరులు ఉన్నారు.



# అమ్మాయి చదువుకుంటే
# ఆ కుటుంబం బాగుపడుతుంది

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కేసులు నమోదు**

**జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (నినాదం):** ఇంట్లో ఒక అమ్మాయి చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని, కాబట్టి బాల్యవివాహాలను అరికట్టి మహిళల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా గ్రామీణ గ్రామీణ అభివృద్ధి శాఖ సెర్ప్ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలను అరికట్టడం, మహిళలను సమాజంలో బలోపేతం చేయడం లక్ష్యంగా "మనకోసం మన పిల్లల కోసం" అనే నినాదంతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాలను అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందడమే లక్ష్యంగా యూనిసెఫ్ సహకారంతో సెర్ప్ ఆధ్వర్యంలో ప్రభుత్వం స్నేహ ( సేఫ్టీ, న్యూట్రిషన్ఎం,పవర్మెంట్, హెల్త్, అడోలెసెన్స్ ) అనే మంచి కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా సెర్ప్ సభ్యులు స్వయం సహాయక బృందాల ద్వారా సమాజంలో మహిళల అభ్యున్నతి తీసుకురావాలన్నారు. బాల్యవివాహాలు ఏమైనా దృష్టికి వచ్చినప్పుడు 1098 చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. బాల్య వివాహం చేసిన కుటుంబ సభ్యులే కాకుండా ప్రోత్సహించినవారు కూడా శిక్షార్హులని చెప్పారు. జిల్లాలో ఇటీవల ఒక బాల్యవివాహాన్ని అధికారులు అడ్డుకున్నారని, సదరు కుటుంబ సభ్యుల పైన కేసులు చేయడం జరిగిందని జరుగుతుందని చెప్పారు. సమాజంలో అమ్మాయిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా కట్నం అనేది కూడా నేరమని దీనిని కూడా అరికట్టాలని చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాల బారిన పడి మోసపోకుండా జాగ్రత్త పడాలన్నారు. బాల్య వివాహాలపై సెర్ప్ సభ్యులు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సమాజంలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ సమాజంలో బాల్యవివాహాలను అరికట్టే బాధ్యత కేవలం ఒక శాఖది మాత్రమే కాదని, ఆ బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. 18 ఏళ్లు నిండకుండా అమ్మాయిలకి పెళ్లిళ్లు చేస్తే వారు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. బాల్యవివాహాలను ప్రోత్సహించిన వారందరిపై చర్యలు తప్పవని తెలియజేశారు. గతంలో రాజారాం మోహన్ రాయ్ వంటి వారితోపాటు సమాజం అందరూ కృషి చేస్తేనే సతీసహగమనం రూపుమాపగలిగారని తెలిపారు. సమాజ గతిని తిప్పగలిగిన శక్తి సెర్ప్ వారిదని, కాబట్టి సెర్ప్ సభ్యులు స్వయం సహాయక బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. స్నేహ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐలు అన్ని మండలాల్లో సమన్వయంతో పనిచేసి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తద్వారా జిల్లాలో బాల్య వివాహాలు, పోక్సో కేసులు పూర్తిగా నివారించాలని తెలిపారు. అదేవిధంగా సమాజంలో అందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏపీకే ఫైల్స్ వంటి వాటిని ఓపెన్ చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ సందర్భంగా పోక్సో కేసు పై అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిట్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, డిఆర్డిఓ ఉమాదేవి, డి డబ్ల్యు ఓ సుధారాణి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, సెర్ప్ సిబ్బంది, పోలీసు శాఖ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA



# ఓజి తొలిరోజు కలెక్షన్ 154 కోట్లు



సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' విడుదలైంది. ఫ్యాన్స్ ఆశించినట్టే హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంత వసూలు చేసిందన్న ప్రశ్నకు చిత్ర బృందం తాజాగా సమాధానమిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు రూ.154 కోట్లకుపైగా వసూలు చేసిందని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్-టైన్మెంట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు పవర్ఫుల్ పోస్టర్ పంచుకుంటూ 'ఇది పవన్ కల్యాణ్ సినిమా. చరిత్రను ఓజీ చెరిపేసింది' అని క్యాప్షన్ పెట్టింది.

## ఓజీ విజయం.. సుజిత్ త్యాగాలకు నిదర్శనం

ఓజీ సినిమా విజయం ఆ దర్శకుడు చేసిన త్యాగాలకు నిదర్శనమని నటి శ్రియా రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్స్టర్ మూవీలో గీతగా శ్రియారెడ్డి పవర్ఫుల్ పాత్రలో కనిపించారు. తాజాగా ఆమె సుజీత్పై ప్రశంసలు కురిపిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. సుజీత్ రాసిన పాత్ర తెరపై మరోసారి అద్భుతం సృష్టించింది. 'ఓజీ'లాంటి సినిమాను అంగీకరించడానికి అంత పెద్ద ప్రాజెక్ట్లో గుర్తింపు తెచ్చుకోవడానికి ఆత్మవిశ్వాసం ఉన్న దర్శకుడు అవసరం. సుజీత్ అలాంటి దర్శకుడే. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు. ఉన్నతంగా ఆలోచించినప్పుడు ఇలాంటి అద్భుతాలు జరుగుతాయి. నేను చూసిన గొప్ప వ్యక్తుల్లో మీరూ ఒకరు. ఈ విజయానికి పూర్తి అర్హులు. మీ కృషి, విశ్వాసం, మీరు చేసిన త్యాగాలు అన్నీ ఈ విజయానికి నిదర్శనం అంటూ పోస్ట్లో రాసుకొచ్చారు. గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన 'ఓజీ'ని ఇప్పటికే సినీ ప్రముఖులు వీక్షించి రివ్యూలు ఇచ్చారు. తాజాగా ఈ చిత్రాన్ని చూడడం కోసమే హైదరాబాద్ వచ్చినట్లు- కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ తెలిపారు. 'ఈ మాస్ చిత్రాన్ని తెలుగు ఆడియన్స్తో కలిసి చూస్తేనే కదా అసలైన ఆనందం' అని తాను సినిమా చూస్తోన్న వీడియోను పంచుకున్నారు.

# వెంకీ సినిమా కోసం త్రివిక్రమ్ కొత్త టీమ్



'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్తో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకున్న చిత్రయూనిట్ అక్టోబర్లో రెగ్యూలర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్తో ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్కు సంబంధించి తాజాగా ఒక విషయం వైరల్గా మారింది. ఈ సినిమా కోసం త్రివిక్రమ్ తన టీమ్ మొత్తాన్ని మార్చినట్లు- తెలుస్తుంది. కొత్తవారిని ఈ సినిమా కోసం తీసుకున్నట్లు- ఫిల్మ్ నగర్లో టాక్ నడుస్తుంది. అయితే ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

## నవీన్ పోలిశెట్టి..
# అనగనగా ఒకరాజు స్పెషల్ ప్రోమో

నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు మారి తెరకెక్కిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ కామెడీ ఎంటర్టైనర్ మూవీ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానుంది. తాజాగా ఓ స్పెషల్ ప్రోమోను టీమ్ షేర్ చేసింది. నటీ-నటు-లిద్దరూ జ్యువెలరీ యాడ్లో నటిస్తున్నట్లుగా రిలీజ్ డేట్ను ప్రకటించారు. దీన్ని 'సంక్రాంతి ప్రోమో' పేరుతో టీ-మ్ షేర్ చేసింది. తనదైన కామెడీ -టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, ఈ సంక్రాంతికి ప్రేక్షకులను నవ్వుల కనుక అందివ్వబోతున్నట్టు అర్థం అవుతోంది. బంగారు ఆభరణాల ప్రకటనపై స్పూఫ్ తో ప్రారంభమైన ఈ టీ-జర్, ఎంతో వైవిధ్యంగా ఉంది. ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమా గురించి కాకుండా ఆభరణాల గురించి మాట్లాడుతుండటంతో ఆమె ఆభరణాలను నవీన్ పొలిశెట్టి ధరించి కనిపించడం భలే సరదాగా ఉంది. టీజర్ లో నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి పోటాపోటీగా నవ్వులు పంచారు. వినోదాల వేడుకకు వేదికగా ఈ టీజర్ నిలిచింది. ఇప్పటికే విడుదైన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. తాజా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నవీన్ యొక్క అద్భుతమైన కామెడీ -టైమింగ్ ప్రతి ఫ్రేమ్లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు సంక్రాంతి పండుగకు ప్రేక్షకులు కోరుకునే అసలైన వినోదాల విందుకి వాగ్దానంలా ఈ టీ-జర్ నిలిచింది. కేవలం ఒక నిమిషం కంటే ఎక్కువ నిడివితో రూపొందిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అంతేకాకుండా హాస్యం, తాజాదనం మరియు కమర్షియల్ పంచ్లను మిళితం చేసే చిత్రాలను ఎంచుకోవడంలో నవీన్ పొలిశెట్టి నైపుణ్యాన్ని పునరుద్ఘాటించింది.





# ఓటీటీలోకి వస్తున్న మదరాసి

అమరన్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత 'మదరాసి' అంటూ వచ్చి సూపర్ హిట్ను అందుకున్నాడు తమిళ నటుడు శివ కార్తికేయన్. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా రూ.80 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ- అనౌన్స్మెంట్ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం అక్టోబర్ 1నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787